సోమవారం 16 ఫిబ్రవరి 2026

https://www.telugudesam.org

# చైతన్యరథం

సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు






2

# ఏపీ బాగుండాలి

- ఆధ్యాత్మిక కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం
- టెంపుల్ టూరిజంలో ఏపీకి తిరుగులేదు
- దేవాలయాల పరిరక్షణ, నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- ప్రతి గుడిలో నిత్య దీపారాధన, నైవేద్యం మా సంకల్పం
- రాజధాని అమరావతి ప్రతిష్ట ప్రపంచ స్థాయికి చేరాలి
- ఆలయాల పవిత్రత, భక్తుల విశ్వాసం పెంచేలా చర్యలు
- శివోహం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

*దేవాలయాల పరిరక్షణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. రాష్ట్రంలో టెంపుల్ టూరిజానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక భావనతో ఉండాలి. రాష్ట్రాన్ని చల్లగా చూడమని దేవదేవుని కోరుకున్నాను.*

*-నంబూరు దశావతార ఆలయ ప్రాంగణంలో చంద్రబాబు*

# క్షేత్రస్థాయికి బడ్జెట్

- ప్రతి గడపకూ ప్రభుత్వ ప్రాధాన్యతలు చేరాలి..
- ప్రభుత్వ ప్రగతి ఉద్దేశాలను ప్రజలకు వివరించండి
- ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడి దిశానిర్దేశం

5



*అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆదివారం నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో భవిష్యత్ కార్యాచరణను వివరించారు.*




# కోట్లమందికి సేవచేయాలి

- ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అనన్యం, అసామాన్యం
- 30వ వసంతంలోకి అడుగుపెట్టడం సంతోషం
- మేనేజింగ్ ట్రస్టీ, బ్రిందానికి చంద్రబాబు, లోకేష్ శుభాకాంక్షలు

4

4

## నేనే వచ్చి నిన్ను కలుస్తా

కర్నూలు చిరు వ్యాపారికి ధైర్యం చెప్పిన మంత్రి లోకేష్



## • టి20 ప్రపంచ కప్‌లో పాక్‌కు కాళరాత్రి






18

*టీ20 ప్రపంచ కప్‌లో పాకిస్థాన్‌ను భారత్ 61 పరుగుల తేడాతో చిత్తుచేసింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్ ఇండియా 20 ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 175 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో పాక్ 18 ఓవర్లలో 114 పరుగులకే ఆలౌటైంది. ప్రపంచ కప్‌లో పాకిస్తాన్‌పై అద్భుత విజయం సాధించిన టీమిండియాకు సీఎం చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఇషాన్ కిషన్ అద్భుతమైన బ్యాటింగ్‌తో జట్టు జోరు కొనసాగించిందని, అదే ఊపుతో టోర్నమెంట్‌లో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు. భారత్-పాక్ మ్యాచ్ తిలకించేందుకు కొలంబో వెళ్లిన ఐటీ మంత్రి నారా లోకేష్.. భారత విజయంపై ఆనందాన్ని వ్యక్తం చేశారు.*



# గేట్స్ తెరుచుకుంటున్నాయ్!

*కృత్రిమ మేధలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలి. సాంకేతికత అభివృద్ధి, పరిశోధనల్లో ఏపీని పరుగులు పెట్టించాలి. గత ఏడాది దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ఇరువురి భేటీ సమయంలో -బిల్‌గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరింది ఇదే! రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న కృత్రిమ మేధ (ఏఐ) విశ్వవిద్యాలయం కోసం నియమించిన సలహామండలిలో భాగస్వాములు కావాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడిని కోరింది అప్పుడే. మీలాంటి దిగ్గజాలు అడుగుపెట్టాల్సిన సమయం ఇదేననీ.. టెక్ సావీలు ఊహించలేని అనుకూల వాతావరణం రాష్ట్రంలో నెలకొల్పామని వివరించారు. ఒక్కసారి రాష్ట్రానికి వచ్చి.. పరిస్థితులను ఆకళింపు చేసుకోవాలని ఆహ్వానించారు. ఆనాటి చంద్రబాబు ఆహ్వానమే -బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ (బీఎంజీఎఫ్) స్థాపకుడు బిల్‌గేట్స్ ఇప్పుడు రాష్ట్రానికి వస్తున్నారు.*

## నేడు ఏపీకి బిల్ గేట్స్

- సంజీవని సహా సాంకేతిక సాగు ప్రాజెక్టుల పరిశీలన
- రియల్ టైమ్ గవర్నెన్స్, వివిధ అంశాలపై సీఎం ప్రజెంటేషన్

3

చైతన్యరథం



# మహాశివుడి అనుగ్రహంతో

# రాష్ట్రం బాగుండాలి

- ఆధ్యాత్మిక కేంద్రంగా ఏపీని తీర్చిదిద్దుతాం
- టెంపుల్ టూరిజంలో ఏపీకి తిరుగులేదు
- దేవాలయాల పరిరక్షణ, నిర్వహణపై ప్రత్యేక దృష్టి
- ప్రతి గుడిలో నిత్య దీపారాధన, నైవేద్యం మా సంకల్పం
- ఆలయాల పవిత్రత, భక్తుల విశ్వాసం పెంచేలా చర్యలు
- రాజధాని అమరావతి ప్రతిష్ట ప్రపంచస్థాయికి చేరాలి
- శివోహం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

అమరావతి (చైతన్యరథం): దేవాలయాల పరిరక్షణపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని, రాష్ట్రంలో టెంపుల్ టూరిజానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబా బు తెలిపారు. ప్రతిఒక్కరూ ఆధ్మాత్మిక భావన కలిగి ఉండాలని సూచించారు. గుంటూరు జిల్లా నంబూరు దశావతార ఆలయ ప్రాంగణంలో మహాటీవీ ఆధ్వర్యంలో నిర్వహించిన శివోహం కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. వేదికపై చేపట్టిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శివోహం కార్యక్రమాన్ని నిర్వహించిన మహాన్యూస్ సీఎండీ మారెళ్ల వంశీకృష్ణ, సిబ్బంది, నిర్వాహకులను మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. దేవతల రాజధాని, ప్రజా రాజధాని అమరావతిలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభపరిణామం. పరమశివుడు చీకట్లు తొలగించి వెలుగులు ప్రసాదిస్తాడు. శివారాధనే ముక్తికి దగ్గర దారి. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాం. నేడు అమరావతి నిర్మిస్తున్నాం. అమరావతి భావితరాలకు ఆదర్శ నగరంగా నిలుస్తుంది. ప్రపంచవ్యాప్తంగా తెలుగువారి కీర్తి ప్రతిష్టలు పెంచుతుంది. రాష్ట్రం బాగుండాలని, సకాలంలో పోలవరం పూర్తికావాలి.. నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు సాగునీరు అందాలి.. సంపద సృష్టించాలి.. ఆ సంపదను సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాల ద్వారా తిరిగి పేదలకు అందేలా దీవించాలని ఆ పరమ శివుడిని ప్రార్థిస్తున్నాను. స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంతో ముందుకెళ్తున్నాం. పేదరిక నిర్మూలన, అందరికీ సమాన అవకాశాలు, ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు నిర్దిష్ట ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నాం. ఏపీ అంటే క్వాంటమ్ వ్యాలీ, డేటా సెంటర్, ఐటీ హబ్, గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ ఎనర్జీ. సంపద సృష్టించా లంటే టెక్నాలజీ అవసరం. ఆనాడు హైదరాబాద్‌లో ఐటీని ప్రమోట్ చేయడానికి మైక్రోసాఫ్ట్ అధినేత బిల్‌గేట్స్‌ను తీసుకొచ్చాను. నేడు ఏఐ, క్వాంటమ్ వచ్చాయి. సోమవారం బిల్‌గేట్స్ మన అమరావ తి వచ్చి మరింత చేయూత అందిస్తారని తెలిపారు.

### టెంపుల్ టూరిజంలో ఆలయాల అభివృద్ధి

ఏపీని టెక్నాలజీలోనే కాకుండా ఆధ్యాత్మిక కేంద్రంగానూ అభివృద్ధి చేస్తున్నాం. ఆలయాలు, పుణ్యక్షేత్రాలకు మన రాష్ట్రం ప్రసిద్ధిగాంచింది. జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఒకేచోట కొలువైన శ్రీశైల పుణ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండటం అదృష్టం. పంచారామాలు, శ్రీకాళహస్తి, లేపాక్షి, ద్రాక్షారామం, మహానంది, శ్రీముఖ లింగం, కోటప్పకొండ వంటి ఆలయాలు మన రాష్ట్రంలో ఉన్నా యి. దేవాలయాల సంరక్షణ, నిర్వహణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రతి ఆలయంలోనూ నిత్య దీపారాధ న, నైవేద్యం పెట్టాలనేది మా విధానం.

దేవాలయాల పవిత్రత, భక్తుల విశ్వాసం పెరిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నాం. అలాగే భక్తుల మనోభావాలు, సెంటిమెంట్లను గౌరవిస్తాం. ఇటీవల కాలం లో ఆలయాలు, జాతరలకు భక్తుల రద్దీ పెరిగింది. స్త్రీ శక్తి ద్వారా ఉచిత ప్రయాణం అందుబాటులోకి రావడంతో దేవాలయాలకు వెళ్లే మహిళల సంఖ్య పెరిగిందని అన్నారు. ఆనాడు ఎన్టీఆర్ తిరుమలలో అన్నదాన కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. నేను ప్రాణదానం, శ్రీవారి సేవ కార్యక్రమాలు ప్రారంభించాను. దేశం లోని ప్రతి రాష్ట్ర రాజధాని సహా గ్రామీణ ప్రాంతాల్లో 5 వేల దేవాల యాలు నిర్మించాలని తలపెట్టాం. ముఖ్యమంత్రిగా గోదావరి, కృష్ణా పుష్కరాలను మూడోసారి నిర్వహించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.

### ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం

ప్రజల్లో ఆధ్మాత్మిక చైతన్యం తీసుకురావడంతో పాటు, తెలుగు నేలపై భక్తి ఉద్యమం నడుపుతున్న మహాటీవీ సీఎండీ వంశీకృష్ణను అభినందిస్తున్నాను. గతేడాది ఇదే ప్రాంతంలో శివోహం ఆ తర్వాత కాకినాడలో సీతారాముల కల్యాణం, హైదరాబాద్ గచ్చిబౌలిలో శ్రీనివాస కల్యాణం నిర్వహించారని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. సాక్షాత్తూ అమర లింగేశ్వరస్వామి కొలువై ఉన్న ఈ నేలలో ఈ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్ర మంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, పద్మశ్రీ డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ, మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుబుధేంద్ర తీర్థ స్వామీజీ సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు.













# గేట్స్ తెరుచుకుంటున్నాయ్!

కాలం కలిసొస్తోంది. చరిత్ర పునరావృతమవుతోంది. విధ్వంసంనుంచి వికాసంవైపు ప్రయాణిస్తున్న తెలుగు రాష్ట్రం –నేడు ఓ అద్భుత ఆవిష్కరణకు వేదికవుతోంది. అది –చంద్రబాబు బిల్‌గేట్స్ భేటీ. ఇద్దరూ.. వాళ్లవాళ్ల రంగాల్లో లబ్ధప్రతిష్టులే. ఇద్దరూ –వయసు జయించిన కాలాతీతులే. ఇద్దరూ –వర్తమాన యువతకు ఆధునిక భవిష్యత్‌ను అందించాలని తపన పడేవాళ్లే. అలాంటి తలపండిన మనోయవ్వన మిత్రులు.. నిర్దుష్ట సంకల్పంతో సమావేశం కావడమే ఏపీకి ఓ అద్భుతం!

'అప్పట్లో 1995లో ఐటీ... ఇప్పుడు 2025లో ఏఐ'.


–ఇంచుమించు ఏడాది క్రితం దావోస్ వేదికనుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హింట్ ఇది. మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్‌గేట్స్‌తో ప్రత్యేక సమావేశం అనంతరం.. భావోద్వేగ సంతోషాన్ని తెలుగు ప్రజలతో 'ఎక్స్'లో షేర్ చేసుకున్నారు. ఇప్పుడు ఆవిష్కృతమయ్యే అద్భుతానికి అప్పుడది తొలి సంకేతం. సామాన్య ప్రత్యర్థి బుర్రలు సాధారణ విషయంగా జోకులేసుకున్నాయి. దార్శనికుడు చంద్రబాబుమీద అచెంచల విశ్వాసమున్న అభిమానులు మాత్రం భవిష్యత్ అద్భుతానికి అదొక సంకేతంగా చూశాయి. కార్యసాధకుడు చంద్రబాబు ఒక ఆలోచన చేస్తే.. దాన్ని ఆవిష్కరించే వరకూ విశ్రమించరు. ఇది –ప్రపంచానికి తెలిసిన విషయమే. దావోస్ వేదికగా ఆనాటి సమావేశంలో –బిల్‌గేట్స్ మస్తిష్కంలో చంద్రబాబు చాలా విత్తులే నాటారు. చాలా ప్రతిపాదనలే ముందు పెట్టారు. సామాజిక ప్రగతిపట్ల చంద్రబాబు చిత్తశుద్ధి –బిల్‌గేట్స్ బుర్రలో బలంగా నాటుకుంది. అందుకే –ఏడాది తిరక్కుండానే ఆంధ్ర రాష్ట్రంలో అడుగు పెడుతున్నారు బిల్‌గేట్. అదీ –ఆయన బృందపరివారంతో!

కృత్రిమ మేధ (ఏఐ)లో ఏపీని నాయకత్వ స్థానంలో నిలబెట్టాలన్నది చంద్రబాబు ఆకాంక్ష. ఏఐ అభివృద్ధి, పరిశోధనకు సహకారం అందించమంటూ బిల్‌గేట్స్ ముందు చంద్రబాబు ఏడాది క్రితమే ప్రతిపాదన పెట్టారు. ఆ విషయాన్నే ఆయన ఎక్స్ పోస్టులో షేర్ చేశారు. "1995లో నేను ఏపీ సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టినప్పుడు... రాష్ట్రాన్ని (ఉమ్మడి) ఐటీరంగంలో అభివృద్ధి చేయాలనుకున్నాను. ఆ కృషిలో భాగంగా హైదరాబాద్‌లో మైక్రోసాఫ్ట్ కేంద్రం ఏర్పాటుకు బిల్‌గేట్స్‌ను ఒప్పించాను. నా సంకల్పం నెరవేరింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం కలవరిస్తున్న ఏఐ రంగంలో ఏపీని నాయకత్వ స్థానంలో నిలబెట్టాలనుకుంటున్నాను. నా సంకల్పం నెరవేర్చుకోడానికి బిల్‌గేట్స్ సహకారం కోరాను". ఈ రెండు అంశాల్నే చంద్రబాబు తన పోస్టులో ప్రస్తావించారు. బిల్‌గేట్స్‌తో మరోసారి సమావేశం కావడం ఆనందానిచ్చిందంటూ ఎక్స్‌లో షేర్ చేశారు.

కృత్రిమ మేధలో ఏపీని అగ్రస్థానంలో నిలపాలి. సాంకేతికత అభివృద్ధి, పరిశోధనల్లో ఏపీని పరుగులు పెట్టించాలి. గత ఏడాది దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో ఇరువురి భేటీ సమయంలో –బిల్‌గేట్స్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరింది ఇదే! రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్న కృత్రిమ మేధ (ఏఐ) విశ్వవిద్యాలయం కోసం నియమించిన సలహామండలిలో భాగస్వాములు కావాలని మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడిని కోరింది అప్పుడే. మీలాంటి దిగ్గజాలు అడుగుపెట్టాల్సిన సమయం ఇదేననీ.. టెక్ సావీలు ఊహించలేని అనుకూల వాతావరణం రాష్ట్రంలో నెలకొల్పామని వివరించారు. ఒక్కసారి రాష్ట్రానికి వచ్చి.. పరిస్థితులను ఆకళింపు చేసుకోవాలని ఆహ్వానించారు. ఆనాటి చంద్రబాబు ఆహ్వానమే –బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ (బీఎంజీఎఫ్) స్థాపకుడు బిల్‌గేట్స్ ఇప్పుడు రాష్ట్రానికి వస్తున్నారు.

సాంకేతిక పరిజ్ఞానం, విద్యలో ప్రపంచ పురోగతికి అనుగుణంగా ఏఐ పరిశోధన, అభివృద్ధిలో రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలపడమే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్ప లక్ష్యమని బిల్‌గేట్స్‌కు తెలుసు. రాష్ట్రంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ హెల్త్ ఇన్నోవేషన్ అండ్ డయాగ్నస్టిక్సును ఏర్పాటు చేయాలన్న సీఎం ప్రతిపాదననూ గేట్స్ సానుకూలంగా స్వీకరించారు. బిల్ మిలిందా గేట్స్ ఫౌండేషన్ అమలు చేస్తున్న హెల్త్ డ్యాష్‌బోర్డు, సామాజిక కార్యక్రమాలను రాష్ట్రంలోనూ నిర్వహించాలన్న చంద్రబాబు ప్రతిపాదనపై గేట్స్ ఫౌండేషన్ సానుకూలంగానే ఉన్నట్టు కనిపిస్తోంది. "ఆరోగ్యం, విద్యారంగాల్లో ఆవిష్కరణలకు రాష్ట్రాన్ని గ్లోబల్ హబ్‌గా మార్చేందుకు సహకారం అందించండి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్స్‌పై పరస్పర సహకారానికి ఉన్న అవకాశాలపైనా మరింత చర్చిద్దాం. రాష్ట్ర పురోగతిలో బీఎంజీఎఫ్ భాగస్వామి కావాలన్నది నా ప్రతిపాదన. సాంకేతికతను వినియోగించుకోవడం, ఆవిష్కరణలపై దృష్టి పెట్టడంలో గేట్స్ అందరికీ స్ఫూర్తి. అనువైన వాతావరణాన్ని నెలకొల్పిన ఆంధ్ర రాష్ట్రానికి మీరు రావాలి" అని చంద్రబాబు ఆనాటి సమావేశంలో బిల్‌గేట్స్‌ను కోరారు. "విజనరీ లీడర్‌ను మళ్లీ కలవడం ఆనందం ఉంది. ఏపీ ప్రభుత్వ ప్రతిపాదనలపై సహచరులతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం" అని బిల్ గేట్స్ సమాధానమిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రజల అభివృద్ధి, సంక్షేమానికి గేట్స్ ఫౌండేషన్ సహకారాన్ని ఆశిస్తోంది ప్రభుత్వం. ఇప్పటికే ఈ అంశంపై ఇరువర్గాల మధ్య కీలక చర్చలు జరిగిన తరుణంలో.. నేటి పర్యటనలో బిల్‌గేట్స్ ఎలాంటి ప్రకటన చేస్తారోనన్న ఆసక్తి సర్వత్రా కనిపిస్తోంది. ఆరోగ్య సంరక్షణ, విద్య, వ్యవసాయం, ఉపాధి కల్పనవంటి కీలక రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ప్రిడిక్టివ్ అనలిటిక్స్‌వంటి అధునాతన సాంకేతిక పరిజ్ఞానాల వినియోగంపై ఇరువర్గాల మధ్య అద్భుత అవగాహన కుదిరే అవకాశం లేకపోలేదు. స్వర్ణ ఆంధ్రప్రదేశ్–2047 దార్శనికతను సాకారం చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. గేట్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం తెలుగు రాష్ట్రాన్ని శక్తిమంతం చేయడంతోపాటు.. లక్ష్యాల సాధనలో కీలక పాత్ర పోషిస్తుందన్న నమ్మకాలున్నాయి. అనుకున్నదీ, ఆశించేదీ జరిగితే –కొత్త శకానికి 'గేట్స్' తెరుచుకున్నట్టే!!





## నేడు ఏపీకి బిల్ గేట్స్ రాక

**సంజీవని సహా సాంకేతిక సాగు ప్రాజెక్టుల పరిశీలన - రియల్ టైమ్ గవర్నెన్సు, వివిధ అంశాలపై సీఎం ప్రజెంటేషన్**

అమరావతి, ఫిబ్రవరి 15: గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ బిల్ గేట్స్ సోమవారం రాష్ట్రంలో పర్యటించనున్నారు. బిల్ గేట్స్‌తోపాటు గేట్స్ ఫౌండేషన్‌కు చెందిన ఆరుగురు ప్రతినిధుల బృందం అమరావతిలోని రాష్ట్ర సచివాలయానికి రానుంది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ మంత్రి నారా లోకేష్‌లతో కలిసి బిల్ గేట్స్ బృందం కొద్దిసేపు సమావేశమవుతుంది. సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్సు కేంద్రాన్ని బిల్ గేట్స్ సందర్శించనున్నారు. రియల్ టైమ్ గవర్నెన్సు విధానాలు, దాని ద్వారా సాధిస్తున్న ఫలితాలను ముఖ్యమంత్రి చంద్రబాబు బిల్ గేట్స్‌కు వివరించనున్నారు. ఆర్టీజీఎస్ కేంద్రంనుంచి ప్రభుత్వ పాలనలో టెక్నాలజీ వినియోగాన్నీ గేట్స్ పరిశీలించనున్నారు. అనంతరం ముఖ్యమంత్రి సమావేశ మందిరంలో బిల్ గేట్స్ సహా గేట్స్ ఫౌండేషన్ ప్రతినిధి బృందంతో ముఖ్యమంత్రి, మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులు సమావేశం కానున్నారు. రాష్ట్రంలో గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రాజెక్టులను మరింత విస్తరించే అంశంపై సమావేశంలో చర్చించనున్నారు. స్వర్ణాంధ్ర విజన్–2047 లక్ష్యాలు, ప్రజారోగ్యం, వ్యవసాయం, విద్య తదితర రంగాల్లో చేపట్టిన సంస్కరణలపై ముఖ్యమంత్రి చంద్రబాబు క్లుప్తంగా ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. మెడ్ టెక్, డయాగ్నస్టిక్స్ సేవలు, సాంకేతిక సాగు సహా తదితర ప్రాజెక్టుల గురించి వివరించనున్నారు. ప్రత్యేకించి గేట్స్ ఫౌండేషన్ సహకారంతో నడుస్తున్న సంజీవని ప్రాజెక్టు గురించి రాష్ట్ర ప్రభుత్వం వివరించనుంది. అనంతరం అమరావతిలోని ఉండవల్లి గ్రామంవద్ద ఓ వ్యవసాయ క్షేత్రాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి బిల్ గేట్స్ బృందం సందర్శించనుంది. వ్యవసాయ క్షేత్రంలో డ్రోన్లు, ఏఐ టెక్నాలజీ సహకారంతో చేపడుతున్న సాగు విధానాన్ని బిల్ గేట్స్ పరిశీలించనుంది.








చైతన్యరథం

# కోట్లమందికి సేవచేయాలి

- ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు అనన్యం, అసామాన్యం
- 29వ వసంతంలోకి అడుగుపెట్టడం సంతోషం
- మేనేజింగ్ ట్రస్టీ, బృందానికి సీఎం శుభాకాంక్షలు

అమరావతి (చైతన్య రథం): తెదేపా వ్యవస్థాపకులు ఎన్టీఆర్ ఆశయాలు, సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేలా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ప్రస్థానం కొనసాగుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ట్రస్ట్ స్థాపించి నేటికి 28 సంవత్సరాలు పూర్తిచేసుకుని 29వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్'లో సీఎం పోస్ట్ పెడుతూ.. "ప్రజా సేవకు నిజమైన అర్థాన్ని ఇచ్చి.. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లని భావించిన ఎన్టీఆర్ బాటలోనే ట్రస్ట్ సేవలు కొనసాగిస్తోంది. విద్య, వైద్యం, రక్తదానం, విపత్తుల్లో సాయంవంటి కార్యక్రమాలతో సమాజంలో తిరుగులేని ముద్ర వేసింది. తలసీమియా వ్యాధిగ్రస్త చిన్నారులకు నిరంతర సేవలు అందించడంలో ట్రస్ట్ చేస్తున్న సేవలు అసామాన్యం. మహిళా సాధికారతలో, జీవనోపాధి కల్పనలోనూ సేవలు అందిస్తోంది. కష్టాల్లో ఉన్నవారికి మరింత చేరువయ్యేలా ట్రస్ట్ సేవలను విస్తరిస్తూ.. అత్యంత సమర్థ సంస్థగా ముందుకెళ్తోంది. ఈ సందర్భంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి, ఆమె బృందానికి అభినందనలు. ట్రస్ట్ కార్యక్రమాలకు వివిధ రూపాల్లో సహకారం అందిస్తున్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు చెబుతున్నా. ఎన్టీఆర్ ట్రస్ట్ ఇలాగే కొనసాగుతూ కోట్లమందికి అండగా నిలవాలని కోరుకుంటున్నాను" అని చంద్రబాబు ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

### ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే ఒక భరోసా: లోకేష్

ఎన్టీఆర్ ట్రస్ట్ అంటే ఒక భరోసా, ఒక నమ్మకం. సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్లని నినదించిన స్వర్గీయ ఎన్టీఆర్ స్ఫూర్తితో తెలుగు రాష్ట్రాల్లో ఎలాంటి లాభాపేక్ష లేకుండా ప్రజలకు సేవలందించడం అభినందనీయం అని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. 29వ వసంతంలోకి అడుగు పెడుతున్న ట్రస్ట్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ 'ఎక్స్'లో పోస్టు పెట్టారు. "విద్య, వైద్య, విపత్తు నిర్వహణ, ఉపాధి కల్పనవంటి కార్యక్రమాల ద్వారా ఎందరి జీవితాల్లోనో వెలుగులు నింపారు. సామాజిక సేవే పరమావధిగా ముందుకు సాగుతోన్న ట్రస్ట్ వ్యవస్థాపక దినోత్సవం మాకు స్ఫూర్తినింపే కార్యక్రమం" అని పోస్టులో లోకేష్ పేర్కొన్నారు.




### ఐలాపురం వెంకయ్య మృతిపట్ల

## సీఎం చంద్రబాబు తీవ్ర దిగ్భ్రాంతి



అమరావతి (చైతన్య రథం): ప్రముఖ బీసీ నాయకులు, మాజీ ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య మృతిపట్ల సీఎం చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. బీసీ వర్గాల అభ్యున్నతి, హక్కుల సాధనకు వెంకయ్య నిరంతరం పనిచేశారని ముఖ్యమంత్రి కొనియాడారు. నిరాడంబర జీవితాన్ని గడుపుతూ, అందరితో సత్సంబంధాలు కలిగిన వెంకయ్య మృతికి చంద్రబాబు సంతాపం తెలిపారు. వెంకయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. ఐలాపురం వెంకయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



## నేనే వచ్చి కలుస్తా


### కర్నూలు చిరు వ్యాపారికి లోకేష్ హామీ - ఎక్స్‌లో పోస్టుతో వ్యాపారి వలీకి ధైర్యం

అమరావతి (చైతన్య రథం): కుటుంబాన్ని పోషించేందుకు కోవా బన్ అమ్ముకుంటున్న సాధారణ చిరు వ్యాపారి వలీని కొందరు పనిగట్టుకొని భయభ్రాంతులకు గురి చేస్తున్నారన్న సమాచారంపై ఐటీ మంత్రి నారా లోకేష్ స్పందించారు. కొందరి అత్యుత్సాహంవల్ల చిరు వ్యాపారి కుటుంబం పస్తులుండాల్సిన పరిస్థితి వచ్చిందన్న సమాచారంపై భావోద్వేగంతో ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "కర్నూలుకు చెందిన వలీ అనే చిరు వ్యాపారిని త్వరలో కలుస్తా" అని బాధితుడికి భరోసానిచ్చారు. ఆదివారం 'ఎక్స్'లో పోస్ట్ పెడుతూ "వలీ తయారు చేసే కోవా బన్ రుచి చూసేందుకు ఆసక్తితో ఉన్నా. అతనిపై కొందరు ఆరోపణలు చేయడం కలచివేసింది. అలాంటి చర్యలు నిజంగా దుర్మార్గం. ఐక్యతను దెబ్బతీసే ప్రవర్తనకు సమాజంలో స్థానం లేదు. వలీకి అండగా ఉంటాం" అని లోకేశ్ తన పోస్టులో ధైర్యం చెప్పారు.



## గ్రామీణ పురోగతికి పెద్దపీట

### పేదరిక నిర్మూలనకు భారీగా నిధుల కేటాయింపు - పయ్యావుల పద్దుపై మంత్రి కొండపల్లి వ్యాఖ్యలు



అమరావతి (చైతన్య రథం): 2026-27 ఆర్థిక సంవత్సరానికి గ్రామీణ పేదరిక నిర్మూలన కార్యక్రమాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1,876.23 కోట్లు కేటాయించటం సంతోషదాయకమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే రాష్ట్ర బడ్జెట్‌లో రూ.143 కోట్లు అధిక కేటాయింపులు.. మహిళల సాధికారత, గ్రామీణ జీవనోపాధి పురోగతిపట్ల ప్రభుత్వ దృఢ సంకల్పాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థలో పనిచేస్తున్న ప్రభుత్వ సిబ్బంది, సెర్ప్ ఉద్యోగులు, అవుట్‌సోర్సింగ్ సిబ్బంది జీతభత్యాలు, గ్రామ సంఘాల సహాయకులకు గౌరవ వేతనాలు, అలాగే సెర్ప్ మరియు డీఆర్‌డీఏ కార్యాలయాల నిర్వహణకు మొత్తంగా రూ.464.99 కోట్లు కేటాయించారని మంత్రి తెలిపారు. అదేవిధంగా దీన్‌దయాల్ అంత్యోదయ యోజన -జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద రూ.818 కోట్లు, స్టార్టప్ విలేజ్ ఎంటర్‌ప్రైజ్ ప్రోగ్రామ్ కింద రూ.72 కోట్లు, మహిళా కిసాన్ శక్తీకరణ కింద రూ.30 కోట్లు, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్స్‌కు రూ.15 కోట్లు కేటాయించారన్నారు.

దీనదయాల్ అంత్యోదయ యోజన -జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద రాష్ట్రానికి లభించే వాస్తవ కేటాయింపుల ఆధారంగా అదనంగా రూ.1,200 కోట్లు వరకు పెంచేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించినట్టు మంత్రి తెలిపారు. దీంతో 2026-27లో మొత్తం రూ.3,000 కోట్ల వ్యయంతో స్వయం సహాయక సంఘాల సభ్యుల జీవనోపాధుల మెరుగుదల, ఆదాయ వృద్ధి మరియు స్థిరమైన ఉపాధి అవకాశాల సృష్టిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందన్నారు.

సీఎం ప్రకటించిన "ఒక కుటుంబంలో ఒక పారిశ్రామికవేత్త" మహత్తర లక్ష్య సాధనలో భాగంగా సుమారు 5 లక్షల మహిళలను ఔత్సాహికులుగా తీర్చిదిద్దడం, అలాగే రైతు ఉత్పత్తి సంస్థలను బలోపేతం చేయడం ద్వారా గ్రామీణ ఆర్థిక వ్యవస్థను మరింత శక్తివంతం చేయాలని ప్రభుత్వం సంకల్పంతో ముందుకు సాగుతున్నదంటూ.. సీఎం చంద్రబాబుకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.



# క్షేత్రస్థాయికి బడ్జెట్

**ప్రతి గడపకూ ప్రభుత్వ ప్రాధాన్యతలు చేరాలి..**

**ప్రభుత్వ ప్రగతి ఉద్దేశాలను ప్రజలకు వివరించండి**

**ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడి దిశానిర్దేశం**

అమరావతి (చైతన్య రథం): అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆదివారం ఆయన టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. 2026-27 బడ్జెట్‌ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ప్రతిపాదించిన బడ్జెట్.. గాడితప్పిన వ్యవస్థను తిరిగి పురోగతి దిశగా నడిపించేదిగా అధ్యక్షుడు పల్లా అభివర్ణించారు. అభివృద్ధి -సంక్షేమం -సంపద సృష్టి.. మూడు అంశాలు సమపాళ్లల్లో ముందుకు సాగేలా బడ్జెట్ రూపకల్పన సాగిందని.. ఆ విషయాన్ని స్పష్టంగా, విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు దిశానిర్దేశం చేశారు. విజన్-2047 లక్ష్యాలను సాధించేలా రూపొందిన బడ్జెట్.. రాష్ట్ర భవితకు దిశానిర్దేశమన్నారు. టెలికాన్ఫరెన్సులో ఎన్డీయే భాగస్వామ్యపక్ష జనసేన నేత, పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పాల్గొన్నారు. ఏపీని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఈ సందర్భంగా పల్లా స్పష్టం చేశారు. ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తును నిర్దేశించేలా రూపొందిన బడ్జెట్.. రాష్ట్ర భవితకు స్పష్టమైన దశా దిశ చూపుతోందన్నారు. వ్యవసాయం, పారిశ్రామికరంగం, సాగునీటి రంగం, విద్య, వైద్యరంగాలకు బడ్జెట్‌లో పెద్దపీట వేయడం హర్షణీయమన్నారు.

చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా బడుగు బలహీనవర్గాల సంక్షేమానికి బడ్జెట్‌లో భారీ కేటాయింపులు చేశారన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు, మహిళల సంక్షేమానికి కలిపి రూ.91.527 కోట్లకు పైగా కేటాయించడం పేదల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. సంక్షేమం ప్రభుత్వ విధానాల్లో ప్రధాన అజెండాగా కొనసాగుతోందని పల్లా చెప్పారు. విద్యారంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ పాఠశాల విద్యకు రూ.32.308 కోట్ల కేటాయింపులు చేయడం ద్వారా భవిష్యత్ తరాలకు బలమైన పునాదులు వేయాలన్న ప్రభుత్వ సంకల్పం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. గ్రామీణాభివృద్ధికి, పంచాయతీరాజ్ శాఖకు రూ.20.942 కోట్లు, పేదల ఆరోగ్యానికి భరోసా కల్పించేలా వైద్యారోగ్య రంగానికి రూ.19,306 కోట్లు కేటాయించడం ప్రజా కేంద్రీకృత పాలనకు నిదర్శనమని పల్లా స్పష్టం చేశారు. విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా రూపొందిన బడ్జెట్ రాష్ట్రాన్ని సర్వతోముఖాభివృద్ధి దిశగా నడిపిస్తుందని స్పష్టం చేశారు. విద్య, సంక్షేమం, అరోగ్యం, గ్రామీణ మరియు పట్టణాభివృద్ధివంటి కీలక రంగాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించినట్టు బడ్జెట్ కేటాయింపులు స్పష్టంగా తెలియజేస్తున్నాయన్నారు. రాష్ట్ర బడ్జెట్‌లో పాఠశాల విద్య, బీసీ సంక్షేమం, పంచాయతీరాజ్.. ఆరోగ్యం, జలవనరులు, పట్టణాభివృద్ధి, ఇంధనం, వ్యవసాయం, సామాజిక సంక్షేమం, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ శాఖలకు భారీ నిధులు కేటాయించడం ద్వారా సామాజిక అభివృద్ధికే పెద్దపీట వేసినట్టు స్పష్టమవుతోందన్నారు. ఇది కేవలం ఈ ఏడాది అవసరాలకే కాకుండా రాష్ట్ర దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన బడ్జెట్‌గా పల్లా అభివర్ణించారు. ఈ బడ్జెట్‌ను ప్రజలకు అర్థమయ్యేలా వివరించడం ప్రజాప్రతినిధుల బాధ్యతగా పల్లా పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమాన్ని సమతుల్యంగా ముందుకు తీసుకెళ్లే ఈ బడ్జెట్‌తో ఏపీ భవిష్యత్ మరింత బలపడుతుందని, ఏపీని నెంబర్‌వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దే దిశగా ఇది కీలక అడుగు అని పల్లా ఉద్ఘాటించారు.

## నందీశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలు

# వీరభద్రుడికి మంత్రి మండిపల్లి పట్టువస్త్రాలు



రాయచోటి (చైతన్యరథం): శివరాత్రి పండగను పురస్కరిం చుకుని రాయచోటిలో నందీశ్వర స్వామి ఆలయంలో వీరభద్ర స్వామి, అమ్మవార్లకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు, ఆలయ పర్యవేక్షణ అధికారి, కమిటీ చైర్మన్, కార్యవర్గ సభ్యులు ఆయనకు స్వాగతం పలికారు. ముందుగా నందీశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం రోజు ఉదయం అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణంలో అత్యంత ప్రసిద్ధిగాంచిన భద్రకాళి సమేత వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. మూడవ రోజు స్వామి వారి కళ్యాణం కార్య క్రమం కన్నుల విందుగా జరిగింది. ఈ కార్యక్రమంలో కన్నడ భక్తులతో పాటు తెలుగు రాష్ట్రాల భక్తులు హాజరయ్యారు. కళ్యా ణం అనంతరం భక్తులకు ఉచిత అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఉత్సవాలు ప్రతీ ఏటా కూడా 11 రోజుల పాటు అత్యం త వైభవంగా జరుగుతాయన్నారు. స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు సమర్పించి కళ్యాణం మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనడం నా అదృష్టం. స్వామి వారి ఆశీస్సులతో అన్నమయ్య జిల్లా ప్రజలు, కర్షకులు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాక్షించారు.

## నావెల్ బేస్‌లో మిలాన్ విలేజ్ ప్రారంభం

### ఆకట్టుకున్న రోబో చేతి కాఫీ

విశాఖపట్నం: తూర్పు నౌకాదళం ఆధ్వర్యంలో ఆదివారం విశాఖ నావెల్ బేస్‌లోని సముద్రిక వద్ద మిలాన్ విలేజ్ ప్రారంభ మైంది. ఇక్కడ ఏర్పాటు చేసిన రోబో కాఫీ స్టాల్ నౌకాదళ అధికా రులు, సిబ్బందిని ఆకట్టుకుంది. దీని పేరు బీన్ బోర్డ్ రోబో. మనుషుల సహాయం లేకుండానే తనకు తానే యంత్రంలో కాఫీని పట్టి చేతితో ఇస్తుంది. ఫోన్‌పే ద్వారా డబ్బు చెల్లించినవారు కాఫీ తీసుకొని తాగొచ్చు. త్వరలో ఇలాంటి రోబోను దిల్లీ, హైదరాబాద్, విశాఖపట్నం విమానాశ్రయాల్లో ఏర్పాటు చేయనున్నట్లు బీన్బోర్డు రోబో సంస్థ ప్రతినిధులు తెలిపారు.



# బడ్జెట్‌లో మైనార్టీల సంక్షేమానికి ప్రాధాన్యం

**- సామాన్యులకు మేలు చేసేలా కేటాయింపులు**

**- గుంటూరు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్**



మంగళగిరి(చైతన్యరథం): కూటమి ప్రభుత్వం బడ్జెట్‌లో మైనా ర్టీల సంక్షేమానికి తగిన ప్రాధాన్యం ఇచ్చిందని ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ అన్నారు. మంగళగి టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివా రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాసనసభలో ప్రవేశపెట్టిన 2026-27 వార్షిక బడ్జెట్ రాష్ట్ర చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపోతుంది. ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబించే విధంగా ఈ బడ్జెట్‌ను భావించొచ్చు. కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాల్లో మైనార్టీలకు పెద్దపీట వేస్తోంది. గత ప్రభుత్వం చెల్లించకుండా పెట్టిపోయిన ఇమాం, మౌజన్ల గౌరవ వేతనాన్ని కూటమి ప్రభుత్వం చెల్లించింది. హజ్ యాత్రకు వెళ్లే ప్రతి హాజీకి లక్ష రూపాయలు కూటమి ప్రభుత్వం చెల్లిస్తోంది. ప్రధానమంత్రి జన్ వికాస్ యోజన ద్వారా రాష్ట్ర మైనార్టీల సంక్షేమానికి 300 కోట్లు మంజూ రు అయింది. ఉర్దూ భాషాభివృద్ధి, తదితర వాటికి రూ.7.78 కోట్లు కేటాయించాం. ఉర్దూ ఘర్, ఉర్దూ లైబ్రరీల అభివృద్ధికి రూ.2.85 కోట్లు కేటాయించాం. మైనార్టీ నిరుద్యోగు లకు నిష్ణాతులచే కోచింగ్ ఇప్పించి వారిని ప్రయోజకులను చేయడానికి రూ. 3.97 కోట్లు కేటాయించాం. ఉర్దూని రెండవ మాతృభాషగా ప్రకటించి గాలికొదలేసిన వైసీపీ ప్రభుత్వంలా కాకుండా ఉర్దూను అభివృద్ధి చేయాలి, ఉర్దూ పాఠశాలలను అభివృద్ధి చేయాలి, ఉర్దూలో చదువుకునే విద్యార్థులకు ఉద్యోగావ కాశాలు కల్పించాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం ఉర్దూ అభివృద్ధికి రూ.7.83 కోట్లు కేటా యించడం జరిగింది. మైనార్టీలకు పెద్దపీట వేస్తూ.. తల్లికి వంద నం పథకాన్ని 15 శాతం మైనార్టీలకు కేటాయించడం జరిగింది. సామాజిక పెన్షన్ల పంపిణీలో మైనార్టీలకు పెద్దపీట వేసినట్టు తెలిపారు.

**రెవెన్యూ లోటును తగ్గించేలా బడ్జెట్ ఉంది**

ప్రజల జీవన విధానంలో మార్పులు తెచ్చే విధంగా ఈ బడ్టెట్ ఉంది. పేదల సంక్షేమ పథకాల ద్వారానే ప్రజల భవిష్యత్తును మార్చగలమని ఊహించి ప్రజలకు అవసరమైన అన్ని అంశాల్లో నూ బడ్జెట్ కేటాయింపులు, ప్రతిపాదనలు ఏ విధంగా ఉపయో గపడతాయో ఆలోచించి బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. విద్య, వైద్యం, పాఠశాల వ్యవస్థ, ఉద్యోగుల భద్రత, రాష్ట్రంలో పెట్టుబ డులు తెచ్చే అవకాశం అన్నింటిని ముందుచూపుతో ఈ బడ్జెట్ రూపకల్పన చేయడం జరిగింది. అసెంబ్లీకి వెళ్లి సమస్యలు విన్న వించాలని వైసీపీ నాయకులకు ఓట్లు వేసి గెలిపిస్తే.. ఇంట్లో కూర్చొని అసెంబ్లీకి రాకుండా వైసీపీ నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు గమనిస్తున్నారు.

వైసీపీ పరిపాలనలో రెవెన్యూ లోటు అధికంగా ఉంది. మూలధన వ్యయాన్ని గతంలో వైసీపీ ప్రభుత్వం ఎంతవరకు ఖర్చు చేశారో ప్రజలకు తెలపాల్సిన అవసరముందని పేర్కొన్నారు. మైనారిటీల కోసం గతంలో కంటే ఎక్కువగా రూ.6,090 కోట్ల కేటాయింపు జరిగింది. హజ్ యాత్రి కులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తున్నాం. రాష్ట్రం లోని ప్రతి పేదవాడు నేడు సంతోషంగా ఉండడానికి ఈ బడ్జెట్ రూపొందించారు. అసెంబ్లీలో బడ్జెట్ ప్రకటన జరుగుతుంటే అసెంబ్లీకి రాకుండా మైకులు పెట్టుకుని తమకు సంబంధించిన మీడియాలో మాట్లాడుకోవడం చాలా విడ్డూరంగా ఉంది. గతంలో వైసీపీ నాయకులు ఏ ఆలోచనతో పనిచేశారో అందరం చూశాం. వనరులను దోపిడీ చేశారు. వారికి చెందిన కాంట్రాక్టర్లకు దోచి పెట్టారు. మైనార్టీల సంక్షేమాన్ని ఏ కోశాన చూడలేదు. మౌజన్, ఇమాంలకు పెండింగ్ పెట్టిపోయిన బకాయిలను కూటమి ప్రభు త్వం ఏర్పడ్డాక రూ.90 కోట్లు ఇచ్చి వారిని ఆదుకుంది. జగన్‌రెడ్డి అనాలోచిత విధానాలతో రాష్ట్రం రెవెన్యూ లోటు ఏ విధంగా ఉందో అందరికీ తెలుసు. పెట్టుబడి, మూలధన వ్యయం ఏ విధం గా చేశారో గమనించాలి. కేవలం 7 శాతం మాత్రమే మూలధన వ్యయాన్ని ఖర్చు పెట్టారు. నేడు కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే 17 శాతానికి మూలధన వ్యయాన్ని ఖర్చు పెడు తూ రాష్ట్రంలో రోడ్లు, పాఠశాల భవనాలు నిర్మిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు.

# బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు పెద్దపీట

- జీడీపీ 10.75 శాతానికి చేరటం సీఎం చంద్రబాబు అనుభవానికి నిదర్శనం
- మూలధన వ్యయం రూ.16.06 లక్షల కోట్ల నమోదు శుభ పరిణామం
- ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు

వినుకొండ(చైతన్యరథం): రాష్ట్ర మూలధన వ్యయం (జీఎస్ డీపీ) రూ.16.06 లక్షల కోట్లు నమోదు శుభ పరిణామమని ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర విజన్ 2047 నాటికి 2.4 ట్రిలియన్లకు జీఎస్‌డీపీని పెంచడమే చంద్రబాబు లక్ష్యమని తెలిపారు. వినుకొండలో విలేకరుల సమా వేశంలో



ఆయన మాట్లాడారు. రాష్ట్ర జీడీపీ 6.5 నుంచి 10.75 శాతానికి చేరటం సీఎం చంద్రబాబు అనుభవానికి నిదర్శనం. బడ్జెట్‌లో సంక్షేమ పథకాలకు పెద్ద పీట వేశాం. సూపర్ సిక్స్ పథకాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చాం. డబుల్ ఇంజన్ సర్కార్ లో వేగంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. చంద్రబాబు, నారా లోకేష్, పవన్‌కళ్యాణ్ కృషి వల్ల రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. రాష్ట్ర ఆదాయంలో 30 శాతం ఆదా యం ఆక్వా రంగం నుంచి వస్తుంది. రైతుల తలసారి ఆదాయం పెంచేందుకు విద్యుత్ సబ్సిడీ ఇస్తున్నామని తెలిపారు. వైసీపీ హయాంలో రూ.9.65 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర ఆదా యాన్ని దెబ్బ తీశారని మండిపడ్డారు. ఎస్సీలు, ఎస్టీలు, బీసీలు, మహిళలకు బడ్జెట్‌లో వేల కోట్లు నిధులు కేటాయించి నట్టు తెలిపారు. 83 కేంద్ర ప్రభుత్వ పథకాల పునరుద్ధరణకు రూ.33 వేల కోట్లు అదనంగా రాష్ట్రం నిధులు కేటాయింపులు చేసినట్టు వివరించారు. చంద్రబాబు ముందు చూపుతో జాతీయ జీడీపీ కంటే రాష్ట్ర జీడీపీ 4 శాతం వృద్ధి చెందినట్టు తెలిపారు. పేదల ఇళ్ల నిర్మాణానికి రూ.6500 కోట్లు కేటాయించినట్టు చెప్పారు. రాష్ట్రంలో పేదరిక శాతం 6.06కి తగ్గిందని పేర్కొన్నారు.

# నిర్ణీత వ్యవధిలో జాతీయ రహదారి పనులు

**- అధికారులకు మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశం**

**- నెల్లూరు జిల్లాలో ఆకస్మిక తనిఖీ**



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లా సింగన్నపల్లె వద్ద జాతీ య రహదారి అభివృద్ధి పనులను ఆర్ అండ్ బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. కడప జిల్లా బయ్యన పల్లె - నెల్లూరు జిల్లా సింగన్నపల్లె వరకు దాదాపు 66 కిలో మీటర్ల మేర నాలుగు లేన్ల జాతీయ రహదారి అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ప్రజ లకు మెరుగైన రహదారుల కల్పన కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది. నిర్ణీత కాల పరిమితిలో త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యత ప్రమాణాల విషయంలో రాజీ పడకుండా పనులు చేపట్టాలని సూచించారు. ఈ రహదారి అభివృద్ధి పనులు పూర్తయితే నెల్లూ రు జిల్లా - రాయలసీమ మధ్య మరింత అనుసంధానం పెరుగుతుందని తెలిపారు.

# ఉత్తరాంధ్ర భవిష్యత్తుకు బలమైన బడ్జెట్

- పేదల జీవితాల్లో మార్పు తెచ్చేలా కేటాయింపులు
- విద్యారంగం, వ్యవసాయానికి అధిక ప్రాధాన్యం
- మౌలిక సదుపాయాలకు పెద్దపీట వేశారు
- అన్ని ప్రాంతాలు, వర్గాలకు సమన్యాయం
- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ప్రశంసలు
- సీఎం చంద్రబాబుకు, పయ్యావులకు ధన్యవాదాలు

మంగళగిరి(చైతన్యరథం): గత పాలకుల చేతకానితనంతో కుదేలైన రాష్ట్రాన్ని మళ్లీ ప్రగతి పథంలోకి తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్ ఒక అద్భుతమైన 'బ్లూప్రింట్' అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కొనియాడారు. కోట్లాది మంది ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పూర్తి నిబద్ధతతో ఈ బడ్జెట్‌ను రూపొందించినందుకు ముఖ్య మంత్రి చంద్రబాబు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు ధన్యవా దా లు తెలిపారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇది కేవలం అంకెల గారడీ కాదని, ప్రతి సామాన్యుడికి అర్థమయ్యేలా వారి జీవితాల్లో మార్పు తెచ్చేలా రూపొందించిన 'చేతల బడ్జెట్' అని కొనియాడా రు. టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావే శంలో మాట్లాడుతూ రూ.3,32,205 కోట్లతో ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్ అన్నివర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తోంది. ముఖ్యంగా రాష్ట్ర మౌలిక సదుపాయాల కల్పన కోసం గతంలో ఎన్నడూ లేని విధంగా రూ.53,915 కోట్లు కేటాయించడం ప్రభుత్వ సాహసోపే తమైన నిర్ణయమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం కేవలం మాటల తోనే రైతులను మభ్యపెట్టిందని మండిపడ్డారు.

**ఇరిగేషన్ ప్రాజెక్టుల పూర్తి చేసేందుకు ఊతం**

కూటమి ప్రభుత్వం రైతన్నను నిజమైన రాజును చేసేందుకు వ్యవసాయం, దాని అను బంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించింది. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో గత ఐదేళ్లుగా జరిగిన నిర్లక్ష్యాన్ని వీడి, అటు మేజర్ ప్రాజెక్టులతో పాటు ఇటు మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసేం దుకు ఈ బడ్జెట్ అద్దం పడుతోందని ఆమె వివరించారు. పేద వాడికి సొంత ఇల్లు ఉండా లనే లక్ష్యంతో గత బడ్జెట్ (రూ.2000 కోట్లు) కంటే మూడు రెట్లు అధికంగా ఈ ఏడాది రూ.6,357 కోట్లు కేటాయించడం గర్వకారణమని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ,



మైనారిటీల సంక్షేమం కోసం ఏకంగా రూ.91,000 కోట్లు కేటా యించాం. సాధారణ సంక్షేమ పథకాలకు గత ఏడాది రూ. 41,000 కోట్లు ఉంటే ఈసారి దాన్ని రూ.53,000 కోట్లకు పెంచ డం మా ప్రభుత్వ చిత్త శుద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు.

**పాఠశాల విద్యకు రూ.32,308 కోట్లు**

భావి భారత పౌరులను తీర్చిదిద్దే బాధ్యతను యువ నాయకులు నారా లోకేష్ భుజానికెత్తు కున్నారని ప్రశంసించారు. పాఠశాల విద్య కోసం ఏకంగా రూ.32,308 కోట్లు కేటాయించడం ద్వారా విద్యారంగానికి మా ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఏంటో అర్థ మవుతోందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలు అధ్వాన్న స్థితికి చేరుకున్నాయని విమర్శిం చారు. మన యువ నాయకులు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగానికి పెద్దపీట వేస్తూ, ప్రభుత్వ పాఠశాలల్లో అంతర్జా తీయ ప్రమాణాలతో కూడిన వసతులు కల్పించేందుకు భారీగా నిధులు కేటాయించారని తెలిపారు. ఇది విద్యార్థుల భవిష్యత్తును మార్చే 'గోల్డెన్ బడ్జెట్' అని ఆమె అభివర్ణించారు. "గత పాలకులు ఆర్థిక క్రమశిక్షణ పాటించకపోవడం వల్లే రాష్ట్ర భవిష్యత్తు నాశన మైంది. కానీ మా ప్రభుత్వం ప్రజలపై ఒక్క రూపాయి కూడా అదనపు పన్ను భారం వేయకుండా, వారి జీవన ప్రమాణాలు పెరిగేలా ఈ బడ్జెట్‌ను సిద్ధం చేసింది. ఇది కేవలం బటన్ నొక్కే బడ్జెట్ కాదు..ప్రతి ప్రాంతానికి అభివృద్ధిని పంచే బడ్జెట్ అని కొనియాడారు.

**ఉత్తరాంధ్ర అభివృద్ధికి దన్నుగా...**

ఉత్తరాంధ్ర వాసిగా ఆ ప్రాంతం గత ఐదేళ్లలో ఎంతగా దోపిడీకి గురైందో అందరికి తెలిసిన విషయమే..గత పాలకులు 22 మంది ఎంపీలను గెలిపించుకున్నా, స్టీల్ ప్లాంట్‌ను కాపాడలేక పోయారని, పైగా అమ్మకానికి సిద్ధం చేశారని విమర్శించారు. విశాఖ హక్కు అయిన రైల్వే జోన్ విషయంలో గత ప్రభుత్వం ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. శ్రీకాకుళం జిల్లాకు జీవనాధారమైన వంశధార, నాగావళి, మహేంద్రతనయ ప్రాజెక్టు లను గత ప్రభుత్వం పూర్తిగా గాలికొదిలేసిందని.. ఒక్క చుక్క నీరు కూడా ఇవ్వలేని అసమర్థత వారిదని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వంశధార, నాగావళి నీటిని రైతులకు అందించేలా చర్యలు తీసుకుందని తెలిపారు. ముఖ్యంగా పలాస, పాతపట్నం, టెక్కలి నియోజకవర్గాలకు తాగు, సాగు నీరు అందించే మహేంద్రతనయ ఆఫ్-షోర్ ప్రాజెక్టును అత్యంత ప్రాధాన్యతతో పూర్తి చేసేందుకు బడ్జెట్‌లో నిధులు కేటా యించినట్లు చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టిం చేందుకు విశాఖపట్నం, అమరావతి, తిరుపతి నగరాలను 'గ్రోత్ ఇంజన్లుగా' గుర్తించామని ఆమె తెలిపారు. నీతి ఆయోగ్ సహకా రంతో విశాఖపట్నం ఎకనామిక్ రీజియన్‌కు ప్రత్యేక మాస్టర్ ప్లాన్ రూపొందించామని, దీని ద్వారా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం 7 గ్రోత్ డ్రైవర్లను గుర్తించిందని తెలిపారు. మానుఫ్యాక్చరింగ్, మౌలిక వసతులు, పట్టణీకరణ, వ్యవసాయం వంటి రంగాల్లో 41 కీలక ప్రాజెక్టులను అమలు చేయబోతున్నామని, ఇందులో మెట్రో రైలుతో సహా దాదాపు రూ.28,000 కోట్ల విలువైన ప్రాజెక్టులు ఉన్నాయని వివరించారు.

**వైసీపీ పాలనలో ఉత్తరాంధ్రపై కపట ప్రేమ**

గత పాలకులు ఉత్తరాంధ్రపై చూపించింది కపట ప్రేమ మాత్రమే. ఋషికొండను తవ్వి, ప్రజల సొమ్ము రూ.500 కోట్లతో ఒక ప్యాలెస్ కట్టుకున్నారు. ఆ ప్రజాధనాన్ని అభివృద్ధికి వాడి ఉంటే ఉత్తరాంధ్ర ఎంతో బాగుపడేది. వైసీపీ హయాంలో విశాఖ పట్నం లాంటి ప్రశాంత నగరం 'గంజాయి కేంద్రం'గా మారిపోయింది. చిన్న పిల్లలకు కూడా గంజాయి దొరికేలా చేసిన పాపం గత పాలకులదే" అని మండిపడ్డారు. చంద్రబాబు విజన్ వల్ల భోగాపురం ఎయిర్‌పోర్టు పనులు వేగంగా జరుగు తున్నాయి. ఈ జూన్ కల్లా రన్‌వే సిద్ధం చేస్తామని ఇచ్చిన మాట ను నిలబెట్టుకుంటున్నాం. ఎయిర్‌పోర్ట్‌తో పాటు 136 ఎకరాల్లో ఏవియేషన్, ఏరోస్పేస్ మరియు డిఫెన్స్ హబ్‌ను తీసుకు వస్తున్నాం. దీనివల్ల వేలాది మంది స్థానిక యువతకు ఉద్యోగా లు లభిస్తాయి. శ్రీకాకుళం జిల్లా నుంచి వలసలను నివారించే దుకు పలాస ప్రాంతంలో కార్గో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేయబో తున్నామని ప్రకటించారు. దీనివల్ల పలాస చుట్టుపక్కల అనేక అనుబంధ పరిశ్రమలు వస్తాయని, మన జిల్లా యువత ఉపాధి కోసం ఇతర రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదని పేర్కొ న్నారు. గత ప్రభుత్వ వేధింపుల వల్ల ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, హెచ్‌సీఎల్, ఐబీఎం వంటి 14 దిగ్గజ కంపెనీలు విశాఖ వదిలి వెళ్లిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.

**ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ పూర్వవైభవం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ మళ్లీ తన పూర్వవైభవాన్ని సంతరించుకుంటోందని, 2047 నాటికి 'స్వర్ణాంధ్ర' లక్ష్యాన్ని చేరుకోవడమే మా ధ్యేయమని స్పష్టం చేశా రు. కేవలం 20 నెలల పాలనలోనే కూటమి ప్రభుత్వం అసాధ్య మైన పనులను సుసాధ్యం చేసి చూపిందని పేర్కొన్నారు. "గతంలో పారిపోయిన కంపెనీలు ఇప్పుడు మళ్లీ మన రాష్ట్రం వైపు చూస్తున్నాయి. ఎకనామిక్ సమ్మిట్లు, పెట్టుబడుల ప్రవా హం చూస్తుంటే 'బ్రాండ్ చంద్రబాబు'పై పెట్టుబడిదారులకు ఉన్న నమ్మకం ఏంటో అర్థమవుతోంది. యువతకు కేవలం చదువు మాత్రమే కాదు..నారా లోకేష్ ఆధ్వర్యంలో స్కిల్ డెవల ప్‌మెంట్ ద్వారా ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా ఈ బడ్జెట్ అడుగులు వేస్తోంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్కువ కాలంలోనే కీలక హామీలను అమలు చేసింది. అన్నదాత సుఖీభవ పేరుతో రైతన్నకు పెట్టుబడి సాయం అందించింది. దీపం 2.0 ద్వారా మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీ చేసింది. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళల ఆర్థిక భారాన్ని తగ్గించే గొప్ప అడుగు ముందుకేసింది. తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ ఏడాదికి రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం అందించింది. బడ్జెట్‌పై విమర్శలు చేస్తున్న వైసీపీ నేతలకు బహిరంగ సవాల్ విసిరారు. "మీరు బూతులు మాట్లాడకుండా కేవలం సబ్జెక్ట్ మీద మాట్లాడ తామంటే చర్చకు మేం సిద్ధం. మీ ఐదేళ్ల అస్తవ్యస్త పాలన పక్కన పెట్టి మా 20 నెలల అభివృద్ధిని చూపిస్తాం. తెలుగుదేశం పార్టీ కార్యకర్త కూడా మీకు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నాడు. "సాక్షి లాంటి పత్రికలను, ఛానళ్లను అడ్డం పెట్టుకుని అబద్ధాలను నిజాలుగా నమ్మించాలని చూస్తే ప్రజలు నమ్మరు. ప్రజల కలలకు, ఆశలకు ప్రతిరూపమే ఈ 2026-27 బడ్జెట్. రాయలసీమ, ఉత్తరాంధ్ర, అమరావతి.. ఇలా అన్ని ప్రాంతాల కు, అన్ని వర్గాలకు సమన్యాయం చేసేలా ఈ బడ్జెట్ రూపొందిం చాం. ప్రజలందరూ ఒకసారి బడ్జెట్ వివరాలను చదివి వాస్తవా లను తెలుసుకోవాలని కోరుకుంటున్నాను. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తోందని, ప్రజలు పెట్టుకున్న నమ్మకాన్ని వంద శాతం నిలబెట్టుకుంటామని ఎమ్మెల్యే గౌతు శిరీష ధీమా వ్యక్తం చేశారు.

# ఆరోగ్యాంధ్రకు 'బిల్ గేట్స్ ఫౌండేషన్' భాగస్వామ్యం

- వైద్యవిధానాల్లో సమూల మార్పులకు శ్రీకారం
- తక్కువ ఖర్చుతో మెరుగైన వైద్యసేవలే లక్ష్యం
- సాంకేతిక సహకారంతో వడివడిగా అడుగులు
- నేడు అమరావతికి రానున్న బిల్ గేట్స్
- వివరాలు వెల్లడించిన మంత్రి సత్యకుమార్

అమరావతి(చైతన్యరథం): రాష్ట్రంలో ప్రజల ఆరోగ్య భద్రత, వైద్య విధానాలు, పద్ధతుల్లో సమగ్ర మార్పులకు వడివడిగా అడు గులు పడుతున్నాయని, ఈ దిశగా విలువైన సాంకేతిక సహకా రాన్ని గేట్స్ ఫౌండేషన్ అందిస్తోందని వైద్య ఆరోగ్య మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్య సాధన దిశ గా ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనల మేరకు 'బిల్ గేట్స్ ఫౌండేషన్' భాగస్వామ్యం ఎంతో ఉపకరిస్తుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ సోమవా రం ఏపీ సచివాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా చేపట్టిన పలు కార్యక్రమాలపై చర్చిస్తారని తెలిపారు.



### భాగస్వామ్య లక్ష్యాలు

అధునిక సాంకేతిక విజ్ఞాన అవలంబన, సంస్కరణల ద్వారా అందరికీ వైద్యం అందుబాటులో ఉండేలా తక్కువ ఖర్చుతో కూడి న పరిష్కార మార్గాల ద్వారా పౌష్టికాహార లభ్యత, ఆరోగ్య భద్రత లతో ప్రజలందరికీ మెరుగైన సేవలు అందించడం 'రాష్ట్ర ప్రభు త్వం-గేట్స్ ఫౌండేషన్' భాగస్వామ్య ప్రధాన లక్ష్యమని వివరించా రు. ఈ మేరకు ఇప్పటికే పలు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. జబ్బుల బారిన పడిన వారికి వైద్యం అందించే సాంప్ర దాయ విధానానికి భిన్నంగా వ్యాధులు సోకటాన్ని ముందుగానే పసిగట్టి వాటి నివారణా చర్యలు, ప్రజల ప్రస్తుత ఆరోగ్య స్థితిగతు లను వ్యక్తిగతంగా సమగ్రంగా పరీక్షించి వారికి జబ్బులొచ్చే అవకాశాలను ముందుగానే హెచ్చరికలు చేయడం, వ్యక్తిగత హెల్త్ కార్డుల్ని రూపొందించడం, డిజిటల్ ఆరోగ్య సేవలు (టెలిమెడిసిన్) అందించే దిశగా వైద్యారోగ్య వ్యవస్థను ప్రక్షాళన చేయాలని ముఖ్య మంత్రి ఆదేశించారని, ఈ దిశగా వైద్య ఆరోగ్య రంగంలో గేట్స్ ఫౌండేషన్ సహకారాన్ని తీసుకుంటున్నామని వివరించారు.

### గేట్స్ ఫౌండేషన్ సహకారం-ముందడుగులు

ప్రస్తుత విధానాలు, పద్ధతులను సమగ్రంగా సమీక్షించి ఆరో గ్యాంధ్ర సాధనకు చేపట్టాల్సిన విధానాలపై నివేదించేందుకు గేట్స్ ఫౌండేషన్ సూచన మేరకు 10 మంది అంతర్జాతీయ నిపుణులతో ఒక ఉన్నతస్థాయి నిపుణుల కమిటీ(హైపవర్ ఎక్స్‌పర్ట్ ఎడ్వయిజరీ గ్రూప్)ని ఏర్పాటు చేసి మొదటి సమావేశాన్ని ఇప్పటికే నిర్వహిం చామని తెలిపారు. వివిధ అంశాలపై సూచనలు చేసేందుకు 3 సబ్ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గేట్స్ ఫౌండేషన్ సూచించిన మేరకు వివిధ పథకాల అమలుకు భాగస్వామ్యుల ద్వారా కార్యాచరణను ఇప్పటికే ప్రారంభించామని పేర్కొన్నారు. సమీకృత (ఇంటిగ్రేటెడ్) విధానంలో సాంకేతికత సహకారంతో వివిధ ఆరోగ్య కేంద్రాల సమన్వయంతో రియల్ టైంలో ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఉద్దేశించిన 'సంజీవని' పథకాన్ని టాటా ఎండీ సహకారంతో ప్రారంభించామని, కుప్పంలో పైలెట్ ప్రాజెక్టు ను అమలు చేసి చిత్తూరు జిల్లాకు విస్తరించామని, త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని వివరించారు. వైద్య రంగంలో ఆశించిన మార్పులను సాధించడానికి కృత్రిమ మేధ(ఏఐ) ఆధారిత జాతీయ విధాన రూపకల్పన దిశగా గేట్స్ ఫౌండేషన్ సహకారంతో విజయ వాడలో గతేడాది డిసెంబరులో వివిధ రాష్ట్రాలతో మొదటి విడత చర్చలు జరిపామని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైద్య సేవల్లో ఏఐ ఆధారిత సాంకేతికతను ప్రవేశపెట్టే దిశగా నిర్ధిష్టమైన చర్యల కు శ్రీకారం చుట్టామని తెలిపారు.

### మెడ్ టెక్ ఛాలెంజ్

గేట్స్ ఫౌండేషన్ సహకారంతో వివిధ వైద్య సేవల్లో తోడ్పడే ఏఐ ఆధారిత పరికరాలను, యంత్రాలను గుర్తించే దిశగా 'మెడ్ టెక్ ఛాలెంజ్ ' చేపట్టి ఆసక్తిదారులను ఆహ్వానించామని, ఇందులో దాదాపు 100 మంది పాల్గొనగా రెండు వడపోతల అనంతరం 20 మందిని గుర్తించి పైలెట్ ప్రాజెక్టు కింద వారి పరికరాలను వివిధ ప్రభుత్వాసుపత్రుల్లో టెస్టింగ్ కోసం పంపుతున్నామని, ఫలి తాల ఆధారంగా మార్చి నెలాఖరుకు తుది నిర్ణయాన్ని తీసుకుం టామని తెలిపారు. ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్ పరీక్షలు, సంచార పరీక్షా కేంద్రాలు(పోర్టబుల్ పాయింట్స్ ఆఫ్ కేర్ టెస్టింగ్), సులు వుగా నిరంతరం వాడే పరికరాలు(స్మార్ట్ మానిటరింగ్ అండ్ వేరబుల్స్), దూర ప్రాంతాల్లో వైద్యం, టెలిమెడిసిన్‌లకు సంబంధిం చి ఉపకరించే పరికరాల ఎంపికకు మెడ్‌టెక్ ఛాలెంజ్ చేపట్టినట్లు మంత్రి వివరించారు. వివిధ అంశాలపై స్వీకరించిన డేటాను ఆర్టీజీఎస్‌లోని అవేర్ ప్లాట్‌ఫాంతో అనుసంధానం చేసి వ్యాధులు ప్రబలటాన్ని ముందుగానే పసిగట్టే దిశగా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.

స్థూలంగా డేటా ఆధారిత ముందస్తు వ్యూహాలు, విధానాల రూపకల్పనకు గేట్స్ ఫౌండేషన్‌తో భాగస్వామ్యం తోడ్ప డుతుందని వివరించారు. లక్ష్య సాధన దిశగా డాక్టర్ ఎన్టీఆర్ వైద్య విశ్వ విద్యాలయంలో డిజిటల్ మోడలింగ్, ఇంటిలిజెన్స్ డెసిషన్ సెంటర్(డీఎంఐడీసీ)ని ఏర్పాటు చేసేందుకు కూడా బిల్ గేట్స్ ఫౌండేషన్ సహకరిస్తుందని తెలిపారు. ఇంత విస్తృత పరిధిలో ముఖ్యమంత్రి సూచన మేరకు సహకరించడానికి అంగీకరిం చిన గేట్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకుల బిల్ గేట్స్‌కు మంత్రి ధన్య వాదాలు తెలిపారు.

# స్మశాన వాటికల సుందరీకరణే లక్ష్యం

**జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు - స్మశానంలో శ్రమదానం..పనులకు శంకుస్థాపన**



పాలకొల్లు(చైతన్యరథం): పాలకొల్లు నియోజకవర్గంలో అన్ని స్మశాన వాటికలను ఆహ్లాదకర, సుందరీకరణగా తీర్చిదిద్దాల న్నదే లక్ష్యమని జలవనరుల మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించా రు. పవిత్ర పర్వదినమైన మహా శివరాత్రి రోజున మానవసేవే మాధవ సేవగా పాలకొల్లు నియోజకవర్గంలో ఆరు గ్రామాల్లో రూ.1.25 కోట్లతో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పాలకొల్లు మండలం ఆగర్తిపాలెం గ్రామంలో స్మశాన వాటికలో గ్రామస్తులతో కలిసి శ్రమదానం చేసి పనులను ప్రారంభించారు. స్మశాన వాటికలో చెత్త, పిచ్చి మొక్కలు, అంత్యక్రియలకు ఉపయోగించి పడవేసిన కుండలు వంటివి తొలగించి శుభ్రం చేశారు. ఆయనతో పాటు గ్రామస్తు లు ఉత్సాహంగా పనుల్లో పాల్గొన్నారు. పూలపల్లి గ్రామంలో స్మశాన వాటిక పనులకు పాలకొల్లు ఏఎంసీ మాజీ చైర్మన్ గొట్టుముక్కల గాంధీ భగవాన్ రాజుతో కలిసి శంకుస్థాపన చేశా రు. అక్కడ చేపట్టబోయే పనులను అధికారులతో సమీక్షించి పలు సూచనలు చేశారు. యలమంచిలి గ్రామంలో స్మశాన వాటిక పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ పవిత్రమైన మహాశివరాత్రి రోజు న మానవసేవే మాధవ సేవగా స్మశాన వాటికల అభివృద్ధి పనుల్లో శ్రమదానం చేయడం ఎంతో సంతృప్తిగా ఉందన్నారు. స్మశాన వాటికలు శివుడి నివసించే పవిత్ర స్థలాలు.. పుట్టిన రోజుకు ఎంత ప్రాముఖ్యత ఇస్తారో..మరణించిన రోజున అంతిమయాత్రకు, అతని శాశ్వత నిద్రకు ఆధార భూతమైన స్మశాన వాటికలకు అంతకంటే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి పవిత్ర స్థలాలుగా భావించాలన్నారు. దాతల భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. ఆరు గ్రామాల్లో స్మశాన వాటిక అభివృద్ధి పనులకు ఓఎన్‌జీసీ సీఎస్‌ఆర్ నిధులు రూ.75 లక్షలు, హైదరా బాద్ బయోఫోర్ ఫార్మా కంపెనీ సీఎస్‌ఆర్ నిధులు రూ.50 లక్షలతో చేపడుతున్నామన్నారు. పాలకొల్లు పట్టణంలో హిందూ స్మశాన వాటికను ఆహ్లాదకర పార్కు తరహాలో కైలాస వనంగా తీర్చిదిద్దామని, మిగిలిన అన్నిచోట్ల దశలవారీగా ఇదే రకంగా అభివృద్ధి చేస్తామని వివరించారు.



# ప్రకాశం జిల్లాలో దివ్యాంగ బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీ

**నలుగురికి నియామక పత్రాల అందజేత**

**పాల్గొన్న మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి**

కొండపి(చైతన్యరథం): ప్రకాశం జిల్లాలో 2021-22, 2022 -23 సంవత్సరాలలో పెండింగ్‌లో ఉన్న దివ్యాంగుల ప్రత్యేక బ్యాక్ లాగ్ క్లాస్ 4 ఉద్యోగాలు కూటమి ప్రభుత్వం భర్తీ చేసింది. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ, దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ పి.రాజాబాబు చొరవతో పెండింగ్‌లో ఉన్న దివ్యాంగుల ప్రత్యేక బ్యాక్‌లాగ్ క్లాస్ 4 ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. ఉద్యోగాలు పొందిన నలు గురికి ఆదివారం తూర్పు నాయుడుపాలెం క్యాంపు కార్యాల యంలో మంత్రి స్వామి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, మంత్రి స్వామికి దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దివ్యాంగుల బ్యాక్‌లాగ్ పోస్టులు త్వరలోనే భర్తీ చేస్తాం. దివ్యాంగులకు రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా 1750 త్రీ వీలర్ మోటార్‌బైక్‌లు మార్చి నెలలో పంపిణీ చేయనున్నాం. దివ్యాంగులకు వీల్ చైర్లు, సహాయ పరికరాలు, విద్యార్థులకు ల్యాప్ టాప్‌లు, సెల్‌ఫోన్లు పంపిణీ చేస్తున్నాం. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సీఎం చంద్రబాబు ఇంద్రధనస్సు కార్యక్ర మం తీసుకొచ్చారు. బడ్జెట్‌లో దివ్యాంగుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిచ్చాం. దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం సౌక ర్యం కల్పిస్తున్నాం. దివ్యాంగుల సౌకర్యార్థం రాష్ట్రంలోని అన్ని బస్టాండ్‌లలో వీల్ చైర్లు ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడతాం. ప్రకాశం జిల్లాలో దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా ఒక హాస్టల్ నిర్మిస్తాం. దివ్యాంగుల అభివృద్ధి, సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

# శివయ్య సేవలో మంత్రి కొలుసు పార్థసారథి



**- బలివే మహాశివరాత్రి ఉత్సవాలకు హాజరు**

**- స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు**

నూజివీడు(చైతన్యరథం): మహాశివరాత్రి సందర్భంగా నూజివీ డు నియోజకవర్గం ముసునూరు మండలం బలివే గ్రామంలోని శైవక్షేత్రంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శివరాత్రి ఉత్సవా ల్లో గృహనిర్మాణ, సమాచార మంత్రి కొలుసు పార్థసారథి పాల్గొ న్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులకు కొలుసు పెదరెడ్డయ్య చారిటబుల్ ట్రస్టు తరపున అన్నప్రసాదాలు పంపిణీ చేశారు. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేయాలని, ఎక్కడా ఎలాంటి అసౌకర్యాలు కలగకూడదని అధికారులను మంత్రి ఆదేశించారు. ఎప్పటికప్పుడు శివరాత్రి మహోత్సవాలను ఆయన సమీక్షిస్తూనే ముందస్తుగానే పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# హరహర మహాదేవ!

- సర్వత్రా శివనామ స్మరణం
- ఆలయాలకు పోటెత్తిన భక్తజనం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ శుభాకాంక్షలు
- కిటకిటలాడిన శ్రీశైలం, కోటప్పకొండ





తెలుగు రాష్ట్రంలో మహా శివరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేకువజామునుంచే పలు ప్రాంతాల్లో శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి. శివనామస్మరణతో సర్వత్రా ఆలయాలు మార్మోగుతున్నాయి. భక్తజనం ఆలయాలకు పోటెత్తారు. శివుడికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలతో రాష్ట్రమంతటా సంప్రదాయ, పవిత్ర వాతావరణం అలముకుంది. ఎక్కడ చూసినా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది.

రాష్ట్ర ప్రజలకు సీఎం చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. "మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. శ్రీశైల జ్యోతిర్లింగ క్షేత్రం కొలువైవున్న పవిత్ర భూమి మన రాష్ట్రం. భక్త సులభుడైన శివుడు ఈ రోజే లింగాకారంలో ఉద్భవించాడన్నది శివపురాణ ప్రతీతి. ఈ పర్వదినాన శివారాధనతో మహాశివుని అనుగ్రహం కలిగి అందరికీ మంచి జరగాలని కోరుకుంటున్నా. శివార్చన, జాగరణలతో మహా శివరాత్రిని భక్తిశ్రద్ధలతో జరుపుకుందాం. పరమశివుని అనుగ్రహంతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను" అని సీఎం చంద్రబాబు ఎక్స్‌లో పోస్టు పెట్టారు. "భక్తుల పాలిట పెన్నిధి, భోళా శంకరుడైన త్రినేత్రుడు లింగోద్భవం చెందిన పవిత్రమైన రోజు మహా శివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలు. ఉపవాసం, జాగరణ, శివనామ స్మరణతో నీలకంఠుడి కృపకు పాత్రులు కావాలని ప్రార్థిస్తున్నాను. హరహర మహాదేవ శంభో శంకర.. ఓం నమః శివాయ" అని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఎక్స్‌లో పోస్టు పెట్టారు.

ఇదిలావుంటే, పల్నాడు జిల్లా కోటప్పకొండలో మహాశివరాత్రి వేడుకలు వైభవంగా సాగాయి. ఉమ్మడి గుంటూరు జిల్లాతోపాటు పరిసర ప్రాంతాలనుంచి భక్తులు పెద్దఎత్తున కొండకు చేరారు. అధిక సంఖ్యలో వాహనాలు రావడంతో పాటు కోటప్పకొండ ప్రాంతాల్లోని ప్రభలు కొండకు తరలడంతో ట్రాఫిక్‌కు భారీగా అంతరాయం ఏర్పడింది. వినుకొండ రోడ్డులోని పెట్రూవారిపాలెం వద్ద కిలోమీటర్ల కొద్దీ వాహనాలు నిలిచిపోయాయి. కోటప్పకొండ వద్ద వాహనాల పార్కింగ్ ప్రదేశం దూరంగా ఉండటంతో భక్తులు కిలోమీటర్ల మేర నడుచుకుంటూ వెళ్లాల్సి వచ్చింది.

ఇక–మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రం శ్రీశైలం భక్తజనంతో కిటకిటలాడింది. ఆదివారం తెల్లవారుజామున 2 గంటలనుంచే దర్శనాలను అనుమతించారు. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటకనుంచీ పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామిని భక్తులు దర్శించుకున్నారు. దీంతో ఆలయ పరిసరాలు కిటకిటలాడుతున్నాయి. పాతాళగంగ వద్దకు భారీగా భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. గంగాధర, నంది మండపం వద్ద కొబ్బరికాయలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. శివయ్యను దర్శించుకోవడానికి వచ్చే భక్తజనంతో శ్రీశైలం రహదారులన్నీ రద్దీగా మారాయి.



## పేద కుటుంబాలకు భరోసా సీఎం రిలీఫ్ ఫండ్

**ఆత్మకూరుకు ఇప్పటివరకు రూ.6.40 కోట్లు : దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి**

ఆత్మకూరు(చైతన్యరథం): పేదల ఆరోగ్యభద్రతకు అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, పేద,మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ భరోసాగా నిలుస్తుందని దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మహా శివరాత్రి సందర్భంగా నియోజకవర్గంలోని శైవ క్షేత్రాల సందర్శనలో భాగంగా 20 కుటుంబాలకు రూ.23.35 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధిత కుటుంబసభ్యులకు మంత్రి ఆనం పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ అత్య వసర సమయాల్లో మన రాష్ట్రం, ఇతర రాష్ట్రాల్లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యచికిత్సలు పొందిన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా ఒక్కొక్క కుటుంబానికి లక్షలాది రూపాయలు ఆర్థిక సహాయాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు ఉదారంగా మంజూరు చేస్తున్నారని చెప్పా రు. ఒక్క ఆత్మకూరు నియోజకవర్గంలో తమ ప్రభుత్వం అధికా రం చేపట్టినప్పటి నుంచి ఇప్పటివరకు 640 మందికి రూ.6.40 కోట్లు మంజూరు చేసి ఆ కుటుంబాలకు అండగా నిలిచినట్లు చెప్పారు. పేదల సంక్షేమంతో పాటు ఆరోగ్య భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట

## కాలభైరవేశ్వరాలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు

**పట్టువస్త్రాలు సమర్పించిన ఎంపీ దగ్గుమళ్ల - నాయకులతో కలిసి ప్రత్యేక పూజలు**



చిత్తూరు(చైతన్యరథం): ఐరాల మండలం పాటూరు సవటపల్లి సతీ సమేత కాలభైరవేశ్వర స్వామివారికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ పట్టు వస్త్రాలు సమర్పించారు. పాటూరు సవటపలి కాలభైరవేశ్వర ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆనవాయితీగా వస్తున్న సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయం నుంచి ఆ ఆలయ పాలకమండలి అధ్యక్షుడు మణినాయుడు, ఆలయ ఈవో పెంచల్ కిషోర్ నేతృత్వంలో తెచ్చిన పట్టు వస్త్రాలను కాలభైరేశ్వర స్వామివారికి చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, ఐరాల మండలం కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి సమర్పించారు. అంతకు ముందు కాలభైరవేశ్వర ఆలయానికి చేరుకున్న ఎంపీ, ఎమ్మెల్యేలకు ఆలయ నిర్వాహకులు, అర్చక స్వాములు పూర్ణకుంభముతో స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ చిత్తూరు పార్లమెంటు జిల్లా ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, మాజీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, పూతలపట్టు నియోజకవర్గం పోల్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ గిరిధర్‌బాబు, ఐరాల మండలాధ్యక్షుడు హరిబాబు నాయుడు, మాజీ ఎంపీపీ మురళిమోహన్, ఐ టీడీపీ అధ్యక్షులు సొప్పా నాని, కాణిపాకం ఆలయ పాలకమండలి సభ్యులు నాగరాజు నాయుడు, ఐరాల క్లస్టర్ ఇన్‌చార్జ్ మోహన్, దేవాజీ, బంగారుపాళెం మార్కెట్ కమిటీ చైర్మన్ భాస్కరనాయుడు, టీడీపీ చిత్తూరు పార్లమెంటు జిల్లా కార్యదర్శి ధరణి ప్రకాష్, మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి సురేంద్ర కుమార్, వేదగిరి వారిపల్లె సర్పంచ్ ప్రశాంత్, కాళభైరేశ్వస్వామి వారి ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు, అర్చకులు, స్థానిక కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఈ-స్పోర్ట్స్ అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక

**యువతకు క్రీడలలో విస్తృత అవకాశాలు: మంత్రి మండిపల్లి**



రాయచోటి(చైతన్యరథం): నియోజకవర్గంలో గత 30 రోజులుగా జరుగుతున్న రాయచోటి ప్రీమియర్ క్రికెట్ లీగ్‌లో భాగంగా ఆదివారం గ్రాండ్ ఫైనల్స్‌లో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫైనల్లో గెలిచిన జట్టుకు బహుమతులు, ట్రోఫీ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవతో రాష్ట్రంలోనే యువతకు క్రీడలలో విస్తృత అవకాశాలు కల్పిస్తోందని, ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ–స్పోర్ట్స్ అభివృద్ధికి దీర్ఘకాలిక దృష్టితో కార్యాచరణ ప్రణాళికను రాష్ట్ర ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువకులకు క్రీడలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షుడు బొనమల ఖాదరవల్లి, మున్సిపల్ కౌన్సిలర్ పాపిరెడ్డి మదన్మోహన్‌రెడ్డి, కొలిమి హరున్‌బాషా, టీడీపీ నాయకులు నాగిరెడ్డి, మైనుద్దీన్, హాజీ మస్తాన్, ప్రభాకర్, నాసర్ ఈవెంట్ ఆర్గనైజర్లు, క్రీడాకా రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీ

### దర్శించుకున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి



ఆత్మకూరు(చైతన్యరథం): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శైవక్షేత్రాల్లో లక్షలాది భక్తులు మహాదేవుడిని దర్శించుకుంటున్నారని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రముఖ శైవక్షేత్రాలను ఆయన స్వయంగా సందర్శించారు. సంగంలోని కామాక్షి సమేత సంగమేశ్వర స్వామి ఆలయం, ఆత్మకూరు అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి ఆలయం, కాశీనాయన ఆశ్రమ శివాలయాల్లో ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం చేజర్ల మండలం పెరుమాళ్లపాడులోని వ్యవసాయ క్షేత్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రం లోని అన్ని ప్రముఖ శివాలయాల్లో ప్రశాంత వాతావరణంలో దర్శనాలు కొనసాగుతున్నాయని, దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ముందస్తుగా సమగ్ర ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. గత ప్రభు త్వంలో వేలల్లో వచ్చే భక్తులు..తమ ప్రభుత్వ హయాంలో ప్రత్యే క ఏర్పాట్లతో లక్షలాదిగా తరలివస్తున్నారని చెప్పారు. గత 20 రోజుల నుంచి ప్రధాన శైవ క్షేత్రాల్లో మహాశివరాత్రి ఏర్పాట్లపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి సమర్థవంతమైన ఏర్పాట్లు చేసిందన్నారు. ముఖ్యంగా శ్రీశైలం మల్లికార్జున స్వామి దేవస్థా నం, శ్రీకాళహస్తి శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానం, కోటప్ప కొండ త్రికోటేశ్వర స్వామి దేవస్థానం, మహానంది మల్లికార్జున స్వామి దేవస్థానం, యాగంటి ఉమామహేశ్వర స్వామి దేవస్థా నం, ద్రాక్షారామం భీమేశ్వర స్వామి దేవస్థానం తదితర 42 ప్రధాన శైవక్షేత్రాల్లో భక్తుల రద్దీ భారీగా కొనసాగుతోందని తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం వరకే కోటప్పకొండ, శ్రీశైలం, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో 50 నుంచి 60 వేల మంది భక్తులు దర్శించుకున్నారని, అర్ధరాత్రి వరకు రద్దీ కొనసాగనుందని చెప్పారు. సాయంత్రం నుంచి లక్షలాదిగా భక్తులు తరలి రాను న్నారని అంచనా వేశారు. క్యూ లైన్లు సజావుగా కొనసాగుతు న్నాయని, తాగునీరు, ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పా ట్లు సమర్థవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. మహాశివరాత్రి రోజున మంత్రిగా ప్రసిద్ధ శైవ క్షేత్రాలను సందర్శించడం తన పూర్వజన్మ సుకృతమని పేర్కొన్నారు.

# అది ప్రగతిశీల పద్దు!

- ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి
- పార్టీ శ్రేణులకు భాజపా రాష్ట్ర అధ్యక్షుడి పిలుపు



అమరావతి (చైతన్య రథం): ఏపీ బడ్జెట్ ప్రగతిశీల బడ్జెట్ అని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. భాజపా రాష్ట్ర అధికార ప్రతినిధులు, మీడియా ప్యానలిస్టులతో ఆడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడతూ ఈ వ్యాఖ్యలు చేశారు. భవిష్యత్ కార్యాచరణపై అధికార ప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెట్లను సమ్మిళితం చేస్తూ ప్రజలకు వివరించాలని సూచించారు. "శనివారం ప్రవేశపెట్టిన బడ్జెట్.. రాష్ట్రాభివృద్ధికి ఒక స్పష్టమైన రోడ్‌మ్యాప్. సంపద సృష్టి, అభివృద్ధి, సంక్షేమం ఆధారంగా బడ్జెట్ రూపొందించారు. రూ.3.32 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రతిపాదించడం సాహసోపేతమైన చర్య. రెవెన్యూ లోటును 1.86 శాతానికి పరిమితం చేయడం ఆర్థిక క్రమశిక్షణకు నిదర్శనం. 'వికసిత్ ఏపీ' ద్వారా 'వికసిత్ భారత్' నిర్మాణానికి ఈ బడ్జెట్ పునాది వేస్తోంది" అని మాధవ్ వ్యాఖ్యానించారు.

# యాగంటిలో మహాశివరాత్రి ఉత్సవాలు

- ఉమామహేశ్వరుడి సేవలో మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి
- రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వామ వారికి పట్టువస్త్రాలు



కర్నూలు (చైతన్యరథం): మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున యాగంటి ఉమామహేశ్వర స్వామికి మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పించారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని యాగంటి ఉమామహేశ్వర స్వామిని ఆదివారం ఆయన దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసిన మంత్రికి ఆలయ ఈవో, పాలకమండలి చైర్మన్, సభ్యులు ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున తిరుమల తిరుపతి దేవస్థానం వారి పట్టు వస్త్రాలు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు యాగంటి ఉమా మహేశ్వర స్వామికి సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన అభిషేకం, పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మంచి నీరు, మజ్జిగ స్టాల్స్, మెడికల్ క్యాంపులను ప్రారంభించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో భక్తుల కోసం చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. యాగంటికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చూడాలని ఆదేశించారు. స్వామివారి దర్శనాలకు సంబంధించి సామాన్య భక్తులకు పెద్దపీట వేయాలని సూచించారు. రాష్ట్రం, ప్రజలపై యాగంటి ఉమామహేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు.



# కపిలేశ్వరాలయంలో మహాశివరాత్రి వేడుకలు

### *భక్త జనసంద్రం మధ్య భోగితేరు ఊరేగింపు*

తిరుపతి(చైతన్యరథం): కపిలేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి పర్వదినం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్లు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉదయం 6 గంటలకు సర్వదర్శనం ప్రారంభమైంది. పెద్దసంఖ్యలో భక్తులు కపిలేశ్వరస్వామి వారిని, కామాక్షి అమ్మ వారిని దర్శించుకున్నారు.

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం 7 నుండి 9 గంటల వరకు భోగితేరు ఊరేగింపు వేడుకగా జరిగింది. భజనమండళ్ల కోలాటా లు, భజనలు, మంగళవాయిద్యాల నడుమ పురవీధుల్లో రథోత్సవా న్ని కోలాహలంగా నిర్వహించారు. ఆత్మ రథికుడు. శరీరమే రథం. బుద్ధి సారథి. మనస్సు పగ్గం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూలశరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. ఆ తరువాత ఉదయం 11 నుంచి మధ్యా హ్నం 12 గంటల వరకు అర్చకులు స్నపనతిరుమంజనం నిర్వ హించారు. సోమస్కందమూర్తి, కామాక్షి దేవి అమ్మవారికి పాలు, పెరుగు, తేనె, పండ్ల రసాలు, చందనంతో అభిషేకం చేశారు. స్వామి, అమ్మవార్లకు ఉపచారాలు నిర్వహించారు.

కామాక్షి సమేత కపిలేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మహాశివరాత్రి మరుసటి రోజైన శనివారం శివపార్వతుల కల్యాణ మహోత్సవం జరుగనుంది. సాయంత్రం ఉదయం 6 నుంచి రాత్రి 7.30 గంటల వరకు ఆర్జితసేవగా ఈ కల్యాణోత్సవాన్ని నిర్వహి స్తారు. గృహస్తులు(ఇద్దరు) అప్పటికప్పుడు రూ.500 చెల్లించి టికెట్ కొనుగోలు చేసి కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. గృహస్తు లకు లడ్డూ ప్రసాదం బహుమానంగా అందజేస్తారు. ఈ కార్యక్ర మంలో సూపరింటెండెంట్ చంద్రశేఖర్, భక్తులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో మహాశివరాత్రి ఉత్సవాలు

# పోటెత్తిన భక్తజనం.. భారీ రద్దీ

### 108 సేవలతో ఆరుగురికి ప్రాణ రక్షణ


శ్రీశైలం(చైతన్యరథం): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవస్థానం వద్ద భక్తుల రద్దీ భారీగా పెరిగింది. మల్లన్న దర్శనార్థం తెల్లవారు జామున నుంచే వేలాది మంది భక్తులు క్యూ లైన్లలో నిలిచారు. రద్దీ కారణంగా కొంతమంది భక్తులు అస్వస్థతకు గురయ్యారు. ఉదయం నుంచి ఇప్పటివరకు మొత్తం ఆరుగురు భక్తులు అస్వస్థతకు లోనయ్యారు. వారిలో నల్గొండకు చెందిన రమేష్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, కర్నూలుకు చెందిన రాజ్యలక్ష్మి, శివమ్మ తదితరులు ఉన్నారు. సమాచారం అందుకున్న వెంటనే 108 అంబులెన్స్ సిబ్బంది అప్రమత్తంగా స్పందించి, గోల్డెన్ అవర్‌లో వైద్యసేవలు అందించి బాధితులను సమీప ఆసుపత్రికి తరలించారు. సకాలంలో చికిత్స అందడంతో అందరూ సురక్షితంగా ఉన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 108 సేవలు మరోసారి ప్రాణాలు నిలబెట్టాయి. వైద్య సిబ్బందిని అధికారులు అభినందించారు. రద్దీ దృష్ట్యా భక్తులు సహనం పాటించాలని, దేవస్థానం అధికారులు సూచించారు.

# పోలవరం, అమరావతి పూర్తికావాలి

### త్రికోటేశ్వరుడికి మంత్రి గొట్టిపాటి పట్టువస్త్రాలు: కోటప్పకొండకు హోంమంత్రి అనిత, జీవీ



నరసరావుపేట (చైతన్యరథం): మహా శివరాత్రి పురస్కరిం చుకుని పల్నాడు జిల్లా నరసరావుపేట మండలంలోని ప్రముఖ శైవక్షేత్రం కోటప్పకొండ శివనామస్మరణతో మార్మోగింది.. శనివా రం రాత్రి ఒంటి గంటకు బిందెతీర్థంతో తొలిపూజ ప్రారంభమైంది. అర్చకులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు లక్షలాది మంది తరలివచ్చి స్వామిని దర్శించుకున్నారు. మూడువేల మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. మేళతాళాలు, అర్చకుల మంత్రోచ్ఛరణల మధ్య విద్యుత్తుశాఖ, జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ త్రికోటేశ్వరస్వామికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఎమ్మెల్యే అరవిందబాబు వెండి ప్రభను అందజేశారు. వారి వెంట హోంమంత్రి అనిత, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, దర్శి టీడీపీ ఇన్‌చార్జి గొట్టిపాటి లక్ష్మి ఉన్నారు. అనంతరం మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ... రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టు త్వరగా పూర్తికావాలని, రాష్ట్రం ప్రశాంతంగా ఉండాలని, ప్రజలు ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధి ఉండేలా స్వామివారిని కోరుకున్నట్లు చెప్పారు. కోటప్ప కొండ త్రికోటేశ్వరుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని హోంమంత్రి అనిత అన్నారు.




# విశాఖ డెయిరీ పాల ధరల పెంపు

విశాఖపట్నం(చైతన్యరథం): విశాఖ డెయిరీ పాల ధరలను స్వల్పంగా పెంచినట్లు యాజమాన్యం ఆదివారం ప్రకటించింది. ఈ ధరలు సోమవారం అమల్లోకి రానున్నట్లు పేర్కొంది. అన్నిరకాల పాల ప్యాకెట్లు అర లీటరుకు రూ.1 చొప్పున, లీటరుకు రూ.2 చొప్పున పెంచారు. కూలీల ధరలు, నిర్వహణ, ప్యాకింగ్, రవాణా ఛార్జీలు పెరగడంతో ధరలు పెంచాల్సి వచ్చిందని యాజమాన్యం తెలిపింది.

# పేద విద్యార్థులకు తీరనున్న నడక కష్టాలు

- నెల్లూరు, సర్వేపల్లిలో 9132 సైకిళ్ల పంపిణీకి సిద్ధం
- యువగళం దినోత్సవం సందర్భంగా కార్యక్రమం

నెల్లూరు (చైతన్యరథం): ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు కూటమి ప్రభుత్వం సైకిళ్లు పంపిణీ చేసేందుకు సిద్ధమవుతోంది. మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేయనున్నారు. ఈ మేరకు నగరంలో మంత్రి నారాయణ 6500, సర్వేపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి 9132 బాలలకు అందిం చేందుకు వీటిని సిద్ధం చేస్తున్నారు.



### ఖండాంతరాలు దాటినా...

# కళామతల్లిని మరువని ముద్దుబిడ్డ

## అమెరికాలో పౌరాణిక నాటకానికి జీవం పోస్తున్న డాక్టర్ కొమ్మినేని



అరిజోనా (యూఎస్‌ఏ): కళాకారులు ఎక్కడ ఉన్నా తమ సృజనాత్మకతతో ప్రపంచాన్ని అద్భుతంగా ఆవిష్కరిస్తారు. కుల, మత, ప్రాంతాలకు కళ అతీతమైందని నిరూపించారు డాక్టర్ వెంకట్ కొమ్మినేని (వికె). ఉమ్మడి గుంటూరు జిల్లా చిలకలూరిపేట సమీపంలోని తుర్లపాడు గ్రామంలో సంప్రదాయ రైతు కుటుంబంలో పుట్టిన వెంకట్ కొమ్మినేని జీవితంలో మధ్య తరగతి కష్టాలన్నింటినీ అధిగమించి యూఎస్‌ఏలో పారిశ్రామికవేత్తగా ఎదిగారు. 1999లో అమెరికాకు వలస వెళ్లిన డాక్టర్ కొమ్మినేని అరిజోనా రాష్ట్రంలోని స్కాట్స్ డేల్‌లో గత 26 సంవత్సరాలుగా నివసిస్తున్నారు. ఎన్నో సినిమాలు, నాటకాల్లో అద్భుతంగా నటించిన తాత మన్నే వెంకటేశ్వర్లు నుంచి ప్రేరణ పొందిన వీకే పౌరాణిక నాటకాల్లో దుర్యోధనుడు, రావణుడు, కంసుడు, హిరణ్యకశిపుడు, యమధర్మరాజు, వీరపాండ్య కట్టబ్రహ్మన వంటి పాత్రలతో వందలాది ప్రదర్శనలిచ్చారు. కుందేటి కొమ్ము, ఏక్ దిన్ కా సుల్తాన్... వంటి అనేక సామాజిక నాటకాల్లో పలు కీలక పాత్రలు పోషించారు. అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో ఎక్కడ ఏ ఈవెంట్ జరిగినా ఎటువంటి పారితోషికం ఆశించకుండా అక్కడకు వెళ్లి ప్రదర్శనలిస్తూ ప్రవాసాంధ్రుల మన్ననలు అందుకుంటున్నారు. వెంకట్ కొమ్మినేని తాత వెంకటేశ్వర్లు తల్లా-పెళ్లామా, శ్రీకృష్ణతులాభారం, పున్నామినాగు వంటి ప్రముఖ తెలుగు చిత్రాల్లో నటించారు. ఆయన్ను చూస్తూ కళపై మక్కువ పెంచుకున్న డాక్టర్ కొమ్మినేని ప్రసిద్ధ స్టేజీ ఆర్టిస్టు, సినీ ఆర్టిస్టుగా పలు పాత్రలను ప్రదర్శించారు. కళ కళ కోసం కాదు ప్రజల కోసమన్న ప్రముఖ కళాకారుడి మాటలను వంటబట్టించుకున్న డాక్టర్ కొమ్మినేని పౌరాణిక కళను బతికించేందుకు అహరహం శ్రమిస్తున్నారు.




అరిజోనా గవర్నర్ కేటీ హాబ్స్‌తో డాక్టర్ కొమ్మినేని

### పారిశ్రామికవేత్తగా ఉన్నత శిఖరాలకు...

తన స్వస్థలంలో ఇంటర్మీడియట్ విద్య పూర్తి చేసిన డాక్టర్ కొమ్మినేని మైసూరు యూనివర్సిటీ నుంచి బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్, ఇండోర్ యూనివర్సిటీ నుంచి మాస్టర్ ఆఫ్ ఇంజనీరింగ్ పూర్తి చేసి, తైరాన్ ఇన్ఫర్మాటిక్స్‌లో తన వృత్తిని ప్రారంభించారు. ఆ తర్వాత అమెరికా వెళ్లి అమెరికాలో ఎంబీఏ, పీహెచ్‌డీ పూర్తిచేసి వ్యాపార నాయకత్వం, ఆవిష్కరణ, పరిశోధనల్లో నైపుణ్యాన్ని సాధించారు. ప్రస్తుతం ఒక ఐటీ కంపెనీకి సీఈవోగా పనిచేస్తూ, ఇండో-అమెరికన్ సమాజంలో డైనమిక్, ప్రభావవంతమైన నాయకుడిగా గుర్తింపు పొందారు. ది వ్యాలీ కాలేజ్ ఆఫ్ ఆస్టియోప్యాథిక్ మెడిసిన్ ఫౌండర్ & చైర్మన్‌గా, ఇండియన్ అమెరికన్ ఇంటర్నేషనల్ చాంబర్ ఆఫ్ కామర్స్ సీఈవోగా, అరిజోనాబోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ & ఫౌండింగ్ మెంబర్‌గా, అరిజోనా ఇన్నోవేషన్ & టెక్నాలజీ నెట్‌వర్కింగ్ (ఏజిటినెట్) ఎగ్జిక్యూటివ్ అడ్వైజర్‌గా, ఇండియా అసోసియేషన్ ఆఫ్ ఫీనిక్స్ గ్లోబల్ కొలాబరేషన్ చైర్‌గా వ్యవహరిస్తున్నారు. అమెరికన్ ఫిల్మ్ కన్వెన్షన్ ప్రెసిడెంట్‌గా, అరిజోనా తెలుగు అసోసియేషన్ ఏసిఏ, ఎచ్‌ఎమ్‌జీ, ఏజీ-సీఈవో వంటి సివిక్ సంస్థల్లో సభ్యుడిగా వ్యవహరిస్తూ సాంస్కృతిక సారథిగా ఉన్నారు. ఇండో-అమెరికన్ సమాజానికి కీలక ప్రతినిధిగా వ్యవహరిస్తున్న డాక్టర్ కొమ్మినేని భారత కాన్సుల్ జనరల్స్, రాయబారులతో దగ్గరగా పనిచేస్తూ, ద్వైపాక్షిక, సాంస్కృతిక సంబంధాల బలోపేతానికి కృషి చేస్తున్నారు. ఖండాంతరాలు దాటి క్షణం తీరికలేని బాధ్యతల్లో ఉన్నా పౌరాణిక కళను బతికించుకునేందుకు డాక్టర్ కొమ్మినేని పడుతున్న తపన నేటి తరం కళాకారులకు ఆదర్శం.









## అంతర్జాతీయ వేదికపై

# ఆంధ్రా వనిత చేతన గళం



యూఏఈ: సౌదీ అరేబియాలో జరిగిన ఓ అంతర్జాతీయ సదస్సులో ఆంధ్ర వనిత చేతనకు తన అభిప్రాయాలను పంచుకునే అరుదైన అవకాశం దక్కింది. విదేశాల్లో పనిచేసే భారతీయ కార్మికుల ఆరోగ్య భద్రతపై ఆమె ప్రసంగించారు.

ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధి రంగాల్లో చోటుచేసుకుంటున్న మార్పుల గురించి చర్చించడానికి ప్రపంచ కార్మిక మార్కెట్ సదస్సు (జీఎల్‌ఎంసీ) తాజాగా జరిగింది. ఇందులో వందకు పైగా దేశాల ప్రతినిధులు, అంతర్జాతీయ సంస్థలు, సౌదీ అరేబియా మంత్రులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. సత్యసాయి జిల్లా హిందూపూర్‌కు చెందిన చేతన జగదీశ్వరికి కూడా ఈ సదస్సులో ఓ ముఖ్య అంశంపై మాట్లాడే అవకాశం దక్కింది.

సౌదీ అరేబియా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఈ అంతర్జాతీయ సదస్సులో ప్రపంచ కార్మిక సంస్థ, ఐక్యరాజ్య సమితి, ప్రపంచ బ్యాంకు, ఐరోపా యూనియన్ తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. 'అధిక ఉష్ణోగ్రతల్లో, సరైన వసతులు, వెలుతురు, గాలి లేకుండా నివసించే కార్మికుల పరిరక్షణలో సామాజిక బాధ్యత' అంశంపై జరిగిన సదస్సులో తాను పాల్గొని ప్రభుత్వ అధికారులు, అంతర్జాతీయ ప్రతినిధుల సమక్షంలో మాట్లాడానని చేతన చెప్పారు.

కార్మికులు తమ ఉపాధి దేశం నుంచి మాతృదేశాలకు తిరిగి వెళ్ళిన తర్వాత సమగ్ర ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టే దిశగా సరిహద్దులకు అతీతంగా కృషి జరగాలని చేతన సూచించారు. అధిక ఉష్ణోగ్రత నుంచి కార్మికులను కాపాడే దిశగా ఇప్పటికే సౌదీ అరేబియా ప్రభుత్వం వేసవి కాలంలో బయట ఎండలో పని చేయడాన్ని నిషేధించిందన్నారు. తద్వారా ఈ దిశగా పురోగతి సాధిస్తున్నందుకు సౌదీ అరేబియాకు కృతజ్ఞతలు తెలిపారు.

సౌదీ అరేబియాలో క్రియాశీలక తెలుగు మహిళలలో ఒకరైన చేతన చాలా కాలంగా కుటుంబ సమేతంగా అక్కడే నివసిస్తున్నారు. వివిధ సమస్యలపై స్పందించే ఆమె సౌదీ అరేబియాలోని తెలుగు ప్రవాసీయుల సంస్థ సాటా సెంట్రల్‌లోనూ క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. చేతన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్నందుకు సాటా సెంట్రల్ అభినందించింది.

# ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే బడ్జెట్

## విశాఖ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు



విశాఖపట్టణం(చైతన్యరథం): కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్- మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్ అని విశాఖపశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పేర్కొన్నారు. ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర భవిష్యత్‌కు స్పష్టమైన దశను, దిశను చూపే విధంగా బడ్జెట్ను ప్రవేశపెట్టడం ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ను కూటమి ప్రభుత్వం రూపొందించారని అని ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చేలా బడుగు బలహీనవర్గాల అభివృద్ధే లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చింది అని పేర్కొన్నారు. అన్ని వర్గాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ కేటాయింపులు చేయించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, శాఖామంత్రికి అభినందనలు తెలిపారు. ఆర్థిక రాష్ట్ర అభివృద్దే లక్ష్యంగా ఎన్నడూలేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించడం అభినందనీయం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్నారు. గత ఏడాది బడ్జెట్లో రూ.300 కేటాయించి, మామిడి, ఉల్లి, కోకో, పొగాకు రైతులకు కేటాయింపులకు మించి రూ.1200 కోట్లతో ధరల స్థిరీకరణ నిధి కింద ఆదుకోవడం జరిగింది అని తెలిపారు. ఈ ఏడాది కూడా రూ.500 కోట్లు కేటాయించి రైతులకు అండగా నిలబడడం జరిగింది గత ప్రభుత్వం అయిదేళ్లలో ధరల స్థిరీకరణకు ఖర్చు చేసింది రూ.880 కోట్లు మాత్రమే అని, సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ ఏడాది బడ్జెట్లో రూ.18,224 కోట్లు కేటాయించడం జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే రూ.4 వేల కోట్లు అధికంగా కేటాయించడం జరిగింది, పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. గత ఏడాది బడ్జెట్లో రూ.2 వేల కోట్లు అని మీడియా సమావేశంలో గణబాబు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, శరగడం రాజశేఖర్, కూటమి నేతలు పాల్గొన్నారు.



గాజువాక శాసన సభ్యులు, టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు , శుభాన్ పెద్దకర్మ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు దివంగత ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్పష్టీకరణ

పాతపట్నం(చైతన్యరథం): ఎమ్మెల్యే కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బడ్జెట్‌పై ఎమ్మెల్యే మామిడి గోవిందరావు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంక్షేమం అభివృద్ధికి సమతుల్య ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, విద్య, వైద్యం, పంచాయతీరాజ్, మున్సిపల్ పరిపాలన తదితర రంగాలకు పెద్ద మొత్తంలో నిధులు కేటాయించడం ద్వారా సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిందన్నారు. బడ్జెట్‌లో రైతులకు, మహిళలకు, విద్యార్థులకు, బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు కొనసాగింపుతో పాటు కొత్త పథకాలకు కూడా నిధులు కేటాయించడం సంతోషకరమన్నారు. ఆరోగ్య రంగానికి భారీ కేటాయింపులు చేయడం ద్వారా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని చెప్పారు. అదేవిధంగా మౌలిక వసతుల అభివృద్ధి, రహదారులు, సాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం రంగాల్లో నిధులు పెంపు చేయడం రాష్ట్ర ప్రగతికి దోహదం చేస్తుందని వివరించారు. రాష్ట్ర వృద్ధిరేటు పెంపు, ఆర్థిక స్థిరీకరణకు అనుగుణంగా సమగ్ర బడ్జెట్ రూపొందించారని తెలిపారు. పేద, మధ్య తరగతి, రైతు, కార్మిక వర్గాల అభ్యున్నతే ఈ బడ్జెట్ ప్రధాన లక్ష్యమని, విజన్ 2047 దిశగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించే బడ్జెట్ ఇదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఐదు మండలాల పార్టీ అధ్యక్షులు, జడ్పిటిసి, పిఎసిఎస్ అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు, ప్రధానకార్యదర్శులు, వివిధ హోదాలో ఉన్న నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.




# అభివృద్ధి, సంక్షేమానికి సమతుల్యతనిచ్చే బడ్జెట్

## విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ ఏడాది బడ్జెట్ కేవలం అంకెలతో కూడిన పుస్తకం కాదని, ఇది కోట్లాది మంది ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఒక "విజన్ డాక్యుమెంట్" అని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు పేర్కొన్నారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశను చూపేలా ఈ బడ్జెట్ ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వ్యవసాయం, సాగునీటి రంగాలకు పెద్దపీట వేయడం ద్వారా రైతులకు అండగా నిలబడాలన్న ప్రభుత్వ చిత్తశుద్ధి స్పష్టమవుతోందన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ధరల స్థిరీకరణ నిధిని బలోపేతం చేసి, ఈ ఏడాది కూడా రైతులకు భరోసా కల్పించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల అభివృద్ధి లక్ష్యంగా నిధులు కేటాయించి, సామాజిక న్యాయానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని నిరూపించారు. పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చడమే లక్ష్యంగా గృహనిర్మాణ రంగానికి ప్రాధాన్యతనిచ్చారన్నారు. పాఠశాల విద్యకు, ఉన్నత విద్యకు నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా యువత భవిష్యత్తుకు బలమైన పునాది వేశారు. అలాగే ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేస్తూ పేద ప్రజలకు వైద్యం చేరువయ్యేలా చర్యలు తీసుకున్నారు. రాష్ట్ర మౌలిక వసతుల కల్పన కోసం మూలధన వ్యయాన్ని పెంచడం ద్వారా అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు నడిపిస్తున్నారు. గత ప్రభుత్వ ఆర్థిక అస్తవ్యస్తతను చక్కదిద్దుతూ, తక్కువ వడ్డీకే నిధులు సేకరిస్తూ ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తున్నారు. ఇప్పటికే వేల సంఖ్యలో ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన కూటమి ప్రభుత్వం, ఈ బడ్జెట్ ద్వారా మరిన్ని పెట్టుబడులను ఆకర్షించి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రణాళికలు రూపొందించింది. "విజన్ 2047" లక్ష్యంగా, ఆర్థిక క్రమశిక్షణతో కూడిన ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తుందని, బలహీనవర్గాల జీవన ప్రమాణాల్లో విప్లవాత్మక మార్పులు తీసుకువస్తుందని ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు ధీమా వ్యక్తం చేశారు.



# విశాఖనార్త్‌లో రూ.30.90 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం

## పాల్గొన్న జీవీఎంసీ మేయర్ పీలాతో కలిసి పాల్గొన్న విష్ణుకుమార్‌రాజు

విశాఖపట్నం (చైతన్యరథం): మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలోని నార్త్ జోన్ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం విస్తృతంగా నిధులు కేటాయించిందని ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే, బీజేపీ ఫ్లోర్ లీడర్ పి. విష్ణుకుమార్ రాజు తెలిపారు. ఆదివారం జీవీఎంసీ నార్త్ జోన్ పరిధిలోని మాధవధార మారియట్ జంక్షన్ నుంచి ఎన్జీఓఎస్ కాలనీ, నరసింహనగర్, ఏఎస్ఆర్ నగర్ ప్రాంతాల మీదుగా వెళ్లే సీతమ్మధార గిరి ప్రదక్షిణ రహదారిలో సుమారు రూ.30.90 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు, జీవీఎంసీ మేయర్ పీలా శ్రీనివాస్ రావుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విశాఖపట్నం అభివృద్ధిని ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంగా తీసుకుందని పేర్కొన్నారు. 2026. 27 ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో విశాఖను ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దేందుకు భారీ స్థాయిలో నిధులు కేటాయించారని తెలిపారు. ఉత్తర నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతామని, ఎక్కడా వెనక్కి తగ్గకుండా వచ్చే ఐదు సంవత్సరాలు అభివృద్ధి పథంలో నడిపించి ఉత్తర నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అన్నారు. నార్త్ జోన్ అభివృద్ధి కోసం నిరంతర కృషి చేస్తున్నామని, ఈ క్రమంలో మారియట్ హోటల్ జంక్షన్ నుంచి ఎన్జీఓ కాలనీ వరకు, నరసింహనగర్ జంక్షన్, ఏఎస్ఆర్ నగర్ ప్రాంతాల్లో కాలువలు, కల్వర్ట్ స్లాబులు, ఫుట్‌పాత్ టైల్స్, తారు రోడ్లు తదితర పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ పనులు పూర్తయ్యే సరికి స్థానిక ప్రజలకు ట్రాఫిక్ సౌలభ్యం మెరుగుపడడంతో పాటు మౌలిక వసతులు మరింత బలోపేతం అవుతాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కట్టుమూరి సతీష్, విశాఖ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పట్టాభి, 48వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత, 49వ వార్డు అల్లు శంకరరావు, 50వ వార్డు వి. ప్రసాద్, 14వ వార్డు అనిల్ కుమార్ రాజు, 51వ వార్డు రెయ్యి వెంకటరమణ, జీవీఎంసీ అధికారులు పద్మావతి, భరణి, సునీల్ అగర్వాల్, శ్యామల దీపిక, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నజీర్, జనసేన ఇంచార్జీ ఉషా కిరణ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సురేష్ బాబు, వార్డు అధ్యక్షులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎర్రన్న ప్రీమియర్ లీగ్ ప్రారంభం



నరసన్నపేట (చైతన్యరథం): మహాశివరాత్రి సందర్భంగా కీర్తిశేషులు మాజీ కేంద్ర మంత్రివర్యులు కింజరాపు యర్రన్నాయుడు జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించిన ప్రతిష్టాత్మక ఎర్రన్న ప్రీమియర్ లీగ్ సీజన్ 9 పోటీలు ఈ ఏడాది కూడా ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ కాలేజీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన డే అండ్ నైట్ మ్యాచ్‌ను నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన ముందుగా మాజీ కేంద్ర మంత్రి యర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం డే అండ్ నైట్ మ్యాచ్‌కు ఎంపికైన క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలియజేసి, క్రీడల ద్వారా యువత ఆరోగ్యవంతంగా, క్రమశిక్షణతో ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమాన్ని ఉత్సాహపరుస్తూ స్వయంగా బ్యాట్ పట్టి క్రికెట్ ఆడి మ్యాచ్‌ను ప్రారంభించారు.కూటమి నాయకులు, కార్యకర్తలు , యువత, క్రీడా అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై పోటీలకు తమ మద్దతు తెలిపారు. ప్రతి సంవత్సరం నిర్వహించే ఈ ఎర్రన్న ప్రీమియర్ లీగ్ యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, యర్రన్నాయుడు సేవలను స్మరించుకునే వేదికగా నిలుస్తోంది.స్థానికంగా నిర్వహించే ఈ పోటీలు గ్రామీణ యువత ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, ఇలాంటి కార్యక్రమాలకు తాము ఎల్లప్పుడూ సహకారం అందిస్తామని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి గారు తెలిపారు.కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో ప్రారంభమై క్రీడాకారులు, ప్రేక్షకుల హర్షధ్వానాలతో కొనసాగింది. కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు ఇతర ప్రజాప్రతినిధులు క్రీడాకారులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## స్నేహితుల జ్ఞాపకార్థం

# టోర్నమెంట్ నిర్వహించడం హర్షణీయం

### కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి

కావలి (చైతన్యరథం): స్నేహితుల జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం గొప్ప విషయమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి అన్నారు. కావలి జడ్పీ ఉన్నత పాఠశాల గ్రౌండ్‌లో ఆదివారం నిర్వహించిన ఏఏబీ మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఉత్కంఠభరితంగా సాగిన తుది పోరులో కావలి ఎఫ్ సీసీ జట్టుపై నెల్లూరు కేసీసీ జట్టు విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఫైనల్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి గారు హాజరై విజేతలకు ట్రోఫీలు, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విన్నర్, రన్నర్‌తో పాటు మూడవ, నాలుగవ స్థానాల్లో నిలిచిన జట్లకు కూడా బహుమతులు ప్రదానం చేశారు. అలాగే బెస్ట్ బ్యాట్స్‌మన్, బెస్ట్ బౌలర్, ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ వంటి వ్యక్తిగత ప్రతిభా పురస్కారాలను అందజేసి ఆటగాళ్లను అభినందించారు. టోర్నమెంట్ ప్రారంభం నుంచి ఫైనల్ వరకు క్రీడాకారులకు ప్రోత్సాహం అందిస్తూ సహాయ సహకారాలు అందించిన ఎమ్మెల్యేకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. క్రీడల ద్వారా యువతలో ఐక్యత, క్రమశిక్షణ పెరుగుతాయని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడలపై ఆసక్తి పెంచుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు ఎప్పుడూ తన పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

# బ్రహ్మా కుమారీస్ ఆధ్వర్యంలో మహా శివరాత్రి ప్రత్యేక పూజలు

### పాల్గొన్న వీఎమ్మార్డీ చైర్మన్ ప్రణవ్‌గోపాల్



విశాఖపట్టణం(చైతన్యరథం): మహా శివరాత్రి సందర్భంగా ఎండాడ దరి ప్రజా పిత బ్రహ్మా కుమారీస్ అధ్వర్యంలో నిర్వహించిన త్రిమూర్తి శివ జయంతి మహోత్సవంలో భాగంగా అభిషేక లింగ దర్శనం, సహస్ర లింగ దివ్య దర్శనం కార్యక్రమంలో వీఎమ్మార్డీ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ పాల్గొని పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన చిత్ర ప్రదర్శనను తిలకించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. బ్రహ్మా కుమారీస్ ప్రతినిది రామేశ్వరీ, సంఘ సేవకురాలు లక్ష్మీ భార్గవి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు సంస్థల కళాకారులు తమ నృత్య ప్రదర్శనలతో అలరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లయ కారకుడు శివుడికి ఎంతో ప్రీతికరమైన శివరాత్రి రోజున శివ ధ్యానంలో గడపాలని పేర్కొన్నారు. శివారాధనలో పాల్గొనటం నా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు. ఈ సందర్భంగా వీఎంఆర్డీ చైర్మన్ ప్రణవ్ గోపాల్‌ను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అలానే పలువురు కళాకారులను ఎవీ=ణూ చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ చేతుల మీదుగా సత్కరించారు. అనంతరం కైలాసగిరిపై ఉన్న మెహర్ బాబా దివ్య సమాజం అధ్వర్యంలో జరిగిన పూజాది కార్యక్రమంలో పాల్గొన్నారు. మహా శివునికి ఎంతో భక్తి తో పూజలు చేశారు. అనంతరం కైలాసగిరిపై ఉన్న కైలాసనాథుని ఆలయంతో జరిగిన శివరాత్రి మహోత్సవంలో పాల్గొని, కైలసనాధునికి అభిషేకం జరిపారు. అనంతరం ఎంవీపీ కాలనీ సెక్టార్ 1 లోని బ్రహ్మా కుమారీస్ అధ్వర్యంలో నిర్వహించిన శివరాత్రి మహోత్సవంలో పాల్గొని శివుడికి పూజలు జరిపారు. రామాటాకీస్ దరి వినాయక నగర్ కాశీ విశ్వేశ్వర స్వామి సేవా సంఘం అధ్వర్థంలో శివాలయంలో పూజాది కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శివుడు ఆరాధనలో పాల్గొని అభిషేకం జరిపారు. ఆలయ ప్రతినిధులు చైర్మన్ ఎంవీ ప్రణవ్ గోపాల్‌ను ఘనంగా సత్కరించారు.

# మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

### జెండర్ రిసోర్స్ సెంటర్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే కూన రవికుమార్

ఆముదాలవలస, (చైతన్యరథం): నియోజకవర్గంలో మహిళల సాధికారత దిశగా మరో కీలక ముందడుగు పడింది. ఆముదాలవలస శాసనసభ్యులు రాష్ట్ర పీయూసీ చైర్మన్ కూన రవికుమార్ ఆదివారం జెండర్ రిసోర్స్ సెంటర్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూన రవికుమార్ మాట్లాడుతూ మహిళలు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుంటే ఆర్థికంగా సామాజికంగా ఉన్నతమైన స్థానంలో ఉండగలరని పేర్కొన్నారు. "మహిళలే ఆర్జించగలరు, అభివృద్ధి చెందగలరు, సమాజానికి నాయకత్వం వహించగలరు. అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఆ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం మహిళల చేతుల్లోనే ఉంది" అని ఆయన అన్నారు. జెండర్ రిసోర్స్ సెంటర్ ద్వారా మహిళలకు శిక్షణా కార్యక్రమాలు, నైపుణ్యాభివృద్ధి తరగతులు, స్వయం ఉపాధి మార్గదర్శకత్వం, న్యాయ, సామాజిక అవగాహన సేవలు అందుతాయని తెలిపారు. ఈ కేంద్రం మహిళలకు మార్గనిర్దేశక వేదికగా నిలిచి, వారి సామాజిక, ఆర్థిక పురోగతికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాన అవకాశాలు సృష్టించడం కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, మహిళల అభివృద్ధి ద్వారానే సమాజ అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, భవిష్యత్తులో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం మహిళలలో కొత్త ఉత్సాహాన్ని నింపింది. స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి ముఖ్య నాయకులు, డిఆర్డిఏ అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# సుందరమైన నగరంగా నెల్లూరు

### ఇళ్ల పట్టాలు అందజేసిన మంత్రి డాక్టర్ నారాయణ వెల్లడి

నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు గోమతీ నగర్ క్యాంపు కార్యాలయంలో ఆదివారం సతీమణి రమాదేవితో కలిసి మంత్రి నారాయణ నిర్వహించిన సేవా కార్యక్రమం ఆదర్శంగా నిలిచింది. 17 మంది లబ్ధిదారులకు రూ. 17,28,220 విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను, 101 మంది వీధి వ్యాపారులకు ఉపాధి కోసం తోపుడు బండ్లను, 17 మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఏడాదిన్నర కాలంలో నెల్లూరు సిటీ నియోజకవర్గంలో 325 మందికి రూ. 3.32 కోట్లకు పైగా వైద్య సహాయం, 675 మందికి తోపుడు బండ్లు అందజేసిన మంత్రి, ఎన్నికల సమయంలో అద్దె బండ్లతో ఇబ్బంది పడుతున్న వ్యాపారులకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ ఈ నిరంతర పంపిణీ చేపడుతున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు మానసపుత్రిక పీ4 విధానంతో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నామని, భగత్ సింగ్ కాలనీ వాసుల 30 ఏళ్ల కలను నెరవేర్చి 1,400 మందికి శాశ్వత పట్టాలు మంజూరు చేయించడమే కాకుండా, నగరం మొత్తంలో 5 వేల మందికి పట్టాలు ఇవ్వడమే తన లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. నెల్లూరును ముంపు నుండి తప్పించేందుకు కాలువల ఆధునీకరణ చేస్తూ, గత ప్రభుత్వ అవకతవకలను సరిదిద్ది నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రూప్ కుమార్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ తాళ్ళపాక అనురాధ, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, మాజీ జెడ్పిటీసీ విజేతా రెడ్డి, క్లస్టర్ ఇన్చార్గులు, డివిజన్ ప్రెసిడెంట్లు, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.



# శ్రీశైలంలో ప్రభోత్సవం, నందివాహన సేవ

శైలం, (చైతన్యరథం): మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైల క్షేత్రంలోని ప్రధాన వీధిలో గంగాధర మండపం వద్ద అర్చకులు స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రభోత్సవాన్ని ప్రారంభించారు. రంగురంగుల పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించిన ప్రభపై ఆదిదంపతులు ఊరేగుతుండగా, భక్తులు శివనామ స్మరణతో పులకించిపోయారు. అనంతరం అక్కమహాదేవి అలంకార మండపంలో శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామివార్లకు నందివాహన సేవను శాస్త్రోక్తంగా నిర్వహించారు. నందివాహనంపై కొలువుదీరిన స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. క్షేత్రంలోని ప్రధాన వీధులన్నీ 'ఓం నమః శివాయ' మంత్రంతో మారుమోగిపోయాయి. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.






# రాష్ట్ర ప్రగతి, ప్రజల ఆకాంక్షల సాకారం

### బడ్జెట్‌పై ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పందన

పెనమలూరు(చైతన్యరథం): పెనమలూరు నియోజకవర్గం పోరంకి తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో శనివారం అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో అంశాల పట్ల ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పందించారు. పూర్తిగా ప్రజల ఆకాంక్షలు, రాష్ట్ర ప్రగతికి అద్దంపట్టేలా కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆధ్వర్యంలో రూపొందించడం అభినందనీయం అన్నారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి, సంక్షేమంతో పాటు అమరావతి, పోలవరం, పేదలందరికీ ఇల్లు, వ్యవసాయం, సాగునీరు, పరిశ్రమలు యువతకు భవిష్యత్తు సంబంధించి ప్రతి విభాగంలో సమగ్ర అభివృద్ధి ఉండేలా ప్రభుత్వం ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రజలకు ఉపయోగంగా ఉంటుందని, విజన్ 2047 సాకారం దిశగా భారతదేశంలో ఆంధ్రప్రదేశ్ ప్రత్యేకతను చాటేలా ప్రణాళికలు రూపొందించారని ఎమ్మెల్యే బోడే ప్రసాద్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాలకు ఆశాజనకంగా రాష్ట్ర బడ్జెట్

### కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి



విజయవాడ, (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 2026 27 బడ్జెట్ అభివృద్ధి సంక్షేమ భవిష్యత్తుకు సూచకగా ఉందని.. కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో మార్పుకు ఈ బడ్జెట్ దోహదపడుతుందని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు స్పష్టమైన దిశా దశ చూపే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలో బడ్జెట్ను ప్రవేశ పెట్టడం జరిగింది అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్య, వైద్యం, టూరిజం, పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్ను ప్రవేశ పెట్టడం హర్షదాయకమన్నారు. ఈ బడ్జెట్ లో ఎస్సీ, ఎస్టీ మైనార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అన్ని వర్గాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రూ. 3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవులను అభినందించాల్సిందేనన్నారు. రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా ఎన్నడూ లేని విధంగా మూలధన వ్యయానికి రూ. 53915 కోట్లు కేటాయించడం, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ. 13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అద్దం పడుతుందన్నారు. సాగునీటి ప్రాజెక్టులను శరవేగంతో పూర్తి చేయాలని లక్ష్యంతో ఈ ఏడాది బడ్జెట్లో 4వేల కోట్లు అదనంగా కేటాయించడం జరిగిందన్నారు. బీసీల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా రూ.51,021 కోట్లు, ఎస్సీ సంక్షేమం కోసం రూ.20644 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ.9190 కోట్లు, మైనార్టీ సంక్షేమం కోసం రూ.6,090 కోట్లు, మహిళా, శిశు , వికలాంగుల సంక్షేమానికి రూ.4582 కోట్లు, మొత్తం సంక్షేమానికి రూ. 91527 కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇంత భారీగా సంక్షేమానికి నిధులు కేటాయించిన దాఖలు లేవన్నారు. ప్రతి ఏడాదికి మార్పు వచ్చేలా అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి చోటుచేసుకునేలా బలహీన వర్గాల జీవన ప్రమాణంలో మార్పు జరిగేలా బడ్జెట్ను రూపొందించడం జరిగిందన్నారు. విజన్ 20 47 లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపేందుకు పూర్తి స్థాయిలో దోహద పడుతుందని గురుమూర్తి అన్నారు.

# బడ్జెట్‌లో మైనార్టీలకు పెద్దపీట

### టీడీపీ రాష్ట్ర మైనారిటీ కార్యదర్శి షేక్ మహమ్మద్ నూర్



విజయవాడ, (చైతన్యరథం): బడ్జెట్లో మైనార్టీలక్షేమానికి 6, 090కోట్లు రూపాయలు కేటాయించడంపై రాష్ట్ర మైనార్టీలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మహమ్మద్ నూర్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎంతగానో ఆలోచిస్తున్నదని దానికి నిదర్శనం శనివారం బడ్జెట్లో మైనారిటీలకు అధిక ప్రాధాన్యత కల్పించడమేనని అన్నారు. హజ్ యాత్రికులకు విజయవాడ నుండి హజ్ యాత్రకు వెళ్లే వారికి ఒక్కొక్కరికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సహాయం, ఇతరత్రా హజ్ యాత్ర నిర్వహణ ఖర్చులకోసం హజ్ కమిటీకి 6.97 కోట్లు, మైనారిటీలకు వివిధ పోటీ పరీక్షలకు కోచింగ్ కల్పించడానికి సీఈడీ ఏం కు 3.97 కోట్లు ఉర్దూ అకాడమీకి రూ 7.83 కోట్లు ఉర్దూ ఘర్, షాదీ ఖానా ల నిర్మాణానికి రూ 2.85 కోట్లు ఇమామ్ మౌజమ్ గౌరవ వేతనాలకు రూ 90 కోట్ల కేటాయించారని మహమ్మద్ నూర్ తెలిపారు. మైనార్టీ సబ్ ప్లాన్ అమలు కింద రూ 313 3కోట్లు మైనారిటీ సంక్షేమం కోసం రూ. 2957 కోట్లు మొత్తం కలిపి రూ 6090 కోట్ల రూపాయలు బడ్జెట్ లో కేటాయించడం మైనార్టీల జీవితాల్లో వెలుగులు నింపడమే అని మహమ్మద్ నూర్ తెలిపారు.

# సీఎం చంద్రబాబు విజనరీ ముఖచిత్రం

### బడ్జెట్‌పై పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ విశ్లేషణ

పెదకూరపాడు (చైతన్యరథం): కూటమి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన కేవలం గణాంకాల పుస్తకం కాదని కోట్లాది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్ అని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం, భవిష్యత్ దృష్టి సమగ్ర బ్లూప్రింట్‌గా రూపుదిద్దుకున్న రూ.3,32,205 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఇది రాష్ట్ర ప్రగతి కోసం రూపొందించిన బడ్జెట్ అన్నారు. రాష్ట్ర భవిష్యత్తుకు స్పష్టమైన దిశ, దశను చూపే విధంగా కూటమి ప్రభుత్వం ఈ బడ్జెట్ ఉందన్నారు. మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించడం రాష్ట్ర అభివృద్ధి పట్ల ప్రభుత్వ కట్టుబాటును చాటుతోందన్నారు.వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వ చిత్తశుద్ధికి అద్దం పడుతోందన్నారు.గత ఏడాది ధరల స్థిరీకరణ నిధి కింద రూ.1200 కోట్లు ఖర్చు చేసి రైతులకు అండగా నిలిచిన ప్రభుత్వం, ఈ ఏడాది కూడా రూ.500 కోట్లు కేటాయించడం అభినందనీయమన్నారు.గత ప్రభుత్వం ఐదేళ్లలో ఖర్చు చేసినది కేవలం రూ.880 కోట్లు మాత్రమేనన్నారు. సాగునీటి ప్రాజెక్టులకు రూ.18,224 కోట్లు కేటాయించడం ద్వారా వ్యవసాయ రంగానికి మరింత బలం చేకూరుతుందన్నారు.పేదవారి సొంతింటి కల నెరవేర్చేందుకు గృహనిర్మాణానికి రూ.6,357 కోట్లు కేటాయించడం గొప్ప నిర్ణయమన్నారు.సంక్షేమానికి ఈ ఏడాది రూ.53,190 కోట్లు, మొత్తం సంక్షేమానికి రూ.91,527 కోట్లు కేటాయించడం చరిత్రాత్మకమన్నారు.బీసీలకు రూ.51,021 కోట్లు, ఎస్సీలకు రూ.20,644 కోట్లు, ఎస్టీలకు రూ.9,190 కోట్లు, మైనారిటీలకు రూ.6,090 కోట్లు కేటాయించడం సమగ్రాభివృద్ధికి నిదర్శనమన్నారు.పాఠశాల



విద్యకు రూ.32,308 కోట్లు, వైద్యరంగానికి రూ.19,306 కోట్లు, పంచాయితీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు కేటాయించడం గ్రామీణాభివృద్ధికి పునాది వేస్తుందన్నారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ.27,719 కోట్లు కేటాయించడం ద్వారా వృద్ధులు, వికలాంగులకు భరోసా కల్పించారన్నారు.ప్రతి ఏడాది స్పష్టమైన మార్పు కనిపించేలా, బలహీన వర్గాల జీవన ప్రమాణాలు మెరుగుపడేలా, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా రూపొందించిన ఈ బడ్జెట్ విజన్ 2047 లక్ష్య సాధనకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, వ్యవసాయం, విద్య, వైద్యం, పారిశ్రామిక రంగాలను సమన్వయం చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించే ఈ చారిత్రాత్మక బడ్జెట్‌కు ప్రతి ఒక్కరి మద్దతు ఉండాలన్నారు.

# వేయి మునులు తపస్సు చేసిన క్షేత్రం యనమలకుదురు

### మహాశివరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే బోడే ప్రసాద్

పెనమలూరు (చైతన్యరథం): పెనమలూరు నియోజకవర్గం యనమలకుదురు శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ కుటుంబసమేతంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వేయిమంది మునులు తపస్సు చేసిన ప్రదేశం కావడం వల్ల వేయిమునులకుదురు అనేవారని, కాలక్రమంలో యనమలకుదురు గ్రామంగా ప్రాచుర్యం పొందిందని ఎమ్మెల్యేప్రసాద్ వివరించారు. యనమలకుదురు గ్రామంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయం రాష్ట్ర వ్యాప్తంగా విశిష్టత కలిగి మహాశివరాత్రి సమయంలో లక్షలాదిమంది భక్తులకు ఆశీస్సులు అందచేసేలా ఏర్పాట్లు అభినందనీయం అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పరమేశ్వరునికి కుటుంబసమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రజలందరూ సంతోషంగా ఉండాలనీ, పెనమలూరు నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి వేగంగా జరిగేలా కోరుకున్నామని వెల్లడించారు.



# కార్యకర్త కష్టంలో కొండంత అండ

## అగ్నిప్రమాద బాధితులకు సాయం చేసిన మంత్రి నారాయణ



నెల్లూరు(చైతన్యరథం): 44వ డివిజన్‌లో అగ్నిప్రమాద బాధితులకు మంత్రి నారాయణ అండగా నిలిచారు; మూడు రోజుల క్రితం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కోల్పోయిన టీడీపీ మహిళా కార్యకర్త షాహీనా నివాసానికి వెళ్లిన మంత్రి, ఆమె కుటుంబాన్ని పరామర్శించి తక్షణ సహాయం కింద తన సొంత నిధుల నుండి రూ. 50,000 అందజేశారు. కేవలం ఆర్థిక సాయంతోనే ఆగకుండా, దగ్ధమైన ఇంటిని పునరుద్ధరించే బాధ్యతను గ్రూప్ కన్స్ట్రక్షన్ సంస్థకు అప్పగించారు. మూడు రోజుల్లోనే ఇంటిని మునుపటి కంటే మెరుగ్గా రిపేర్ చేయించి బాధితులకు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆపదలో ఉన్న కార్యకర్తకు కొండంత అండగా నిలిచిన మంత్రి నారాయణపై స్థానిక డివిజన్ వాసులు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, నగర అధ్యక్షుడు మామిడాల మధు, డిప్యూటీ మేయర్ తహసీన్ ఇంతియాజ్, 44వ డివిజన్ అధ్యక్షుడు ఏడుకొండలు, ఇంచార్జి హరి, అశోక్, యానాది రెడ్డి, టీడీపీ ముఖ్యనేతలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పెనుకొండ అభివృద్ధి పథంలో మరో ముందడుగు

## మంత్రి సవిత చేతుల మీదుగా సెంట్రల్ లైటింగ్ ప్రారంభం

పెనుకొండ(చైతన్యరథం): పెనుకొండ నగర పంచాయతీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం భారీ ఎత్తున అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ఆదివారం రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత, జౌళి శాఖల మంత్రి సవిత గారు పెనుకొండలో రూ. 1 కోటి 40 లక్షల వ్యయంతో నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించారు. వై--జంక్షన్ నుంచి ఆర్టీసీ డిపో వరకు రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన ఈ వెలుగులు పట్టణానికి కొత్త శోభను తీసుకువచ్చాయి. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందన్నారు. ముఖ్యంగా రాయలసీమలో అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. గతంలో రాయలసీమ నుంచి ముఖ్యమంత్రి ఉన్నప్పటికీ ప్రాంత అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వలేదన్నారు. అతి తక్కువ కాలంలో కృష్ణా జలాలను 720 కిలోమీటర్ల దూరంలోని కుప్పంకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబుదేనన్నారు. పెనుకొండ పట్టణంలో గతంలో జరగని అభివృద్ధి పనులు చేపట్టామని మంత్రి పేర్కొన్నారు శివ మెస్ నుంచి రైల్వే స్టేషన్ వరకు సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణం. కోనాపురంలో బోరు, పైప్‌లైన్ల ఏర్పాటు ద్వారా తాగునీటి సరఫరా మెరుగుదల. రూ. 61 లక్షలతో అన్నా క్యాంటీన్ నిర్మాణం, ఓపెన్ జిమ్ ఏర్పాటు, కాలేజీ గ్రౌండ్ అభివృద్ధి ఇస్కాన్ సహకారంతో రూ. 454 కోట్ల వ్యయంతో కొండపై, కొండ కింద భారీ పర్యాటక అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. రూ. 4 కోట్లతో నగర వనాల ఏర్పాటు. అమృత్ పథకం కింద రూ. 100 కోట్లతో ఇంటింటికీ తాగునీరు అందించే పనులు చేపడుతున్నామని చెప్పారు. అలాగే రూ. 20 కోట్లతో సీసీ రోడ్లకు ప్రతిపాదనలు పంపి, త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్, ఆహుడా చైర్మన్ టీసీ వరుణ్, జాయింట్ కలెక్టర్ సి. విష్ణు చరణ్, మున్సిపాలిటీ అధికారులు, నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘటిక సిద్ధేశ్వరంలో అభిషేకాలు

## నిర్వహించిన ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్



సీతారాంపురం(చైతన్యరథం): మహా శివుని ఆశీస్సులు అందరికీ ఉండాలని, శివునికి అత్యంత ప్రీతికరమైన రోజు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదివారం ఘటిక సిద్దేశ్వరం లో శివలింగానికి అభిషేకాలు నిర్వహించి, అన్నపూర్ణాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివరాత్రి జాగారానికి వచ్చే భక్తులకు చేసిన ఏర్పాట్లు పట్ల ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా అన్న ప్రసాదాలు వడ్డించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, శాంతి భద్రతలను పోలీసులు పరిరక్షించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీతారాంపురం, ఉదయగిరి, దుత్తలూరు, వింజమూరు నాయకులు పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి శివపార్వతుల కరుణాకటాక్ష్యాలు కురిపించాలని వేడుకున్నారు.



రామతీర్థం కొండపైన శిఖరా జ్యోతి వెలిగించే కార్యక్రమంలో ఎంపీ కలిశెట్టి, నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగ మాధవితో కలిసి పాలొన్నారు

# మత్తు పదార్థాల దుష్పరిణామాలపై అవగాహన అవసరం

## ఏపీ ఎన్‌టీఎస్ డైరెక్టర్ అక్కిలి నాగేంద్రబాబు






రాజంపేట(చైతన్యరథం): ఏపీ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నలందా విద్యాసంస్థలలో "ఆల్కహాల్ అవేర్‌నెస్, రెస్పాన్సిబుల్ ఎడ్యుకేషన్" పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్‌టీఎస్ డైరెక్టర్ అక్కిలి నాగేంద్ర బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించడం ప్రస్తుత పరిస్థితుల్లో అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి, ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులో నలందా స్కూల్ ప్రిన్సిపాల్ సుబ్బారాయుడు, హెడ్‌మాస్టర్ వెంకట సుబ్బయ్య, మధురిమ, అబ్కారీ శాఖ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండి, సమాజానికి ఆదర్శంగా నిలవాలని సూచిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# అనంతపురంలో 18 వేల బాన లింగాలకు అభిషేకం

రాయలసీమ(చైతన్యరథం): అనంతపురంలో శివరాత్రి వేడుకలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. 20 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన శివ మహోత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఉజ్జయినిలోని నర్మదా నది నుండి సేకరించిన 18,000 బాన లింగాలను ఇక్కడ ప్రతిష్టించారు. భక్తులందరికీ ఈ లింగాలకు అభిషేకం చేసుకునే అరుదైన అవకాశాన్ని కల్పించారు.

ఏపీఐఐసీ డైరెక్టర్ చల్లా లక్ష్మీ ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో భక్తులకు బాన లింగంతో పాటు అభిషేకం కిట్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. అరుణాచలం నుండి తీసుకొచ్చిన శివపార్వతుల ఉత్సవ విగ్రహాలకు రేపు ఉదయం వరకూ కళ్యాణోత్సవం, రుద్ర హోమం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

### శ్రీ సత్యసాయి జిల్లాలో..

ప్రపంచ ప్రసిద్ధి చెందిన తిమ్మమ్మ మర్రిమాను క్షేత్రంలో శివరాత్రి వేడుకలు అంగరంగ వైభవంగా సాగుతున్నాయి. ఇక్కడ ఉన్న శివాలయంలో భక్తుల జాగారం కోసం ఈశా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరిస్తున్నాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పర్యవేక్షణలో భారీ ఏర్పాట్లు చేశారు. మర్రిమాను నీడలో వేలాది మంది భక్తులు జాగారం చేస్తున్నారు. అన్ని క్షేత్రాల్లోనూ తొక్కిసలాట జరగకుండా వాలంటీర్ వ్యవస్థ, పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహిస్తున్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజ సాధనకు సహకరించాలి

### చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పిలుపు




పెనుకొండ(చైతన్యరథం): పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి సవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులకు మంత్రి పౌష్టిక ఆహార కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ మాట్లాడుతూ, క్షయ వ్యాధి పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రభుత్వం ఉచితంగా పరీక్షలు, మందులు అందిస్తున్నదని తెలిపారు. రోగులు నిర్దేశించిన కాలం పాటు మందులు క్రమం తప్పకుండా తీసుకుంటే పూర్తిగా కోలుకోవచ్చని సూచించారు. సరైన పోషకాహారం, పరిశుభ్రత, వైద్యుల సూచనలు పాటించడం ద్వారా క్షయ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చని, ఇతర ఖర్చులకోసం ప్రభుత్వమే ప్రతినెల 1000 రూపాయలు అందజేస్తుందని మంత్రి సవిత తెలిపారు. ప్రభుత్వం క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతోందని, ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకొని సమాజాన్ని ఆరోగ్యవంతంగా మార్చడంలో భాగస్వాములు కావాలని మంత్రి పిలుపునిచ్చారు. వైద్య సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు రోగులు పాల్గొన్నారు.

# కొత్త బడ్జెట్‌తో హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమ

### కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వెల్లడి



కళ్యాణదుర్గం (చైతన్యరథం): రాష్ట్ర బడ్జెట్ ఎంతో పారదర్శకంగా రైతులు అన్ని సామాజిక వర్గాలకు అనుకూలంగా ఉందని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తెలిపారు. రాయలసీమ గ్లోబల్ హార్టీకల్చర్ హబ్‌కు రూ.30వేల కోట్లు కేటాయింపుల గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. దీని వల్ల అనంతపురం జిల్లాకు అత్యధికంగా మేలు చేకూరే అవకాశం ఉందన్నారు. జిల్లాలో హార్టికల్చర్ పంటలు ఎక్కువగా సాగవుతున్నాయని.. ఇలాంటి పరిస్థితుల్లో ఈ కేటాయింపుల ద్వారా రైతులకు పెద్ద ఎత్తున మేలు జరిగే అవకాశం ఉందన్నారు. ఇక్కడి నుంచి ఎగుమతులు, పండ్ల ఆధారిత పరిశ్రమల స్థాపనకు అవకాశం ఉందన్నారు. మరోవైపు వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం కూడా మంచి పరిణామం అన్నారు. దీని ద్వారా వ్యవసాయాభివృద్ధికి దోహదం కానుందన్నారు. పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు కేటాయింపుల వల్ల గ్రామీణాభివృద్ధికి పెద్ద పీట వేసినట్లయిందన్నారు. గ్రామాల్లో అభివృద్ధి మరింత వేగం పుంజుకునే అవకాశం ఉందన్నారు. జల వనరుల శాఖకు రూ.18,224 కోట్లు కేటాయించడం వల్ల ప్రధాన ప్రాజెక్టులు దాదాపు పూర్తి చేసే పరిస్థితి ఉందన్నారు. గృహ నిర్మాణ శాఖకు రూ.6357 కోట్లు కేటాయింపుతో ఈ ఏడాది ఇళ్ల నిర్మాణాలు వేగవంతంగా సాగుతాయన్నారు. జల్ జీవన్‌కు రూ.4,000 కోట్లు కేటాయింపులు, మరోవైపు సంక్షేమ పథకాలకు ఎక్కడా తగ్గకుండా అభివృద్ధికి సమానంగా నిధులు కేటాయింపులు జరిగాయని.. మొత్తంగా ఇది ప్రజారంజక బడ్జెట్ అని జిల్లా రైతాంగాన్ని ఆదుకునేలా అన్ని రంగాలకు నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, ఆర్థిక శాఖమంత్రి పయ్యావుల కేశవ్‌కి కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు వెల్లడించారు.

# ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

పాడేరు, చైతన్యరథం): జిల్లాలోని శివాలయాలు ఆదివారం భక్తులతో కిటకిటలాడాయి. మహాశివరాత్రి సందర్భంగా వేకువజాము నుంచే భక్తులు స్వామివారి దర్శనానికి బారులుతీరారు. మత్స్యగుండంలోని మత్స్యలింగేశ్వరస్వామి దర్శనానికి భక్తులు పోటెత్తారు. ఐటీడీఏ పీవో శ్రీపూజ, మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి, అధికారులు స్వామివారిని దర్శించుకున్నారు. పాడేరులోని ఉమానీలకంఠేశ్వరస్వామి సమేత రాజరాజేశ్వరి ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. పాడేరులోని స్వయం భూ లింగేశ్వరస్వామి, త్రిముఖ లింగేశ్వరస్వామి ఆలయాలతో పాటు వంతాడపల్లి, నక్కలపుట్టు, వర్తనాపల్లి తదితర గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కొయ్యూరులోని భ్రమరాంబిక సహిత మల్లికార్జున స్వామి ఆలయం, చింతపల్లి మండలంలోని అంతర్ల, చిలకలమామిడి, బౌడ శివాలయాలు, జీకేవీధి మండలం సీలేరు, ధారకొండల్లో రాత్రి లింగోద్భవ కాలంలో ఏకాదశ రుద్రాభిషేకాలు, రుద్ర హోమం నిర్వహించారు. అరకులోయలోని శివాలయం, డుంబ్రిగుడ మండలంలోని డుంబ్రిగుడ, కించుమండ, కురిడి శివాలయాలు, ముంచంగిపుట్టు మండల కేంద్రంతో పాటు దారెల, చెరువుపాకల, దేగలపుట్టు, జోలాపుట్టు తదితర ప్రాంతాల్లో గల శివాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# ఇది ప్రగతి సాధక ప్రజా బడ్జెట్

### కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి




జమ్మలమడుగు(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంచి ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026-27 బడ్జెట్‌పై మీడియా సమావేశం జరిగింది. కడప జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చదిపిరాళ్ల భూపేష్ సుబ్బరామిరెడ్డి మాట్లాడుతూ కోట్లాదిమంది ప్రజల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విజన్ డాక్యుమెంట్‌గా మాటల కోసం కాకుండా ప్రగతి కోసం ఏర్పాటు చేసిన బడ్జెట్ అని పేర్కొన్నారు. రాష్ట్ర భవిష్యత్తు స్పష్టమైన దశను, దిశను చూపే విధంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారన్నారు. ప్రజల ఆశలకు, ఆకాంక్షలకు అనుగుణంగా బడ్జెట్ను కూటమి ప్రభుత్వం రూపొందించడం జరిగింది. ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు వచ్చేలా ఈ బడ్జెట్ ఉంది. బడుగు బలహీనవర్గాల అభివృద్ధి లక్ష్యంగా వ్యవసాయం, పారిశ్రామిక, సాగునీటి, విద్యా, వైద్యం, టూరిజం పంచాయతీరాజ్, మహిళా సంక్షేమం రంగాలను బలోపేతం చేసే విధంగా ఈ బడ్జెట్ను ప్రవేశపెట్టారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చింది. అన్ని వర్గాల సమగ్రామభివృద్ధే లక్ష్యంగా రూ.3,32,205 కోట్లతో బడ్జెట్ ప్రవేశపెట్టిన గౌరవ ముఖ్యమంత్రి గారిని, గౌరవ ఆర్థిక శాఖామంత్రి గారిని అభినందిస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా ఎన్నడులేని విధంగా మూలధన వ్యయానికి రూ.53,915 కోట్లు కేటాయించడం అభినందనీయం. వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.13,598 కోట్లు కేటాయించడం రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి అర్థం పడుతుంది. గత ప్రభుత్వం ఐదేళ్లలో ధరల స్థిరీకరణకు ఖర్చు చేసింది రూ.880 కోట్లు మాత్రమే. సాగునీటి ప్రాజెక్టులను శరవేగంగా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తుంది. ఈ ఏడాది బడ్జెట్లో రూ.18,224 కోట్లు కేటాయించడం జరిగింది. గత ఏడాదితో పోల్చుకుంటే రూ.4 వేల కోట్లు అధికంగా కేటాయించడం జరిగింది. పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోంది. గత ఏడాది బడ్జెట్లో రూ.2 వేల కోట్లు కేటాయిస్తే ఈ ఏడాది రూ.6,357 కోట్లు కేటాయించారన్నారు. సంక్షేమానికి గత ఏడాది రూ.41,726 కోట్లు కేటాయించగా, ఈ ఏడాది రూ. 53,190 కోట్లు కేటాయింపు జరిగిందన్నారు. అన్ని వర్గాల సమగ్ర సంక్షేమానికి పునాది వేసేలా నిధులు కేటాయించడం జరిగింది. బీసీల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా రూ. 51, 0210 కోట్లు, ఎస్టీ సంక్షేమం కోసం రూ. 9190 కోట్లు, మైనారిటీ సంక్షేమం కోసం రూ.6,090 కోట్లు, మహిళ, శిశు, వికలాంగుల సంక్షేమానికి రూ.4,582 కోట్లు, మొత్తం సంక్షేమానికి రూ.91,527 కోట్లు కేటాయించడం జరిగింది. గతంలో ఏ ప్రభుత్వం ఇంత భారీగా సంక్షేమానికి నిధులు కేటాయించిన దాఖలాలు లేవన్నారు. ఈడబ్ల్యూఎస్ సంక్షేమానికి రూ .10, 669 కోట్లు, సాంఘిక సంక్షేమానికి రూ. 11,118 కోట్లు కేటాయించారన్నారు. పాఠశాల విద్యకు రూ.32,38 కోట్లు కేటాయించడం విద్యారంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ప్రాధాన్యతకు అర్థం పడుతోందన్నారు. మౌలిక వసతులు కల్పనకు రూ.1500 కోట్లు ఉన్నత విద్యకు 2567 కోట్లు నైపుణ్యాభివృద్ధికి రూ.1232 కోట్లు, ఎన్టీఆర్ భరోసా పింఛన్‌కు రూ.27,719 కోట్లు, పంచాయతీరాజ్ శాఖకు రూ.22,942 కోట్లు కేటాయించారన్నారు. వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ రూ.11 వేల కోట్లు ప్రభుత్వమే ఇస్తుందన్నారు. గృహనిర్మాణ శాఖకు రూ.6,357 కోట్లు, వైద్యశాఖకు రూ.19,306 కోట్లు, పౌర సరఫరాలకు రూ.3821 కోట్లు, ఆరోగ్య రంగానికి రూ.1936 కోట్లు, అన్నదాత సుఖీభవ పథకానికి రూ.6600 కోట్లు కేటాయించారన్నారు. గత ప్రభుత్వం 12.3 శాతంవడ్డీతో అప్పులు చేయగా, కూటమి ప్రభుత్వం దానిని 9 శాతానికి తగ్గించిందన్నారు. కూటమి ప్రభుత్వం వివిధ కేటగిరీలో 30,607 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిందన్నారు. ప్రతి ఏడాదికి మార్పు వచ్చేలా అన్ని రంగాలలో గణనీయమైన అభివృద్ధి చోటు చేసుకునేలా బలహీన వర్గాల జీవన ప్రమాణాల్లో మార్పు జరిగేలా బడ్జెట్ రూపొందించారన్నారు. విజన్ 2047 లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ వ్యవసాయం, సాగునీటి రంగం, విద్య, వైద్య రంగాలను బలోపేతం చేస్తూ యువతకు ఉపాధినిచ్చే పెట్టుబడులను ఆకర్షిస్తూ బడ్జెట్ రూపొందించిన ప్రభుత్వాన్ని మరోసారి అభినందిస్తూ ఈ బడ్జెట్ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు దోహదపడుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ నాగేశ్వర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# నేటి నుంచి ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో

## ప్రారంభించనున్న ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: కృత్రిమ మేధ రంగంలో భారత్‌ను ప్రపంచ అగ్రగామిగా నిలిపే దిశగా మరో భారీ అడుగు పడనుంది. సోమవారం సాయంత్రం 5 గంటలకు న్యూఢిల్లీలోని ప్రఖ్యాత భారత్ మండపంలో ప్రధాని నరేంద్ర మోదీ 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ ఎక్స్‌పో 2026'ను అధికారికంగా ప్రారంభించనున్నారు.

**ఎక్స్‌పో విశేషాలు**

ఫిబ్రవరి 16 నుంచి 20 వరకు ఐదు రోజుల పాటు జరగను న్న ఈ ఎక్స్‌పో, కేవలం ప్రదర్శనగానే కాకుండా 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్'తో కలిసి నిర్వహించబడుతోంది. దీని ప్రధాన ఉద్దేశం ఏఐని సామాన్య పౌరుడికి ఉపయోగపడేలా చేయడం, అంతర్జాతీయ భాగస్వామ్యాలను పెంచడం.

అంతర్జాతీయ భాగస్వామ్యం: ఈ ఎక్స్‌పోలో ఆస్ట్రేలియా, జపాన్, రష్యా, యూకే, ఫ్రాన్స్, జర్మనీ సహా 13 దేశాల ప్రత్యేక పెవిలియన్లు ఉండనున్నాయి.

స్టార్టప్‌ల సందడి: దేశవ్యాప్తంగా ఉన్న 600కు పైగా హై-పొటెన్షియల్ స్టార్టప్‌లు తమ సరికొత్త ఏఐ ఆవిష్కరణలను ఇక్కడ ప్రదర్శించనున్నాయి.

భారీ ప్రదర్శన: దాదాపు 70,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో, 300కు పైగా ఎగ్జిబిషన్లు, లైవ్ డెమోలు ఏర్పాటు చేశారు.

ముగ్గురు 'చక్రాలు' – థీమ్: ఈ మొత్తం కార్యక్రమం పీపుల్ (ప్రజలు), ప్లానెట్ (గ్రహం), ప్రోగ్రెస్ (పురోగతి) అనే మూడు ప్రధాన సూత్రాల ఆధారంగా సాగనుంది.

**40 మంది దిగ్గజ సీఈఓలతో మోదీ భేటీ**

ఈ సమ్మిట్ సందర్భంగా ప్రధాని మోదీ టెక్ ప్రపంచంలోని దిగ్గజాలతో కీలక చర్చలు జరపనున్నారు. శ్యామ్ ఆల్ట్‌మాన్, బిల్ గేట్స్, డేరియో అమొదెయ్ వంటి సుమారు 40 మంది గ్లోబల్ సీఈఓలతో మోదీ భేటీ కానున్నారు. భారత్‌లో ఏఐ రంగంలో పెట్టుబడులు, రాబోయే ఐదేళ్లలో 17 బిలియన్ డాలర్లకు చేరనున్న భారత ఏఐ మార్కెట్ సామర్థ్యంపై ఈ చర్చలు సాగనున్నాయి.

**ఎందుకు ఈ ఎక్స్‌పో ముఖ్యం?**

గ్లోబల్ సౌత్ నాయకత్వం: పారిస్, సియోల్ తర్వాత ఈ స్థాయి సదస్సు భారత్‌లో జరగడం గమనార్హం. ఇది గ్లోబల్ సౌత్ దేశాల తరపున భారత్ ప్రాతినిధ్యాన్ని చాటి చెబుతోంది.

స్వదేశీ మోడల్స్: ఇండియా ఏఐ మిషన్ కింద 22 భారతీయ భాషల్లో శిక్షణ పొందిన 12 దేశీయ ఏఐ మోడల్స్‌ను ఈ సంద ర్భంగా ఆవిష్కరించే అవకాశం ఉంది.

భారీ స్పందన: ఇప్పటికే 2.5 లక్షల మంది సందర్శకులు, అంతర్జాతీయ ప్రతినిధులు ఈ ఈవెంట్ కోసం రిజిస్టర్ చేసుకున్నారు.




# పేలుళ్ల కోసం 'అన్సార్ ఇంటీరియం'



న్యూఢిల్లీ: ఢిల్లీ ఉగ్ర పేలుడు కేసులో తవ్వేకొద్దీ కొత్త కోణాలు బయటకు వస్తున్నాయి. ఉగ్రడాక్టర్లు అందరూ కలిసి ఏకంగా 'అన్సార్ ఇంటీరియం' పేరిట కొత్త టెర్రరిస్టు సంస్థనే ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. వాస్తవానికి ఈ డాక్టర్లు మొత్తం చాలాకాలం క్రితమే ర్యాడికలైజ్ అయ్యారు. అప్పట్లో ఈ సంస్థను ఏర్పాటు చేసినట్లు దర్యాప్తు అధికారులు వెల్లడించారు. ప్రస్తుతం ఈ కేసును జాతీయ దర్యాప్తు సంస్థ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ముజమ్మిల్ గన్నీ, ఉమర్ నబీ, ఆదిల్, ముజఫర్ మౌల్వీ ఇర్ఫాన్, కారీ ఆమిర్. తౌఫిల్ గాజి కలిసి ఏప్రిల్ 2022లో శ్రీనగర్ సమావేశమయ్యారు. అదే సమయంలో వారు అన్సార్ ఇంటీరి యం అనే సంస్థను ప్రారంభించారు. దీనికి ఆదిల్ చీఫ్‌గా నియమితులయ్యారు. మౌల్వీ

## ఢిల్లీ ఉగ్ర దాడిలో కొత్త కోణాలు

ఇర్ఫాన్‌కు డిప్యూటీగా బాధ్యతలు అప్పగించారు. ఎవరెవరు ఏమి చేయాలనేది కూడా ముందే నిర్ణయించుకుని.. బాధ్యతలను పంచుకున్నట్లు అరెస్టైన ఉగ్ర డాక్ట ర్లు వెల్లడించారు. వీరు ఆపరేషనల్ కోడ్స్ కూడా సిద్ధం చేసుకు న్నారు. ఉమర్ సమన్వయకర్త బాధ్యతలు తీసుకోగా.. గన్నీ ఫైనా న్స్, కొనుగోళ్లు విభాగాలను చూసేవాడు.. ఈ గ్రూప్ 2023లో పేలుళ్లకు అవసరమైన మెటీరియల్, ఎరువులను సోహ్నా నుంచి కొనుగోలు చేసింది. ఇక ఉమర్ సూచనల మేరకు ఫరీదాబాద్ లోని ఓ కెమికల్ షాప్ నుంచి పొటాషియం నైట్రేట్‌ను తెప్పిం చారు. ఇక ఉమర్ ఆన్‌లైన్ వీడియోలు చూసి ఐఈడీలను తయారు చేయడం నేర్చుకొన్నట్లు ఇంటరాగేషన్‌లో తేలింది. ఆదిల్ దక్షిణ కశ్మీర్‌కు చెందిన డానిష్‌ను అల్ఫలా విశ్వవిద్యాలయానికి తీసుకొచ్చి ఉంచాడు. అతనితో ఫిదాయిన్ దాడి చేయించాలని ఉమర్ యోచించాడు. కానీ, చివరి నిమిషంలో వెనక్కి తగ్గాడు. ఈ ఉగ్ర డాక్టర్ల గ్రూపులో ఉమర్ అత్యధికంగా ర్యాడికలైజ్డ్ అయిన వ్యక్తి. ఢిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో లేదా.. ఏదైన కీలక ప్రార్థనా మంది రం వద్దగానీ అత్యంత శక్తిమంతమైన కారుబాంబును పేల్చాలని కుట్రపన్నినట్టు దర్యాప్తు బృందాలు గుర్తించాయి. శ్రీనగర్ పోలీ సులు ఈ సంస్థ గుట్టు రట్టు చేయడంతో.. ఉమర్ ఒక్కసారి తీవ్ర ఆందోళనలకు గురయ్యా డు. దీంతో ఢిల్లీలో పేలుడుకు పాల్పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఇతడు 2016, 2018లో ఉగ్ర సంస్థల్లో చేరేందుకు విఫల యత్నం చేసినట్లు సమాచారం.

# అస్సాంలో తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్

**- జాతీయ రహదారిపై దిగిన ప్రధాని మోదీ విమానం**

**- రన్‌వేను తాకి వెళ్లిన యుద్ధ విమానాలు**



గువాహటి: దేశ రక్షణ వ్యూహంతో పాటు బహుళ ప్రయోజనాలు ఇమిడి ఉన్న ఒక చరిత్రాత్మక పెట్టం శనివారం అభిష్కృతమైంది. ఈశాన్య రాష్ట్రమైన ఇస్సాం దానికి వేదికైంది. దిబ్రూగఢ్ జిల్లాలోని జాతీయ రహదారి-37పై ఏర్పాటు చేసిన తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ(ఈఎల్‌ఎఫ్)ని ప్రధాని మోదీ ప్రారంభించా రు. మోరాన్ బైపాస్ వద్ద రూ.వంద కోట్లతో తీర్చిదిద్దిన ఈఎల్‌ఎఫ్‌పై సీ 130 జే విమానంలో మోదీ ల్యాండయ్యారు. చైనాతో ఎదురయ్యే సదాళ్లకు దృష్టిలో ఉంచుయని ఈశాన్య భారతంలో నిర్మించిన తొలి వ్యూహాత్మక రన్‌వే ఇది. సైనిక అవసరాలను తీర్చేలా దీనిని రూపొందించారు. అత్యవసర పరిస్థితుల్లో దిబ్రూగఢ్ విమానాశ్రయానికి ప్రత్యామ్నాయంగానూ ఉపయోగపడనుంది. ప్రకృతి విపత్తులు, సరిహద్దు ప్రాంతాల్లో ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు భారత వాయుసేన వేగంగా స్పందించేందుకు విమానాల టేకాఫ్, ల్యాండింగ్‌కు ఇది ఎంతో అనుకూలం. ఇప్పటికే పశ్చిమ ఉత్తర, మధ్య భారత్‌లో ఇటువంటివి ఉన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లో ఇదే మొట్టమొదటికి, దిబ్రూగఢ్-మోరాన్ జాతీయ రహదారిపై ఉన్న రన్‌వే భారత్-చైనా సరిహద్దుకు దగ్గరగా ఉండటంతో కీలక, వ్యూహాత్మక ప్రదేశంగా మారింది. చైనా సరిహద్దుకు 300 కి.మీ, మయన్మార్‌కు 200 కి.మీ దూరంలో ఈఎల్‌ఎఫ్ ఉంది.

**ఆకట్టుకున్న ఎయిర్‌షో**

అస్సాం ఈఎల్‌ఎఫ్ రన్ వేపై రఫేల్, సుఖోయ్, సీ-17 గ్లోబ్ మాస్టర్ వంటి యుద్ధ విమానాలతో శనివారం ఎయిర్ షో నిర్వ హించారు. ప్రధాని మోదీ, అస్సాం సీఎం హిమంత బిశ్వశర్మ, ఎయిర్ మార్షల్ ఏ.పి.సింగ్ తదితరులు తిలకించారు. అస్సాం లో ఈఎల్‌ఎఫ్ ప్రారంభం తనకెంతో గర్వంగా ఉందని ప్రధాని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. అస్సాం పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ శనివారం బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన నారు వరుసల భారీ వంతెన (కుమార్ బాస్కర్ వర్మ సేతు)ను ప్రారం భించారు. అనంతరం దానిపై కొద్ది సమయం పాటు నడిచారు. ఈ వంతెన నిర్మాణానికి రూ.3030 కోట్లను వెచ్చించారు.

# రష్యా చమురు దిగుమతులను భారత్ నిలిపివేస్తుందా?

**మంత్రి జైశంకర్ రిప్లై ఇదే**



రష్యా చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తుందంటూ అమెరికా ప్రకటించిన నేపథ్యంలో భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్ తాజాగా స్పందించారు. వ్యూహాత్మ క ప్రాముఖ్యత ఉన్న అంశాల్లో స్వతంత్రం గా నిర్ణయాలు తీసుకోవడమే భారత దేశ విధానమని మంత్రి స్పష్టం చేశారు. జర్మనీ లోని ప్రస్తుతం జరుగుతున్న మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో మంత్రి జైశంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రష్యా చమురు కొనుగోళ్లపై విలేక రులు ఆయనను ప్రశ్నించారు. అమెరికాతో కుదిరిన వాణిజ్య ఒప్పందం లో భాగంగా రష్యా చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేయనుందా? అని ప్రశ్నించారు. ఇది దేశ వ్యూహాత్మక నిర్ణయాలపై ప్రభావం చూపుతుందా? అని అడిగారు. ఈ ప్రశ్నలకు మంత్రి జైశంకర్ స్పందిస్తూ ఇంధన కొనుగోళ్ల అంశం సంక్లిష్టమైనదని అన్నారు. ఇతర దేశాల్లోని సంస్థల వలెనే భారతీయ ఇంధన కంపెనీలు కూడా తమ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటాయని తెలిపారు. ధరలు, ఇంధన లభ్యత వంటి అంశాలను పరిగణ నలోకి తీసుకోవాల్సి ఉంటుందని అన్నారు. ఇక భారత్ ఎల్లప్పు డూ పూర్తి స్వాతంత్ర్యంతో వ్యూహాత్మక నిర్ణయాలు తీసుకుంటుం దని తెలిపారు. భారత దేశ చరిత్ర చూస్తే ఇది స్పష్టంగా అర్థమవుతుందని అన్నారు. భారత్‌తో కుదిరిన వాణిజ్య ఒప్పం దంపై అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో శనివా రం స్పందించారు. రష్యా కొనుగోళ్లను నిలిపివేస్తామంటూ భారత్ తమకు హామీ ఇచ్చిందని అన్నారు. ఈ దిశగా ఐరోపా దేశాలు ఇప్పటికే చర్యలు తీసుకున్నాయని అన్నారు. మ్యూనిచ్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన ఈ కామెంట్స్ చేశారు.

# వాలెంటైన్ డే రోజు దారుణం..

**ప్రియురాలిని చంపి ప్రియుడి ఆత్మహత్య**

నోయిడా: వాలెంటైన్స్ డే రోజున ఓ వ్యక్తి దారుణానికి ఒడి గట్టాడు. ప్రియురాలిని తుపాకితో కాల్చి చంపేశాడు. అనంతరం అదే తుపాకితో కాల్చుకుని ప్రాణాలు తీసుకున్నాడు. ఈ సంఘటన ఉత్తరప్రదేశ్‌లో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళితే.. ఢిల్లీలోని త్రిలోక్‌పురికి చెందిన 32 ఏళ్ల సుమిత్, నోయిడాలోని సెక్టార్ 58కు చెందిన 26 ఏళ్ల రేఖ.. కొన్నేళ్ల నుంచి ప్రేమించుకుంటున్నారు. ఫిబ్రవరి 13వ తేదీన ఇద్దరూ కనిపించకుండా పోయారు. కుటుంబసభ్యుల ఫిర్యాదుతో పోలీసులు వారి కోసం వెతకటం మొదలెట్టారు. ఫిబ్రవరి 14న ఇద్దరూ ఓ కారులో శవాలుగా కనిపించారు. ఇద్దరూ బుల్లెట్ గాయాల కారణంగా మరణించినట్లు పోలీసులు గుర్తించారు. సుమిత్ చేతిలో తుపాకి ఉండటంతో అతడు రేఖను కాల్చి చంపి తర్వాత తనూ కాల్చుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. సుమిత్ వాట్సాప్‌లో ఓ మెసేజ్‌ను పోలీసులు కనుగొన్నారు. ఆ మెసేజ్‌లో ఏముందంటే.. 'రేఖ, నేను 15 ఏళ్లుగా ప్రేమించుకుం టున్నాం. నన్ను పెళ్లి చేసుకుంటానని రేఖ చెప్పింది. కానీ, ఇప్పుడు వేరే వాడిని పెళ్లి చేసుకోవడానికి సిద్ధమైంది. రేఖ మోసం చేసి నందుకే ఆత్మహత్య చేసుకుంటున్నా' అని రాసుకొచ్చాడు. పోలీసు ు మర్డర్, సూసైడ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. సుమిత్ తల్లిదండ్రులు తమ కుమారుడి మరణంపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. రేఖ కుటుంబసభ్యులే సుమిత్, రేఖలను హత్య చేసి ఉంటారని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇద్దరి కులాలు వేరు కావటం వల్ల రేఖ కుటుంబసభ్యులు పెళ్లికి ఒప్పుకోలేదని, చాలా సార్లు తమను బెదిరించారని అంటున్నారు. పోలీసులు అన్ని కోణాల నుంచి కేసును దర్యాప్తు చేస్తున్నారు.



# పెంచాల్సింది పొట్ట కాదు, సేనను!

## - హంగరీ ప్రధాని విక్టర్‌పై జెలెన్ స్కీ వ్యాఖ్యలు



రష్యా అధ్యక్షుడు పుతిన్‌కు సన్నిహితుడైన హంగరీ ప్రధాని విక్టర్ ఓర్బన్‌పై ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్ స్కీ తీవ్ర విమర్శలు చేశారు. రష్యాతో యుద్ధంలో కీవ్‌కు మద్దతివ్వడానికి హంగరీ వెనుకడుగు వేస్తుండడంపై జెలెన్‌స్కీ మాట్లాడుతూ.. విక్టర్ ఓర్బన్ ప్రాంతీయ భద్రతకంటే దేశీయ రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. సొంత ప్రయోజనాల కోసం ఐరోపా దేశాల భద్రతను నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన దేశంలో సైన్యాన్ని పెంచకుండా.. పొట్టను పెంచుకుంటున్నారని ఎద్దేవా చేశారు. మరోవైపు రష్యాతో కొనసాగుతోన్న ఉద్రిక్తతల నేపథ్యంలో రక్షణ ఉత్పత్తుల తయారీని వేగవంతం చేయాలని ఐరోపా దేశాలను కోరారు. యుద్ధ విరమణ అమలు కోసం మాస్కోపై ఒత్తిడి పెంచాలని.. లేదంటే రష్యా మరిన్ని దాడులకు పాల్పడే అవకాశం ఉందన్నారు. రష్యాతో యుద్ధాన్ని ఆపడానికి ఐరోపా దేశాలు ఉక్రెయిన్‌కు మద్దతుగా నిలుస్తుండగా.. హంగరీ మాత్రం రష్యాకు సహాయం చేస్తూ వస్తోంది. ఆ దేశంపై యూరప్ దేశాలు విధించే ఆంక్షలను పలుమార్లు అడ్డుకోవడానికి ప్రయత్నించింది. యుద్ధం సమయంలో కీవ్ అదనపు నిధులు, ఆయుధాలు నేరుగా సరఫరా చేయాలని ఈయూ దేశాలు ఇచ్చిన పిలుపును ప్రతిఘటించింది. అంతేకాకుండా పుతిన్ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తోంది.

ఈ నేపథ్యంలో తాజాగా జెలెన్ స్కీ వ్యాఖ్యలు చేశారు. దాదాపు నాలుగేళ్లుగా సాగుతున్న యుద్ధానికి తెరదించే ప్రయత్నాల్లో భాగంగా ఉక్రెయిన్, రష్యా ప్రతినిధులు ఇప్పటికే పలుమార్లు సమావేశమయ్యారు. అబుదాబి వేదికగా ఇటీవల నిర్వహించిన రెండో విడత భేటీలో అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ తదితరులు పాల్గొన్నారు. అయితే, ఇరుపక్షాలూ పరస్పరం ప్రత్యేకమైన డిమాండ్లను వీడకపోవడంతో ఎటువంటి పురోగతి లభించలేదు. డాన్‌బాస్ నుంచి వైదొలగాలని కీవ్‌పై మాస్కో ఒత్తిడి తెస్తోంది. ఈ షరతును ఎప్పటికీ అంగీకరించబోమని ఉక్రెయిన్ స్పష్టం చేస్తోంది.

# ఆంక్షలు ఎత్తేస్తే.. డీల్‌కు రెడీ

## అమెరికాతో ఒప్పందంపై ఇరాన్ స్పష్టీకరణ



అమెరికాతో చర్చలు కొనసాగుతున్న వేళ.. అణు ఒప్పందంపై రాజీకి వచ్చేందుకు ఇరాన్ సిద్ధమైంది. యూఎస్‌తో న్యూక్లియర్ డీల్ కుదుర్చుకునేందుకు సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించింది. అయితే, తమపై ఉన్న ఆంక్షలను ఎత్తివేయాలని షరతు పెట్టింది. ఈమేరకు ఇరాన్ మంత్రి మాజిద్ తఖ్త్ ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. మాజిద్ మాట్లాడుతూ.. ఒప్పందం కుదుర్చుకోవడానికి బంతి అమెరికా కోర్టులోనే ఉందని వ్యాఖ్యానించారు. 'ఆంక్షలను ఎత్తివేయడం గురించి మాట్లాడేందుకు వారు సిద్ధమైతే.. మా అణు కార్యక్రమాలకు సంబంధించిన అంశాలపై చర్చించేందుకు సిద్ధంగా ఉన్నాం' అని అన్నారు. అయితే, అన్ని ఆంక్షలు ఎత్తివేయాలా? లేదా పాక్షిక ఉపశమనం కోరుకుంటున్నారా? అనే విషయాన్ని ఆయన స్పష్టం చేయలేదు. ప్రస్తుతం జరుగుతున్న చర్చల్లో ఇరాన్ ఒప్పందానికి రాకపోతే.. సైనిక చర్యలకు దిగుతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో టెహ్రాన్ ప్రకటన కీలకంగా మారింది. అణు కార్యక్రమానికి సంబంధించి ఇరుదేశాల మధ్య ఒమన్ వేదికగా పరోక్ష చర్చలు జరిగిన సంగతి తెలిసిందే. ఇవి సానుకూలంగా జరిగాయని మాజిద్ పేర్కొన్నారు. త్వరలోనే రెండో రౌండ్ చర్చలు ప్రారంభం కానున్నట్లు తెలిపారు.

# ఐడీ చూపించండి!

## జర్మనీ భద్రతా సిబ్బంది ప్రశ్నకు మునీర్ షాక్



పాకిస్థాన్ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ ఆసిమ్ మునీర్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఓ కార్యక్రమంలో పాల్గొనడానికి విదేశాలకు వెళ్లిన ఆయనకు ఇబ్బందికర పరిస్థితులు ఎదురయ్యాయి. అక్కడి భద్రతా సిబ్బంది ఆయనను ఆపి.. ఐడీ కార్డు చూపించాలని కోరారు. దీనికి సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది. మ్యూనిచ్ భద్రతా సమావేశంలో పాల్గొనేందుకు మునీర్ తన బృందంతో జర్మనీకి వచ్చారు. వేదిక వద్దకు వెళ్తుండగా.. భద్రతా అధికారిణి ఆయన్ను ఆపేందుకు ప్రయత్నించారు. 'ఆగండి.. మీ ఐడీ ఎక్కడ?.. మీ కార్డును కన్పించేలా ఉంచండి' అని ఆమె అన్నారు. దీంతో మునీర్ కొద్దిగా ఇబ్బందిపడ్డారు. దీనిని దౌత్యపరమైన ఇబ్బందిగా కొందరు కామెంట్లు పెడుతుండగా.. మరికొందరు ఉన్నతస్థాయి కార్యక్రమాల్లో ప్రొటోకాల్ సాధారణమేనని పేర్కొన్నారు. ఈ సంఘటనపై పాకిస్థాన్ మాజీ సైనికాధికారి ఆదిల్ రజా స్పందించారు. ప్రపంచ వేదికలపై మునీర్‌ను ఎవరూ గుర్తించరంటూ విమర్శించారు. గేట్ కీపర్లు అడిగినా.. అతడు తనని తాను వినయంగా పరిచయం చేసుకుంటారంటూ ఎద్దేవా చేశారు.

**మునీర్‌కు వ్యతిరేకంగా నిరసనలు..**

మరోవైపు.. కార్యక్రమానికి ఆసిమ్ మునీర్‌ను ఆహ్వానించడంపై జర్మనీలో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. పాక్ సైన్యం మానవ హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతోందని కొన్ని రాజకీయ సంస్థలు ఆరోపించాయి. వేదిక వద్ద నిరసనలు తెలిపాయి.

# ఏలియన్స్ ఉన్నాయి కానీ..

## అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా



ఏలియన్స్ (గ్రహాంతర వాసి) నిజంగానే ఉన్నారా లేదా అనే విషయంలో చాలా ఏళ్లుగా భిన్నాభిప్రాయాలున్నాయి. ఏలియన్స్ ఉన్నాయని కొందరు.. లేవని ఇంకొందరు వాదిస్తుంటారు. అయితే, ఈ అంశంపై అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా స్పందించారు. ఏలియన్స్ నిజంగానే ఉన్నాయన్నారు. తాజాగా ఆయన ఒక మీడియా సంస్థకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా యూట్యూబర్ బ్రియాన్ టైలర్ కోవెన్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఏలియన్స్ గురించి కీలక విషయాల్ని ఒబామా వెల్లడించారు. "ఏలియన్స్ ఉన్న మాట వాస్తవమే. అయితే, అవి ఎక్కడున్నాయో కచ్చితంగా తెలియదు. నేను వాటినేమీ చూడలేదు. అలాగే వాటిని అమెరికాకు చెందిన రహస్య ప్రదేశం ఏరియా 51లో ఉంచారనే ప్రచారంలో నిజం లేదు. అక్కడ వాటిని దాచడానికి ఎలాంటి భూగర్భ సౌకర్యం లేదు. ఏదైనా భారీ కుట్ర ఉంటే తప్ప అమెరికా అధ్యక్షుడికి తెలియకుండా అలాంటి విషయాన్ని దాచలేరు" అని ఒబామా వ్యాఖ్యానించారు. ఏలియన్స్ ఉనికికి, అమెరికాలోని నెవాడలో ఉన్న యూఎస్ ఎయిర్‌ఫోర్స్ బేస్ అయిన రహస్య ప్రదేశం ఏరియా 51కు సంబంధం ఉందనే ప్రచారంలో నిజం లేదని ఒబామా కొట్టిపారేశారు.

# ప్రమాదంలో ఇమ్రాన్ ఆరోగ్యం

## రహస్యంగా వైద్యం..

## కటుంబానికి సమాచారమివ్వని వైనం



పాక్ మాజీ ప్రధాని, పీటీఐ పార్టీ అధినేత ఇమ్రాన్ ఖాన్ ఆరోగ్యం క్షీణించినట్టు తెలుస్తోంది. దీంతో ఆయనను జైలు అధికారులు దగ్గరలోని ఒక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్టు సమాచారం. ఈ అంశంపై అధికారిక ప్రకటన లేనప్పటికీ.. పీటీఐ (పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్) పార్టీ నేతలు ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నారు. ఇమ్రాన్ ఖాన్ అనారోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇమ్రాన్ ఖాన్ 2023 ఆగష్టునుంచి రావల్పిండిలోని అడియాలా జైలులో ఉన్నారు. ఆయనను కలిసేందుకు ఇటీవల కుటుంబీకులనూ అనుమతించ లేదు. ముఖ్యంగా కంటి చూపు చాలావరకు కోల్పోయారని, జైలులో ఆయనపై పలు రకాల దాడులు జరిగాయనే ప్రచారం జరుగుతోంది. కానీ, ప్రభుత్వం నుంచి సరైన స్పష్టత లేదు. అయితే, ఇమ్రాన్ అనారోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులకు అధికారులు చెప్పలేదు. రహస్యంగా ఉంచడంపై పీటీఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన ఆరోగ్యం విషయంలో కావాలనే పాక్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఆయన ప్రాణానికే ప్రమాదం ఉందని ఆరోపిస్తున్నారు. ఇమ్రాన్‌కు ఏ చికిత్స అందించినా ఆయన కుటుంబ సభ్యుల అనుమతితో, ఫ్యామిలీ డాక్టర్ సమక్షంలోనే అందించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ప్రభుత్వం అనుసరిస్తున్న తీరు ఇమ్రాన్ ప్రాథమిక హక్కుల ఉల్లంఘనకే వస్తుందన్నారు. మరోవైపు త్వరలోనే ఇమ్రాన్‌ను ఇస్లామాబాద్‌లో నూతనంగా నిర్మించనున్న జైలుకు తరలిస్తామన్నారు. రెండు నెలల్లో ఆ జైలు నిర్మాణం పూర్తవుతుందని, అక్కడ మెరుగైన వైద్య సదుపాయం అందుబాటులో ఉంటుందని పాక్ మంత్రి ఒకరు తెలిపారు. అయితే, తనకు కనీస వసతి సౌకర్యాలు కల్పిస్తే చాలని ఇమ్రాన్ ఇటీవల జైలులో కోరినట్టు తెలుస్తోంది.

# బంగ్లాకు ఓంబిర్లా

## తారిఖ్ ప్రమాణోత్సవానికి దేశ ప్రతినిధిగా హాజరు



లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా బంగ్లాదేశ్ వెళ్లనున్నారు. ఈనెల 17న బంగ్లా ప్రధానిగా తారిఖ్ రహమాన్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కార్యక్రమానికి ఓంబిర్లా దేశ ప్రతినిధిగా హాజరుకానున్నారు. ఇటీవల బంగ్లాదేశ్‌లో పార్లమెంట్ ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఎన్నికల్లో బీఎన్‌పీ అధికారం చేజిక్కించుకుంది. పార్టీ తరఫున తారిఖ్ రహమాన్ బంగ్లాదేశ్ ప్రధానిగా ఎన్నికకానున్నారు. ఆయన ప్రమాణ స్వీకార కార్యక్రమం ఈనెల 17న జరగనుంది. వేడుకకు పలు దేశాలకు చెందిన నేతలను బంగ్లా ప్రభుత్వం ఆహ్వానించింది. మన ప్రధాని నరేంద్ర మోదీకి కూడా బంగ్లా ఆహ్వానం పంపింది. ఢాకాలో జరిగే రహమాన్ ప్రమాణ స్వీకారానికి అతిథిగా హాజరుకావాలని కోరింది. అయితే, అదేరోజు ప్రధాని మోదీకి వేరే కార్యక్రమం ఉంది. ఫ్రెంచ్ ప్రెసిడెంట్ ఇమాన్యుయెల్ మ్యాక్రాన్ ఇండియాలో పర్యటించనున్నారు. ఆయనను 17న మోదీ ముంబైలో కలుస్తారు. ఇది చాలా రోజుల క్రితమే ఫిక్సైంది. అందువల్ల మోదీ.. బంగ్లాదేశ్ వెళ్లలేరు. ఈ నేపథ్యంలో స్పీకర్ ఓం బిర్లా కార్యక్రమానికి ఇండియా ప్రతినిధిగా, అధికారికంగా హాజరవుతారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. రహమాన్ ప్రమాణ స్వీకారానికి ఓంబిర్లా హాజరు కావడం ఇరు దేశాల సంబంధాలకు, ప్రజాస్వామ్య విలువలకు అద్దం పడుతోందని, బంగ్లాకు భారత ప్రాధాన్యాన్ని తెలియజేస్తుందని కేంద్రం తెలిపింది. ఇక ఇండియా నుంచి ఓంబిర్లా హాజరుకానుండగా, పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ కూడా హాజరవుతున్నారు. ఇండియా, పాక్‌లతోపాటు చైనా, సౌదీ అరేబియా, టర్కీ, యూఏఈ, ఖతార్, మలేసియా, బ్రూనే, శ్రీలంక, నేపాల్, మాల్దీవ్స్, భూటాన్‌లకు కూడా బంగ్లాదేశ్‌లోని యూనస్ ప్రభుత్వం ఆహ్వానం పలికింది.

స్పోర్ట్స్
చైతన్యరథం

# టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌కు కాళరాత్రి





- 61 పరుగుల తేడాతో భారత్ ఘనవిజయం
- కొలంబోలో చిత్తు..8-1కి చేరిన ఆధిక్యం
- అదరగొట్టిన ఇషాన్ కిషన్..రాణించిన బౌలర్లు

టీ-20 ప్రపంచకప్‌లో టీమిండియా మరో సునాయాస విజ యం సాధించింది. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ముందు బ్యాటింగ్‌లోనూ, తర్వాత బౌలింగ్‌లోనూ మెరిసి పాకిస్థాన్‌ను చిత్తు చేసింది. టీ-20 ప్రపంచకప్‌లో భాగంగా భారత్, పాకిస్థాన్ మధ్య కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో మ్యాచ్ జరిగింది. 176 పరుగుల లక్ష్యం తో బరిలోకి దిగిన పాక్ 114 పరుగులు మాత్రమే చేయగలిగింది. భారత బౌలర్లు సమష్టిగా రాణించి పాక్‌ను స్వల్ప స్కోరుకే కట్టడి చేశారు. పాక్ బ్యాటర్లలో ఉస్మాన్ (44) ఒంటరి పోరాటం చేశా డు. టాస్ గెలిచిన పాక్ కెప్టెన్ సల్మాన్ అఘా బౌలింగ్ ఎంచు కున్నాడు. బౌలింగ్‌కు అనుకూలించిన స్లో పిచ్‌పై ఆరంభంలోనే టీమిండియా ఓపెనర్ అభిషేక్‌శర్మ డకౌట్ అయ్యాడు. అయితే మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ (40 బంతుల్లో 77) మాత్రం పాక్ బౌలర్లకు చుక్కలు చూపించాడు. పది ఫోర్లు, మూడు సిక్స్‌లతో పరుగుల వరద పారించాడు. అయూబ్ బౌలింగ్‌లో ఇషాన్ అవుటైన తర్వాత పరుగుల వేగం కాస్త నెమ్మదించింది. ఆ దశలో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (32), తిలక్ వర్మ (25) ఆచితూచి ఆడుతూ ఇన్నింగ్స్‌ను నిర్మించారు. సూర్య మరోసారి కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. చివర్లో దూబె (27) వేగంగా



ఆడాడు. చివరకు టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 175 పరుగులు చేసింది. 176 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాక్ ఆరంభంలోనే టాపార్డర్ వికెట్లు కోల్పోయి. ఉస్మాన్ కాసేపు వికెట్ల పతనాన్ని అడ్డుకున్నాడు. అతడికి ఇతర బ్యాటర్ల నుంచి సహకారం లభించకపోవడంతో పాక్ ఏ దశలోనూ టార్గెట్‌ను ఛేదించేలా కనిపించలేదు. చివరకు పాక్ 18 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌట్ అయింది. భారత బౌలర్లలో అక్షర్, బుమ్రా, వరుణ్, హార్దిక్ రెండేసి వికెట్లు పడగొట్టారు. తిలక్, కుల్దీప్ ఒక్కో వికెట్ దక్కించుకున్నారు. కాగా, టీ-20 ప్రపంచకప్‌లో పాక్‌పై భారత్ కు ఇది ఎనిమిదో విజయం. పాక్ మాత్రం ఇప్పటికీ ఒక్కసారే గెలుపొందింది. మొత్తంగా టీ 20 వరల్డ్‌కప్ మ్యాచ్‌లలో భారత్ ఆధిక్యం 8-1కి చే

### ఏసీసీ మహిళల అండర్ 19 ఆసియా కప్..

# పాక్‌పై భారత్ ఘనవిజయం



పాకిస్థాన్‌పై భారత్ 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిం ది. ఏసీసీ మహిళల ఆసియా కప్ రైజింగ్ స్టార్ 2026లో భాగం గా ఆదివారం భారత్-ఎ, పాకిస్థాన్-ఎ జట్లు తలపడ్డాయి. టీమిండియా బౌలర్లు విజృంభించడంతో 93 పరుగులకే పాక్ ఆలౌటైంది. అనంతరం భారత జట్టు 10.1 ఓవర్లలో రెండు వికె ట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. సెమీస్ చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో టీమిండియా బౌలర్లు సత్తాచాటారు. ఇక మ్యాచ్ విషయానికి వస్తే... బ్యాంకాక్‌లోని టెర్థాయ్ క్రికెట్ మైదా నంలో టాస్ గెలిచిన పాకిస్థాన్ జట్టు తొలుత బ్యాటింగ్ ఎంచు కుంది. అయితే, ఆది నుంచే భారత బౌలర్లు పాక్ బ్యాటర్లకు చుక్కలు చూపించారు. ఓపెనర్లలో యుస్రా అమిర్ (1)ను సైమా ఠాకూర్ అవుట్ చేయగా.. వన్‌డౌన్ బ్యాటర్ ఒమైమా సొహైల్ (1)ను జింతిమణి కలిత, కెప్టెన్ హఫ్సా ఖలీద్ (1)ను ఐమా, హురైనా సజ్జద్ (2)ను కెప్టెన్ రాధా యాదవ్ పెవిలియన్‌కు పంపించారు.

### భారత్ మహిళల శుభారంభం..

**తొలి టీ20లో ఆసీస్‌పై ఘన విజయం**



ఆస్ట్రేలియా పర్యటనను భారత మహిళా జట్టు విజయంతో ప్రారంభించింది. సిడ్నీ వేదికగా జరిగిన తొలి టీ20లో 21 పరుగుల తేడాతో విజయం (డక్ వర్త్ లూయిస్ పద్ధతి) సాధించిం ది. తొలుత బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 18 ఓవర్లలో 133 పరుగులకు ఆలౌటైంది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత్ 5.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 50 పరుగులు చేసింది. ఈ క్రమంలో వర్షం రావడంతో మ్యాచ్ ఆగింది. వరుణుడు ఎంతకీ శాంతిం చకపోవడంతో ఫలితాన్ని డక్ వర్త్ లూయిస్ పద్ధతిలో అంపైర్లు ప్రకటించారు. వర్షం వచ్చే సమయానికి భారత్ అదనంగా 21 పరుగులు చేసి ఉండటంతో విజేతగా నిలిచింది.

# మోనాంక్, సంజయ్ హాఫ్ సెంచరీలు..

***నమీబియాపై యూఎస్ఏ ఘన విజయం***

టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా చెన్నైలోని చిదంబరం వేదికగా నమీబియా-యూఎస్ఏ జట్ల జరిగిన మ్యాచ్‌లో యూఎస్ఏ జట్టు విజయం సాధించింది. పోటాపోటీగా జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన అమెరికా జట్టు చెలరేగి ఆడింది. నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 199 పరుగులు చేసింది.

కెప్టెన్ మోనాంక్ పటేల్ (52; 30 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), సంజయ్ కృష్ణమూర్తి(68; 33 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలతో చెలరేగారు. నమీబియాకు 200 పరుగుల భారీ టార్గెట్‌ను నిర్దేశించారు. షయాన్ జహంగీర్(22), సాయితేజ ముక్కామల(17), మిలింద్ కుమార్(28) పర్వాలేదనిపించారు. నమీబియా బౌలర్లలో విల్లెం మైబర్గ్, ఎరాస్మస్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. నమీబియా విజయానికి 200 పరుగులు అవసరం.



**ధాటిగా ఆడిన నమీబియా..**

అనంతరం 200 పరుగుల లక్ష్య ఛేదనతో బరిలో దిగిన నమీబియా ధాటిగానే ఆరంభించింది. ఓపెనర్లు లారెన్ స్టీన్‌కాంప్ 58(39 బంతులు, 5 ఫోర్లు, 3 సిక్సులు), జన్ ఫ్రైలింక్ 19(15 బంతులు, 1 ఫోర్, 1 సిక్స్), నికోల్ ఈటెన్ 17 బంతుల్లో నాలుగు ఫోర్లతో 28, జేజే స్మిత్ 31 చెలరేగి ఆడారు. వెంట వెంటనే వికెట్లు కోల్పోయి 168 పరుగులకు ఆలౌట్ అయి ఓటమి చవిచూసింది.

# నేపాల్ ఇంటికి.. సూపర్ 8కు వెస్టిండీస్

టీ20 ప్రపంచ కప్2026లో భాగంగా గ్రూప్ సీలో నేపాల్‌తో జరిగిన మ్యాచ్‌లో వెస్టిండీస్ 9 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఆదివారం ముంబై వేదికగా విండీస్, నేపాల్ జట్లు తలపడ్డాయి. టాస్ గెలిచిన కరేబియన్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 133 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్ జట్టు 15.2 ఓవర్లలో ఒక వికెట్ కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. విండీస్ బ్యాటర్లలో కెప్టెన్ షాయ్ హోప్ (61), హెట్ మయర్ (46) చెలరేగారు. అలానే బ్రాండన్ కింగ్ 22 పరుగులు చేశాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన నేపాల్ జట్టు 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 133 పరుగులు మాత్రమే చేసింది. నేపాల్ బ్యాటర్లలో దీపేంద్రసింగ్ ఐరీ (59) అర్ధ సెంచరీ చేశాడు. సోంపాల్ కామి (26 నాటౌట్) రాణించాడు. ఓ దశలో 73 పరుగులకే ఆరు వికెట్లు కోల్పోయి నేపాల్ కష్టాల్లో పడింది. ఈ దశలో దీపేంద్రసింగ్ ఐరీ, సోంపాల్‌లు ఏడో వికెట్‌కు 54 పరుగులు జోడించి ఆదుకున్నారు. ఇక వెస్టిండీస్ బౌలర్లలో జేసన్ హోల్డర్ నాలుగు వికెట్లు సాధించింది. అకేల్ హోసేన్, మాథ్యూ ఫోర్డే, షమర్ జోసెఫ్, రోస్టన్ చేజ్‌లు తలా ఓ వికెట్ పడగొట్టారు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓటమితో నేపాల్ జట్టు టోర్నీ నుంచి నిష్క్రమించింది. అలానే వరుసగా మూడు విజయాలతో విండీస్ జట్టు సూపర్ 8కు అర్హత సాధించింది.

చైతన్య రథం
సినిమా
సోమవారం 16 ఫిబ్రవరి 2026




# శివరాత్రి స్పెషల్‌గా 'నాగబంధం'

పెద కాపు సినిమాతో టాలీవుడ్‌కి పరిచయమైన యంగ్ హీరో విరాట్ కర్ణ అవైటెడ్ పాన్–ఇండియా చిత్రమే "నాగబంధం".

భారీ సినిమాల నిర్మాత అభిషేక్ నామా దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం గ్రాండ్ స్కేల్‌లో రూపొందుతోంది. శివరాత్రి సందర్భంగా సూపర్ స్టార్ మహేశ్‌బాబు సోషల్ మీడియాలో ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. టీజర్ బాగుందన్న మహేశ్.. సినిమాని చూసేందుకు ఎదురుచూస్తున్నా అని తన పోస్ట్‌లో తెలిపారు. ఇక టీజర్ విషయానికి వస్తే.. పురాతనమైన రహస్యాలు, నాగబంధం సాంప్రదాయంతో ముడిపడిన కథతో సాగిన ఈ టీజర్‌లో షాట్స్ మేకింగ్ అండ్ విజువల్స్ చాలా బాగున్నాయి. ఇక ఈ చిత్రాన్ని వేసవిలో విడుదల చేయనున్నారు. పద్మనాభస్వామి, పూరీ జగన్నాథ దేవాలయాల వద్ద ఇటీవల కనుగొనబడిన గుప్త నిధుల నుంచి ప్రేరణ పొంది, ఆధ్యాత్మిక సాహసోపేతమైన ఇతివృత్తాలతో సినిమా ఉండబోతుంది.



# శర్వా జోడీగా రుక్మిణి..

హీరో శర్వానంద్ –శ్రీను వైట్ల కాంబినేషన్‌లో తెరకెక్కనున్న సినిమా షూటింగ్ అప్ డేట్ వచ్చింది. జులై ఫస్ట్ వీక్ నుంచి సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలుకానుందట. అయితే, కన్నడ నటి రుక్మిణీ వసంత్ సినిమాలో హీరోయిన్‌గా ఫిక్స్ అయినట్టు సమాచారం. 'కాంతార 1'తో కుర్రకారు హృదయాలను కొల్లగొట్టేసింది ఈ బ్యూటీ. మరి శర్వానంద్ సరసన ఏ రేంజ్‌లో ఆకట్టుకుంటుందో చూడాలి. శర్వానంద్ ఈ సినిమా కోసం తన లుక్‌ను మళ్లీ కొత్తగా ట్రై చేస్తున్నాడు. ఎలాగైనా మళ్ళీ టాలీవుడ్‌లో తన తర్వాత సినిమాతో బిజీ అయ్యేందుకు శ్రీనువైట్ల సైతం తెగ కష్ట పడుతున్నాడు. గోపీచంద్ హీరోగా శ్రీను వైట్ల దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ కామెడీ 'విశ్వం' ఏవరేజ్‌గా నిలవడం తెలిసిందే. కాగా సినిమాలో మరో సీనియర్ హీరో కూడా కనిపిస్తాడని తెలుస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాను నిర్మించనుంది.

# లెనిన్ పరిస్థితేమిటి?



యంగ్ హీరో అఖిల్ ప్రస్తుతం లెనిన్ చిత్రాన్ని దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) డైరెక్షన్‌లో చేస్తున్నాడు. సినిమా మే 1న విడుదల కావాల్సి ఉంది. అయితే, ప్రేమికుల దినోత్సవం సందర్భంగా నిర్మాతలు నిన్న ఈ సినిమా కొత్త పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో విడుదల తేదీని పెట్టలేదు. రామ్‌చరణ్ పెద్ది ఏప్రిల్ 30న విడుదల కావాల్సి ఉన్నందున, ఈ చిత్రం వాయిదా పడిందని తెలుస్తోంది. అందుకే, పోస్టర్‌లో విడుదల తేదీ పెట్టలేదని చెబుతున్నారు. కాగా సినిమా.. రాయలసీమ బ్యాక్ డ్రాప్‌తో చిత్తూరు ప్రాంత నేపథ్యంలో తెరకెక్కుతుంది. ఇక ఈ సినిమాలో అందాల భామ భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్. సినిమాపై భారీ అంచనాలున్నాయి. ముఖ్యంగా అఖిల్ –భాగ్య శ్రీ కలయికలో లవ్ సీన్స్ బాగుంటా యట. సినిమాపై అఖిల్ చాలా హోప్స్ పెట్టుకున్నాడు. సినిమా అవుట్ పుట్ అయితే బాగా వస్తోందని టీమ్ చెబు తుంది. మరి సినిమాతో అఖిల్ హిట్ కొడతాడో లేదో చూడాలి.

*'ఆదికేశవ' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన అపర్ణ దాస్.. ఇప్పటి వరకూ తమిళ, మళయాలం చిత్రాలపైనే ఫోకస్ పెట్టింది. సోషల్ మీడియాలో మెరిసి బిగ్ స్క్రీన్‌కు వచ్చిన అపర్ణ.. మరో తెలుగు ప్రాజెక్టు చేసే ఉత్సాహంతో ఉందట. ఇప్పటివరకూ చేసింది నాలుగైదు (న్జాన్ ప్రకాశ్, మనోహరం, బీస్ట్, దాదా) సినిమాలే అయినా.. పెర్ఫార్మర్‌గా పేరుతెచ్చుకుంది అపర్ణ. ఆమె ఆశ పడుతున్నట్లు –ఏ తెలుగు ప్రాజెక్టు ఆమెను క్యాప్చర్ చేస్తుందో చూద్దాం.*



## ఓటీటీలో దుమ్మురేపుతున్న 'పరాశక్తి'

### మూడు రోజుల్లో 100 మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ నమోదు

*తమిళ స్టార్ హీరో శివ కార్తికేయన్ నటించిన పీరియడ్ యాక్షన్ డ్రామా 'పరాశక్తి' (Parasakthi) థియేటర్లలో ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోయినా, ఓటీటీ వేదికపై మాత్రం సంచలన రికార్డులు సృష్టిస్తోంది. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిశ్రమ స్పందననే పొందింది.*

*అయితే, ఫిబ్రవరి 7, 2026న 5 ప్లాట్‌ఫామ్‌లో డిజిటల్ ప్రీమియర్ అయిన అనంతరం ఈ సినిమాకు అనూహ్యమైన ఆదరణ లభిస్తోంది. విడుదలైన కేవలం మూడు రోజుల్లోనే అన్ని భాషల్లో కలిపి 100 మిలియన్ల స్ట్రీమింగ్ మినిట్స్ సాధించి ఓటీటీ చరిత్రలో ప్రత్యేక మైలురాయిని అందుకుంది.*

*థియేటర్ల కంటే డిజిటల్ వేదికపై ఈ చిత్రానికి ఎక్కువ స్పందన రావడం గమనార్హం. ముఖ్యంగా పీరియడ్ బ్యాక్‌డ్రాప్‌లో రూపొందించిన యాక్షన్ సన్నివేశాలు హోమ్ ఆడియన్స్‌ను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.*

*దర్శకుడు సుధాకర్ కొంగర తెరకెక్కించిన ఈ చిత్రంలో శివ కార్తికేయన్ సరసన శ్రీలీల హీరోయిన్‌గా నటించగా, అథర్వ మరియు రవి మోహన్ కీలక పాత్రల్లో కనిపించారు. డాన్ పిక్చర్స్ నిర్మించిన ఈ సినిమాకు జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందించారు.*

# చరణ్‌నుంచి ఎంతో నేర్చుకుంటున్నా



రామచరణ్ హీరోగా దర్శకుడు బుచ్చిబాబు 'పెద్ది' సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఈ డైరెక్టర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయనతో కలిసి దిగిన ఫొటో పంచుకున్నారు చరణ్. "పెద్ది కెప్టెన్ బుచ్చిబాబుకు జన్మదిన శుభాకాంక్షలు. సినిమాపై మీకున్న అమితాసక్తి, క్షుణ్ణంగా కథను చెప్పే విధానం సెట్స్‌లో స్ఫూర్తిదాయకంగా నిలుస్తుంటాయి. మనం మరిన్ని మ్యాజికల్ స్టోరీస్ క్రియేట్ చేద్దాం. ఈ ఏడాది.. మీ కష్టానికి తగిన గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నా" అని చరణ్ పేర్కొన్నారు. దీనిపై బుచ్చిబాబు స్పందిస్తూ.. థాంక్స్ చెప్పారు. ఈ సినిమా ప్రయాణంలో.. చరణ్‌నుంచి తాను రోజూ కొత్త విషయాలు నేర్చుకుంటున్నానని అన్నారు. ఎడిట్ రూంలో సినిమాని చూసినప్పుడల్లా రామ్‌చరణ్ నటన తనను కట్టిపడేస్తోందని పేర్కొన్నారు. పెద్ది క్యారెక్టర్ ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోతుందన్నారు. ఉత్తరాంధ్ర నేపథ్యంతో స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా 'పెద్ది' తెరకెక్కుతోంది. జాన్వీకపూర్ హీరోయిన్. శివ రాజ్‌కుమార్, జగపతిబాబు, దివ్యేందు శర్మ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు. ఏప్రిల్ 30న బాక్సాఫీసు ముందుకు రానుంది. 'ఉప్పెన' తర్వాత బుచ్చిబాబు తెరకెక్కిస్తున్న చిత్రమిదే.

# 'ఇరుముడి' హీరోయిన్ ఫస్ట్ లుక్



రవితేజ కథానాయకుడిగా శివ నిర్వాణ దర్శకత్వంలో ఇరుముడి చిత్రం రూపొందుతోన్న విషయం తెలిసిందే. కాగా మహా శివరాత్రి సందర్భంగా చిత్రబృందం తాజా అప్ డేట్ ఇచ్చింది. సినిమాలో ప్రియా భవానీ శంకర్ హీరోయిన్‌గా నటిస్తోందని చిత్రబృందం పోస్టర్ ద్వారా క్లారిటీ ఇచ్చింది. పోస్టర్‌లో ఆమె రవితేజ సరసన సహజంగా కనిపిస్తుంది. ఇక ఈ చిత్రంతో ఆమె చేస్తున్న అతిపెద్ద తెలుగు ప్రాజెక్ట్ ఇదే కావడం విశేషం. ఇక "కొన్ని కథలు జీవితంలో సరైన సమయంలో మనల్ని ఎంచుకుంటాయి. అలాంటి ఒక కథే ఈ ఇరుముడి. ఇందులో భాగం కావడం అదృష్టంగా భావిస్తున్నాను. కొత్త ప్రయాణంలో ఉత్సాహంగా ఉన్నా" అని రవితేజ ఆ మధ్య చెప్పుకొచ్చారు. ఈ సినిమాను మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. సినిమాలో కథానాయికగా ప్రియా భవానీ శంకర్ నటిస్తుండగా.. జీవీ ప్రకాశ్ సంగీతం సమకూరుస్తున్నారు. ఈ చిత్రంలో బేబీ నకాస్త్ర రవితేజ కుమార్తెగా నటిస్తోంది.

# ఆ వ్యాఖ్యలు.. ఎవరిని ఉద్దేశించి?



నటుడు నిఖిల్ 'ఎక్స్'లో తాజాగా పెట్టిన పోస్టు చర్చనీయాంశమైంది. ఆయన ఏ సినిమాని/ ఎవరిని ఉద్దేశించి అలా వ్యాఖ్యానించారో అంటూ నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. ఏమైందంటే.. నిఖిల్ హీరోగా 'స్వయంభు' తెరకెక్కుతోంది. కొన్ని రోజుల క్రితం యూట్యూబ్‌లో ఈ మూవీ టీజర్ విడుదలైన సంగతి తెలిసిందే. సాంకేతిక సమస్య తలెత్తడంతో.. ఇప్పుడు టీజర్‌ను మళ్లీ అప్ లోడ్ చేశామని నిఖిల్ తెలిపారు. మరింత క్వాలిటీతో రీఅప్లోడ్ చేసిన టీజర్‌ను చూడమని కోరిన నిఖిల్.. "రీసెంట్‌గా వచ్చిన ఓ సినిమాలోలాగా మా చిత్రంలో ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్)ను వినియోగించలేదు" అని పేర్కొన్నారు. సినిమా రంగంలోనూ ఏఐ వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో నిఖిల్ ఇలా కామెంట్ చేయడంపై నెట్టింట భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

ఇటీవల జరిగిన ఈ మూవీ టీజర్ లాంచ్ ఈవెంట్‌లోనూ 'స్వయంభు' కోసం ఏఐని వాడలేదని నిఖిల్ చెప్పడం గమనార్హం. ఇలాంటి భారీస్థాయి సినిమాలకు ఏఐ బాగుండదని ఆయన అభిప్రాయపడ్డారు. వీఎఫ్‌ఎక్స్ ప్రధానంగా పీరియాడికల్ యాక్షన్ నేపథ్యంతో 'స్వయంభు' రూపొందుతోంది. ఓ పల్లెటూరికి చెందిన యువకుడు యోధుడిలా ఎలా మారాడు? అతడిని ప్రేరేపించిన అంశమేంటి? అన్నది ఈ సినిమా కథ. ఇందులో నభానటేశ్, సంయుక్త హీరోయిన్లు. భరత్ కృష్ణమాచారి దర్శకుడు.